

ప్రజల్ని మోసం చేయడం.. జగన్‌కు లెక్కేకాదు..


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సొంత చెల్లిని, మాగంటి తల్లిని కేటీఆర్ మోసం చేశారు


సంపుటి : 03 సంచిక : 266 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 08-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## జగన్‌కు రైతుల మీద ప్రత్యేకమైన ప్రేమ పుట్టుకొచ్చింది

**ఉనికి కోల్పోతానన్న భయంతోనే అసత్యాలు.. జగన్‌పై మంత్రి సీరియస్**

మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

జగన్ అధికారంలో ఉన్న సమయంలో ఏ ఒక్క రైతును కూడా పరామర్శించ లేదని గుర్తుచేశారు.



మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌కు రైతుల మీద ప్రత్యేకమైన ప్రేమ పుట్టుకొచ్చిందంటూ ఎద్దేవా చేశారు. మిగతా 2లో

## వందేమాతరం ఒక మంత్రం.. తరతరాలకు స్ఫూర్తి



వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలను ప్రారంభించిన ప్రధాని మోదీ

ఈ సందర్భంగా స్మారక నాణెం, పోస్టల్ స్టాంపును ఆవిష్కరించిన ప్రధాని

వందేమాతరం దేశ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని వ్యాఖ్య

దేశవ్యాప్తంగా ఏడాది పాటు కొనసాగనున్న వేడుకలు

పౌరులు తమ గళంతో వందేమాతరం పాడి పంపేందుకు డిజిటల్ పోర్టల్ ప్రారంభం

భారత జాతీయ గీతం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాన్ని మిగతా 2లో

## 'వందేమాతరం' 150 సంవత్సరాల స్ఫూర్తికి నా వందనం

**సరైన విత్తనం వేయకపోతే పరిస్థితి మారదు..**

మన జాతీయ గీతం "వందేమాతరం"ను రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా.. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

ఈ "150 సంవత్సరాల స్ఫూర్తికి నా వందనం" అని తెలిపారు.



మన జాతీయ గీతం "వందేమాతరం"ను రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా.. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మిగతా 2లో

## 'మీ నాన్నను మంచిగా చూసుకోవాల్సింది నువ్వే'



- మాగంటి గోపీనాథ్ మృతికి కేటీఆరే కారణం.. ఈ విషయాన్ని ఆయన తల్లే చెప్పారు
- ఈ ఘటనపై థర్డ్ డిగ్రీతో విచారణ జరపాలని రేవంత్‌కు సవాల్
- సీఎం పదవి కోసం కేటీఆర్ ఎంతకైనా తెగిస్తారని ఆరోపణ

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండలో కేంద్రమంత్రి బండి సంజయ్ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తరచూ పాకిస్తాన్‌పై ప్రేమ కురిపిస్తున్న కాంగ్రెస్ వాళ్లను చూస్తే నాకు అనుమానం వస్తోంది.. కచ్చితంగా వీళ్ల డీఎన్ఏను చెక్ చేయాల్సిందే అని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పెద్ద మూరు?డు.. ఆయన కొడుకు ఇంకా మూరుడు.. అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## నిర్లక్ష్యం వద్దు.. ప్రతిష్టాత్మకమనే విషయం మరువద్దు

**మంత్రులు, పార్టీ నేతలతో భేటీలో సీఎం**

**ప్రతి ఓటరునూ కలవాలి.. నెరవేర్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచన..**

**మంత్రులతో విడివిడిగా సమావేశమై మాట్లాడిన రేవంత్‌రెడ్డి**

**రూ. 200 కోట్ల పనులకు శ్రీకారం**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పార్టీకి, ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమనే విషయం మరువద్దు: సీఎం రేవంత్‌రెడ్డి

రాష్ట్రంలో ప్రజలందరి దృష్టి జూబ్లీహిల్స్ ఉపఎన్నికపైనే ఉందని.. అందువల్ల ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు, పార్టీ నాయకులకు స్పష్టం చేశారు.

జూబ్లీహిల్స్‌లోని తన అధికారిక నివాసానికి సమీపంలో గురువారం కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ సమక్షంలో సీఎం రేవంత్ అందుబాటులో ఉన్న మంత్రులు, ఆయా డివిజన్లకు ఇన్‌చార్జిలుగా ఉన్న నేతలతో సమావేశమయ్యారు.

ఈ ఉపఎన్నిక కాంగ్రెస్‌కు, ప్రభుత్వానికి ఎంతో ప్రతిష్టాత్మకమనే విషయాన్ని మరువద్దని మంత్రులు, నేతలను సున్నితంగా హెచ్చరించినట్లు సమాచారం.

బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న అసత్య ఆరోపణలను గట్టిగా తిప్పికొట్టాలని ఆయన సూచించారు.

అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్న విషయాన్ని ప్రజలకు వివరించాలని సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, పార్టీ నేతలకు చెప్పారు.

ఉపఎన్నిక సర్వేలన్నీ కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయని.. ఘన విజయం సాధిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ సమావేశంలో మంత్రులు, పార్టీ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి 4 రోజుల ప్రచార టైంటేబుల్ ఇచ్చారు.



అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్న విషయాన్ని ప్రజలకు వివరించాలని సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, పార్టీ నేతలకు చెప్పారు. ఈ రెండు నెలల్లో ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి రూ. 200 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు.

రాష్ట్రంలో ప్రజలందరి దృష్టి జూబ్లీహిల్స్ ఉపఎన్నికపైనే ఉందని.. అందువల్ల ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు, మిగతా 2లో

## సీఎం వ్యాఖ్యలు కోడ్ ఉల్లంఘన కాదా?



- రాష్ట్రంలో పోలీసులు కాంగ్రెస్‌కు కొమ్ము కాస్తున్నారని.. నవీన్‌యాదవ్ బీఆర్ఎస్ కార్యకర్తలను బెదిరించినా చర్యలు తీసుకోవడం లేదని మాజీ ఎంపీ బి.వినోద్‌కుమార్ అన్నారు.
- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారానికి ఇంకా మూడు రోజుల గడువే ఉన్నదని.. ఎన్నికల కమిషన్ దృష్టికి బీఆర్ఎస్ చాలా అంశాలు తీసుకెళ్లిందని.. అయినా ఎలాంటి చర్యలూ తీసుకోలేదని అన్నారు.
- జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాలు కోడ్‌ను ఉల్లంఘించేలా ఉన్నా ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఈసీని ప్రశ్నించారు.

రాష్ట్రంలో పోలీసులు కాంగ్రెస్‌కు కొమ్ము కాస్తున్నారని.. నవీన్‌యాదవ్ మిగతా 2లో

## మోడీ నా ప్రియ మిత్రుడు.. త్వరలో ఇండియాకు వెళ్తా

త్వరలోనే భారత పర్యటనకు వస్తానన్న ట్రంప్

ప్రధాని మోదీని గొప్ప వ్యక్తి అని, తన మిత్రుడని ప్రశంసలు

భారత్‌తో వాణిజ్య చర్చలు సానుకూలంగా ఉన్నాయని వెల్లడి



ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రియ మిత్రుడని.. త్వరలోనే ఇండియాకు వెళ్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు.ఆయన వైట్‌హౌస్‌లో మీడియాతో మాట్లాడుతూ.. మిగతా 2లో

## అది అమెరికా అజెండాతో నడుస్తోందని మండిపాటు!

పాకిస్థాన్ ఆంగ్ల పత్రిక 'ది ఫ్రాంటియర్ పోస్ట్'పై రష్యా ఆగ్రహం

పత్రికలో రష్యా వ్యతిరేక కథనాలు వస్తున్నాయని ఆరోపణ

అది పాకిస్థానీ పత్రిక కాదు, దాని హెడ్ ఆఫీస్ వాషింగ్టన్‌లో ఉందని వ్యాఖ్య



పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ ఆంగ్ల దినపత్రిక 'ది ఫ్రాంటియర్ పోస్ట్'పై రష్యా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ పత్రిక రష్యాకు వ్యతిరేకంగా ఉద్దేశపూర్వకంగా కథనాలు ప్రచురిస్తోందని, దాని వెనుక అమెరికా అజెండా ఉందని సంచలన ఆరోపణలు చేసింది. మిగతా 2లో

## ఆఫ్ఘన్-పాక్ సరిహద్దులో కాల్పుల మోత.. ఐదుగురు పౌరుల మృతి

ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ సరిహద్దులో కాల్పుల కలకలం

తీవ్రంగా గాయపడిన మరో ఆరుగురు

టర్కీలో శాంతి చర్చలు జరుగుతుండగానే ఈ ఘర్షణ



ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు జరుగుతున్న తరుణంలోనే సరిహద్దుల్లో మిగతా 2లో

## 'స్థానిక స్వపరిపాలనకు మార్గదర్శి వైఎస్ జగన్ '




- 'విజన్ యూనిట్' అంటూ సచివాలయాల పేరును మార్చాలనుకుంటున్న కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ నేత కురసాల కన్నబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.
- పేరు మార్చవచ్చేమో కానీ వ్యవస్థను సృష్టించిన వాళ్లను మార్చలేరంటూ ధ్వజమెత్తారు.

కాకినాడ: 'విజన్ యూనిట్' అంటూ సచివాలయాల పేరును మార్చాలనుకుంటున్న కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ నేత కురసాల కన్నబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మిగతా 2లో

## వన్ విజన్-వన్ డైరెక్షన్.. ఇదే ప్రభుత్వ విధానం

**సమాచార క్రోడీకరణతో మెరుగైన పాలన**

**ప్రభుత్వం అందించే పౌర సేవలకు రేటింగ్‌లు ఇస్తాం**

**కార్యాలయాల చుట్టూ తిరిగే బాధలు లేకుండా చేయాలి**

**కలిసి పని చేద్దాం... కలిసి విజయం సాధిద్దాం**

సాంకేతికతను వినియోగిస్తే ఖర్చులూ తగ్గించొచ్చు

ఫైళ్ల క్లియరెన్సులో జాప్యం చేయొద్దు

పాలనపై సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

'వన్ విజన్-వన్ డైరెక్షన్' ప్రభుత్వ విధానమని, దీనికి అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు

స్వర్ణాంధ్ర-2047 విజన్ దిశగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని సీఎం స్పష్టం చేశారు.

ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాలు విజన్ యూనిట్లుగా పనిచేయాలని నిర్దేశించారు.

అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించాం.

నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉంది

"గత పాలకుల వల్ల 22ఏ లాంటి వివాదాలు పెద్ద ఎత్తున తలెత్తాయి.

'వన్ విజన్-వన్ డైరెక్షన్' ప్రభుత్వ విధానమని, దీనికి అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని ముఖ్యమంత్రి నారా మిగతా 2లో

గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేది. ఈ పరిస్థితి అంతా మారిపోవాలి.



## జూన్ 2026 నాటికి భోగాపురం విమానాశ్రయం ప్రారంభం



- వచ్చే జూన్ 2026 నాటికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించేందుకు అంకిత భావంతో పని చేస్తున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు.
- ఇప్పటికే అంతర్జాతీయ విమానాశ్రయ పనులు 91.7శాతం పూర్తయ్యాయని వెల్లడించారు.

వచ్చే జూన్ 2026 నాటికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించేందుకు అంకిత భావంతో మిగతా 2లో

## మోడీ నా ప్రియ మిత్రుడు.. త్వరలో ఇండియాకు వెళ్తా

బరువు తగ్గించే మందుల ధరలను తగ్గించడానికి సంబంధించి భారత్‌తో కొత్త ఒప్పందాన్ని ట్రంప్ ప్రకటించారు. భారత్‌తో వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రధాని మోదీ రష్యా నుంచి చమురు కొనడం చాలా వరకు మానేశారని తెలిపారు.మోడీ తనకు ప్రియమైన మిత్రుడని.. తమ మధ్య కూడా చర్చలు కొనసాగుతున్నాయని అన్నారు. తాను భారత్‌కు రావాలని ఆయన కోరుకుంటున్నారని.. తప్పకుండా వెళ్తానని వెల్లడించారు.ఈ క్రమంలోనే వచ్చే ఏడాది భారత్ లో పర్యటించాలని మీరు ప్లాన్ చేస్తున్నారా.. అని ఓ జర్నలిస్టు ప్రశ్నించగా.. 'మే బీ యస్' అంటూ సమాధానమిచ్చారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతోన్న వేళ భారత్ పర్యటనపై స్పందించడం విశేషం.

## అది అమెరికా అజెండాతో నడుస్తోందని మండిపాటు!

ఈ మేరకు పాకిస్థాన్‌లోని రష్యా రాయబార కార్యాలయం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది."పాకిస్థాన్ ఆంగ్ల పత్రిక అయిన 'ది ఫ్రాంటియర్ పోస్ట్'లో నిరంతరం వస్తున్న రష్యా వ్యతిరేక కథనాలను మేం గమనించాం. నిజానికి దీని ప్రధాన కార్యాలయం వాషింగ్టన్‌లో ఉన్నందున, దీనిని పాకిస్థానీ పత్రిక అని పిలవలేం" అని రష్యా ఎంబసీ తన పోస్టులో పేర్కొంది. పత్రిక సంపాదకీయ బృందం అమెరికా ప్రభావంతో పనిచేస్తోందని, రష్యా విదేశాంగ విధానాన్ని, అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను లక్ష్యంగా చేసుకుని నిరంతరం విమర్శలు గుప్పిస్తోందని ఆరోపించింది.రష్యా ఆర్థిక వ్యవస్థ పతనం అంచున ఉన్నట్లు చిత్రీకరించేందుకు ఈ పత్రిక ప్రయత్నిస్తోందని రష్యా విమర్శించింది. బయటి నుంచి ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా తమ ఆర్థిక వ్యవస్థ చరిత్రలో ఎన్నడూ లేనంత స్థిరంగా పురోగమిస్తోందని స్పష్టం చేసింది. 2024లో రష్యా జీడీపీ 4.1 శాతం వృద్ధి సాధించిందని గుర్తుచేసింది.ఆఫ్ఘనిస్థాన్ అంశంపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన 'మాస్కో ఫార్మాట్ ఆఫ్ కన్సల్టేషన్స్' వంటి కీలక పరిణామాలను ఈ పత్రిక పూర్తిగా విస్మరించిందని రష్యా తెలిపింది. తమ దేశానికి సానుకూలంగా ఒక్క వార్త కూడా ఇప్పటివరకు ప్రచురించలేదని, ఇతర దేశాల అజెండానే మోస్తోందని రష్యా తన ప్రకటనలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.

## ఆఫ్ఘన్-పాక్ సరిహద్దులో కాల్పుల మోత.. ఐదుగురు పౌరుల మృతి

కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఐదుగురు ఆఫ్ఘన్ పౌరులు మరణించగా, మరో ఆరుగురు గాయపడ్డారు. ఈ కాల్పులకు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఇరు దేశాలు ప్రకటనలు విడుదల చేశాయి.ఆఫ్ఘనిస్థాన్‌లోని కాందహార్ ప్రావిన్స్‌కు చెందిన స్పిన్ బోల్డాక్ జిల్లా ఆసుపత్రి అధికారి ఈ వివరాలను వెల్లడించారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నట్లు ఆయన తెలిపారు. పాకిస్థాన్ వైపు ప్రాణనష్టంపై తక్షణ సమాచారం అందుబాటులో లేదు.టర్కీలోని ఇస్తాంబుల్‌లో పాకిస్థాన్‌తో మూడో విడత చర్చలు ప్రారంభమైన సమయంలోనే పాక్ దళాలు తమపై కాల్పులు జరిపాయని తాలిబన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ ఆరోపించారు.

## 'మీ నాన్నను మంచిగా చూసుకోవాల్సింది నువ్వే'

ఈ మధ్య ఎక్కడ చూసినా తెలంగాణ భవన్‌ను కేటీఆర్ జనతా గ్యారేజ్ అంటూ డైలాగులు కొడుతున్నాడని విమర్శించారు. అధికారం కోల్పోగానే కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కు వెళ్లాడు.. మూడేళ్లుగా బయటకు రావట్లేదని విమర్శించారు. జనం చస్తుంటే రాడు.. రైతులు అల్లాడుతుంటే రాడు. యాక్సిడెంట్స్ అయి జనం పోతుంటే రాడు.. పైగా మా అయ్య మళ్లీ సీఎం అవుతాడు అని కేటీఆర్ ప్రకటనలు చేస్తుండు అని బండి సంజయ్ సీరియస్ అయ్యారు.'అసలు కేటీఆర్‌కు తండ్రి సీఎం కావాలనే ఆశ లేనే లేదు.. తండ్రిని పక్కకు తోసి తానే సీఎం కావాలని చూస్తున్నడు' అని అన్నారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవితకు బండి సంజయ్ కీలక సందేశం పంపించారు. కేసీఆర్‌ను కేటీఆర్ మంచిగా చూసుకోడు.. తల్లిదండ్రులను మంచిగా చూసుకునేది ఆడబిడ్డలే.. అందుకే కవితను కోరుతున్నా.. మీ నాన్నను మంచిగా చూసుకో.. చివరి రోజుల్లో ఇంత ముద్ద పడేయ్ అని కవితకు బండి సంజయ్ సూచించారు.

## సీఎం వ్యాఖ్యలు కోడ్ ఉల్లంఘన కాదా?

బీఆర్ఎస్ కార్యకర్తలను బెదిరించినా చర్యలు తీసుకోవడం లేదని మాజీ ఎంపీ బి.వినోద్‌కుమార్ అన్నారు. ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారానికి ఇంకా మూడు రోజుల గడువే ఉన్నదని.. ఎన్నికల కమిషన్ దృష్టికి బీఆర్ఎస్ చాలా అంశాలు తీసుకెళ్లిందని.. అయినా ఎలాంటి చర్యలూ తీసుకోలేదని అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాలు కోడ్‌ను ఉల్లంఘించేలా ఉన్నా ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఈసీని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకపోతే పథకాలు బంద్ అవుతాయని సీఎం అనడం కోడ్ ఉల్లంఘన కాదా అని నిలదీశారు.

## 'స్థానిక స్వపరిపాలనకు మార్గదర్శి వైఎస్ జగన్ '

పేరు మార్చవచ్చేమో కానీ వ్యవస్థను సృష్టించిన వాళ్లను మార్చలేరంటూ ధ్వజమెత్తారు. స్థానిక స్వపరిపాలన,ప్రజల వద్దకే పాలన కలకు నిజమైన రూపం ఇచ్చింది మాజీ సిఎం వైఎస్ జగన్ అని, స్థానిక స్వపరిపాలనకు వైఎస్ జగన్ మార్గదర్శి అని స్పష్టం చేశారు కురసాల.కాకినాడ నుంచి మాట్లాడిన కురసాల.. 'తుపాన్ భాధితుల కోసం ప్రభుత్వం ఆలోచిస్తుందని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఐతే కొన్ని పేపర్‌లు చూస్తే డేటా ఆధారిత సెంటర్లు అని రాసి ఉన్నాయి. తుపాను తర్వాత చంద్రబాబు లండన్ వెళ్లిపోతే.. మంత్రి లోకేష్ క్రికెట్ మ్యాచ్ చూడటానికి ముంబై వెళ్లిపోయాడన్నారు. లండన్ బాబు వచ్చి డేటా ఆధారిత పరిపాలన కోసం మాట్లాడుతున్నారు. తుపాన్ వల్ల ఎంత పంట నష్టం జరిగింది? ఎంత మంది రైతులు నష్టపోయారు? ఎన్ని రోడ్లు పోయాయంటే డేటా లేదు.స్థానిక స్వపరిపాలన , ప్రజల వద్దకే పాలన కలకు నిజమైన రూపం ఇచ్చింది మాజీ సీఎం వైఎస్ జగన్. విజన్ యూనిట్ అని సచివాలయాల పేరు మార్చాలనుకున్నారు. పేరు మార్చవచ్చేమో కానీ... వ్యవస్థలను సృష్టించిన వాళ్ళను మార్చలేరు.

## జూన్ 2026 నాటికి భోగాపురం విమానాశ్రయం ప్రారంభం

పని చేస్తున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు.ఇప్పటికే అంతర్జాతీయ విమానాశ్రయ పనులు 91.7శాతం పూర్తయ్యాయని వెల్లడించారు. ఈ విమానాశ్రయం పూర్తి స్థాయిలో ప్రారంభమైన తరువాత ఉత్తరాంధ్ర ప్రాంతంలో కనెక్టివిటీ, వాణిజ్యం, పర్యాటక రంగాలకు ప్రధాన ఆర్థిక కేంద్రంగా రూపుదిద్దుకోనుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో 2026 జూన్ నాటికి నిర్మాణాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేయడానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు.

నిర్మాణ పురోగతి

విమానాశ్రయం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఎర్త్‌వర్క్ 100శాతం, రన్‌వే 97శాతం, టాక్సీవే 92శాతం, టెర్మినల్ భవనం పనులు 80శాతానికి పైగా పూర్తయ్యాయి.

ప్రాంతీయ ఆర్థిక కేంద్రం

ఈ విమానాశ్రయం పూర్తి స్థాయిలో ప్రారంభమైన (%×ఖుబస్త్రతీఫ్ఆశీఅ%) తరువాత ఇది ఉత్తరాంధ్ర ప్రాంతంలో కనెక్టివిటీ, వాణిజ్యం, పర్యాటక రంగాలకు ప్రధాన ఆర్థిక కేంద్రంగా రూపుదిద్దుకోనుంది. ఈ ప్రాంతం అభివృద్ధిలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

కట్టుబడి ఉన్న ప్రభుత్వం

ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయి. పనుల పురోగతిని నిరంతరం సమీక్షిస్తున్నాయి.

టెస్ట్ ఫ్లైట్

2025 డిసెంబర్ లేదా 2026 జనవరిలో తొలి టెస్ట్ ఫ్లైట్ నిర్వహించే అవకాశం ఉంది.

అనుబంధ అభివృద్ధి

విమానాశ్రయంతో పాటుగా సమీపంలో ఏవియేషన్ విశ్వవిద్యాలయం, 5-స్టార్ హొటళ్లు, ఇతర వాణిజ్య సముదాయాలు వంటి అనుబంధ ప్రాజెక్టులను కూడా అభివృద్ధి చేసే ప్రణాళికలు ఉన్నాయి. ఇవి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయి. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రావడం ద్వారా విశాఖపట్నం సహా ఉత్తరాంధ్ర జిల్లాల ముఖచిత్రం మారిపోతుందని, ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్, పారిశ్రామిక అభివృద్ధికి ఊతం లభిస్తుందని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజల్ని మోసం చేయడం.. జగన్‌కు లెక్కేకాదు..

ప్రకాశం: వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని 2026 లోపు పూర్తి చేస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి 1996లో సీఎం చంద్రబాబు భూమి పూజ చేశారని గుర్తు చేశారు. 30 ఏళ్ళుగా వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కొనసాగటంపై చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రతి 15 రోజులకోసారి చంద్రబాబు ప్రాజెక్టు నిర్మాణంపై రివ్యూ చేస్తున్నారని పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు పగలు, రాత్రి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు.వెలిగొండ నిర్మాణం పూర్తి కాకుండానే గత ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్ ప్రాజెక్టును ప్రారంభించారని మంత్రి రామానాయుడు ఆరోపించారు. తల్లిని, చెల్లిని మోసం చేసిన జగన్‌కు ప్రకాశం జిల్లా ప్రజల్ని మోసం చెయ్యడం లెక్కకాదని ఆరోపించారు. జగన్ చర్యలు హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. జగన్ మానసిక పరిస్థితి విచిత్రంగా ఉందని విమర్శించారు.

## సొంత చెల్లిని, మాగంటి తల్లిని కేటీఆర్ మోసం చేశారు

బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులపై మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారిద్దరి హడావిడి చూస్తుంటే బీఆర్ఎస్‌కు ఓటమి ఖాయమని అర్థమవుతోందని ఆమె ఎద్దేవా చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆమె, కేటీఆర్, హరీశ్ రావుల తీరుపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.కేటీఆర్ తన సొంత చెల్లితో పాటు మాగంటి తల్లిని కూడా మోసం చేశారని సీతక్క ఆరోపించారు. "మాగంటి తల్లి ఆవేదన చూస్తే కేటీఆర్ ఎంత మోసకారో స్పష్టమవుతోంది. 91 ఏళ్ల వృద్ధురాలని కూడా చూడకుండా ఆమెను అవమానపరిచారు. ఈ ఆరోపణలపై కేసీఆర్ సమాధానం చెప్పాలి. కేటీఆర్ తీరును తెలంగాణ మహిళలందరూ గమనించాలి" అని ఆమె కోరారు.అనంతరం హరీశ్ రావుపై విమర్శలు గుప్పించారు. "నిశ్శబ్ద విప్లవం అని హరీశ్ రావు ప్రగల్భాలు పలుకుతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే మాట అన్నారు. కానీ ఆ నిశ్శబ్ద విప్లవమే మిమ్మల్ని నిండా ముంచింది. నిన్నటి వరకు విషాదంలో ఉన్న ఆయన, ఇప్పుడు హడావుడిగా బయటకు వచ్చి ఎందుకు ప్రచారం చేస్తున్నారు.

# నిర్లక్ష్యం వద్దు.. ప్రతిష్టాత్మకమనే విషయం మరువద్దు

పార్టీ నాయకులకు స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌లోని తన అధికారిక నివాసానికి సమీపంలో గురువారం కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ సమక్షంలో సీఎం రేవంత్ అందుబాటులో ఉన్న మంత్రులు, ఆయా డివిజన్లకు ఇన్‌చార్జిలుగా ఉన్న నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉపఎన్నిక కాంగ్రెస్‌కు, ప్రభుత్వానికి ఎంతో ప్రతిష్టాత్మకమనే విషయాన్ని మరువద్దని మంత్రులు, నేతలను సున్నితంగా హెచ్చరించినట్లు సమాచారం. బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న అసత్య ఆరోపణలను గట్టిగా తిప్పికొట్టాలని ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్న విషయాన్ని ప్రజలకు వివరించాలని సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, పార్టీ నేతలకు చెప్పారు. ఈ రెండు నెలల్లో ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి రూ. 200 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అధికారంలోకి వస్తే రూ. 400 కోట్లను కేటాయించడంతోపాటు 4 వేల డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మిస్తామన్న హామీ ఇచ్చామని.. ఇదే విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగాలు, సన్న బియ్యం పంపిణీ నుంచి రుణమాఫీ, మహిళా సంఘాల సభ్యులను కోటీశ్వరులను చేసే పథకానికి శ్రీకారం చుట్టడం వంటి పథకాలను వివరించి చెప్పాలన్నారు.

సర్వేలన్నీ మనకే అనుకూలం..

ఉపఎన్నిక సర్వేలన్నీ కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయని.. ఘన విజయం సాధిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నిఘా వర్గాల నివేదికలతోపాటు వేర్వేరు సంస్థల నుంచి క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేలను తెప్పించుకొని అధ్యయనం చేసినట్లు చెప్పారు. అనంతరం ఒక్కో మంత్రితో సీఎం విడిగా సమావేశమై క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

4 రోజుల టైంటేబుల్

విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ సమావేశంలో మంత్రులు, పార్టీ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి 4 రోజుల ప్రచార టైంటేబుల్ ఇచ్చారు. గెలుపుపై ధీమా ఉన్నప్పటికీ మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నేతలు, క్షేత్రస్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రచారం పూర్తయ్యే వరకు ఎవరికి కేటాయించిన డివిజన్లలో వారు ఉండాలని స్పష్టం చేశారు. ఉదయం 5 గంటలకే నియోజకవర్గంలోని పార్కులకు వెళ్లి మార్నింగ్ వాక్‌కు వచ్చే వారిని కలవాలని.. ఉదయమంతా బస్తీలు, కాలనీల్లో పర్యటించి మధ్యాహ్న భోజనం తర్వాత తిరిగి 4 గంటలకు ప్రచారం ప్రారంభించి రాత్రి దాకా ఇంటింటి ప్రచారం కొనసాగించాలని సూచించారు. శుక్రవారం నుంచి మరింత విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. బస్తీలు, కాలనీల్లో పాదయాత్రలు చేయకుండా ఇంటింటికీ వెళ్లి ఓటర్లను నేరుగా కలవాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లో ముస్లిం ఓటర్లతోపాటు స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న బీసీ ఓటర్ల మద్దతు కాంగ్రెస్‌కే లభిస్తుందని సీఎం రేవంత్ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలోని మహబూబ్‌నగర్, నల్లగొండ, వరంగల్ తదితర ప్రాంతాల నుంచి వలస వచ్చి జీవనం సాగిస్తున్న ఓటర్ల సంఖ్య జూబ్లీహిల్స్‌లోని మురికివాడల్లో అధికంగా ఉన్నందున బస్తీలపై దృష్టి పెట్టాలన్నారు.

# వన్ విజన్-వన్ డైరెక్షన్.. ఇదే ప్రభుత్వ విధానం

చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ దిశగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాలు విజన్ యూనిట్లుగా పనిచేయాలని నిర్దేశించారు. రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో డేటా ఆధారిత పాలనపై ముఖ్యమంత్రి నేతృత్వంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఈ సదస్సుకు హాజరయ్యారు.డేటా ఆధారంగా పాలన ఏ విధంగా చేపట్టాలి? సత్వర నిర్ణయాలు ఏ విధంగా తీసుకోవచ్చు? డేటా ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు ఏ విధంగా అందించవచ్చనే అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలి. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించాం. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నాను. నెలవారీ, త్రైమాసికాల వారీగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలి. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉంది. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తాం. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నాం. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుంది.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే అధికారులు, ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యత కావాలి. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థవంతంగా ఆ విభాగాన్ని వినియోగించుకోవాలి. ఇటీవల వచ్చిన తుఫాన్ సమయంలో టెక్నాలజీ వినియోగించుకుని అంతా కలిసి కట్టుగా పని చేశాం. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగాం. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారింది. గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం"అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు."ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోంది. సిటిజన్ డేటా అంతా క్రోడీకరించాం. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలి. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు డేటా లేక్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. దీని ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి త్వరితగతిన నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నాం. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే విశ్లేషించి తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉంది. ముందుగా అంచనాలు వేయడం, దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం, తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం అనేది సాంకేతికత ద్వారా సాధ్యం అవుతోంది. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బడ్జెట్ వ్యయం చేస్తున్నాం. నిధుల వ్యయం సమర్ధంగా జరగాలి.ప్రస్తుతం ఇ-ఫైల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయి. అయితే ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రస్తుతం ఉత్పన్నం అవుతున్న ప్రశ్న. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేది. ఈ పరిస్థితి అంతా మారిపోవాలి. కేంద్రం తీసుకొచ్చిన డిజి లాకర్‌ను సమర్ధంగా వినియోగించాలి. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలి. ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్‌లో అందిస్తున్నప్పుడు మళ్లీ ప్రజల్ని కార్యాలయాలకు రప్పించటం ఎందుకన్నది ఆలోచించాలి. దేవాదాయశాఖ అందిస్తున్న సేవల విషయంలో భక్తులు అంతా క్షేత్రస్థాయికి వస్తారు. రెవెన్యూ సహా ఇతర శాఖల సేవలు వీలైనన్ని ఆన్ లైన్ లేదా, వాట్సప్ గవర్నెన్స్ ద్వారానే అందాలి. ఆఫీసుల చుట్టూ ప్రజలు తిరిగే పరిస్థితి ఉండకూడదు. అన్ని జిల్లాల్లో ఆర్టీజీఎస్ కేంద్రాలు ఏర్పాటు అవుతాయి.ఏఐ సాయంతో పాత సమాచారాన్ని, ప్రస్తుతం ఉత్పన్నం అయ్యే సమాచారాన్ని సరిచూసుకోవాలి. ప్రజలకు అందే ప్రతీ సేవలోనూ ప్రమాణాల్ని నెలకొల్పాల్సి ఉంది. అలాగే ప్రజల నుంచి అందే ఫిర్యాదుల విషయంలోనూ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరుతున్నా. ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు సరిగ్గా వ్యవహరించాలి. ఆర్థికేతర, చట్టపరమైన ఫిర్యాదుల విషయంలో ఆలస్యం జరగటం సరికాదు. ఈ పరిస్థితి మారాలి. అలాగే జరుగుతున్న పరిణామాలు ఆధారంగా ఎప్పటికప్పుడు అలెర్ట్ అవ్వాలి. జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రమాదాలు జరిగినప్పుడు వాటికి గల కారణాలను విశ్లేషించి భవిష్యత్తులో అలాంటివి జరగ్గకుండా చూసుకోవాలి. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయి. కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉంది. ఆ మేరకు ప్రామాణికాలు రూపొందించుకుని అటువంటి తప్పిదాలు మళ్లీ జరగ్గకుండా చూసుకోవాలి. ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా ఘటనలు జరక్కుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సి ఉంది" అని ముఖ్యమంత్రి అన్నారు."గత పాలకుల వల్ల 22ఏ లాంటి వివాదాలు పెద్ద ఎత్తున తలెత్తాయి. రికార్డులు కూడా తారుమారు చేశారు. వాటిని పరిష్కరించే విషయంలో యంత్రాంగం అత్యంత భాధ్యతగా వ్యవహరించాలి.

# జగన్‌కు రైతుల మీద ప్రత్యేకమైన ప్రేమ పుట్టుకొచ్చింది

జగన్ అధికారంలో ఉన్న సమయంలో ఏ ఒక్క రైతును కూడా పరామర్శించ లేదని గుర్తుచేశారు. మొంథా తుఫానును ఎదుర్కొనేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు పని చేశారని తెలిపారు. తుఫాను సమయంలో ప్రభుత్వం బాగా పని చేసిందని ప్రతి ఒక్కరూ మాట్లాడుతున్నారనన్నారు.ఉనికి కోల్పోతానన్న భయంతో జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ప్రతిపక్ష నేత అర్హత కూడా జగన్ సంపాదించుకోలేక పోయారంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం పని చేయకపోతే జగన్ అసెంబ్లీకి వచ్చి చర్చించాలని అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఏం చేశారో... కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందో అసెంబ్లీలో చర్చిస్తే ప్రజలకు తెలుస్తుందని మంత్రి చెప్పుకొచ్చారు.జగన్ పార్టీలో గెలిచిన పది మంది ఎమ్మెల్యేలను ప్రజలు కూడా మర్చిపోయారని అన్నారు. కొత్త జిల్లాలు, కొత్త రెవిన్యూ డివిజన్‌లు ఏర్పాటుపై మంత్రి వర్గ ఉప సంఘం పని చేస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జిల్లాల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకుంటారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ కీలక నేత రాహుల్ గాంధీ తెలిపారు.అలాగే బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)తో ఓటర్ల జాబితాలో ఎలా మార్పులు చేస్తున్నారో వివరిస్తూ తాను 'ఓటర్ అధికార్ యాత్ర' కూడా చేపట్టానని గుర్తుచేశారు. బిహార్ తొలి దశ ఎన్నికల్లో మారుమూల ప్రాంతాల నుంచి కూడా వస్తున్న వీడియోలో 'ఓటు చోరీ' జరుగుతుందనడానికి మరింత ఊతమిస్తున్నాయన్నారు. ఎన్నికలకు ముందే లక్షలాది మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారని, ఇప్పుడు పలుచోట్ల ప్రజలను ఓట్లు కూడా వేయనివ్వడం లేదని విమర్శించారు. అదే సమయంలో వేరే రాష్ట్రాల్లో ఓట్లు వేసిన కొందరు బీజేపీ నేతలు, కార్యకర్తలు బిహార్‌లో కూడా ఓట్లేస్తున్నారని విమర్శించారు.ఇలా ఓటు చోరీతో ఏర్పాటైన ప్రభుత్వాలు ఎప్పుడూ యువకులు, జెన్ జీ, ఇతర ప్రజల కోసం పనిచేయదన్నారు. ఇలా ప్రజాస్వామ్యం ఖూనీ జరగడానికి బాధ్యులు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్లయిన జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీనే అని ఆయన ఆరోపించారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించే బాధ్యత తీసుకున్న వీళ్లే.. ప్రజల భవిష్యత్తును దొంగిలించడంలో భాగస్వాములవుతున్నారని విమర్శించారు.లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ యువతకు ఉద్యోగాలు కల్పించకుండా, వారికి చౌకగా డేటా అందించి సోషల్ మీడియాకు బానిసలను చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీన్ని '21వ శతాబ్దపు మత్తు'గా ఆయన అభివర్ణించారు. గురువారం బీహార్‌లోని పూర్నియాలో జరిగిన భారీ బహిరంగ సభలో రాహుల్ ప్రసంగించారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "మీ ప్రధానమంత్రి ఇక్కడికి వచ్చి మీకు 21వ శతాబ్దపు మత్తును ఇచ్చారని చెప్పారు. గతంలో మద్యం లేదా డ్రగ్స్‌తో జరిగే పని, ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో జరుగుతోంది. యువత 24 గంటలూ రీల్స్ చూస్తూనే ఉన్నారు" అని అన్నారు. సభకు హాజరైన వారిని ఉద్దేశించి, "ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో మీ జేబుల్లోకి ఎంత డబ్బు వచ్చింది? మీకు ఉద్యోగాలు కావాలా? లేక ఇన్‌స్టాగ్రామ్ కావాలా?" అని సూటిగా ప్రశ్నించారు.ప్రధాని మోదీ భారత యువత ఉపాధిని లాక్కొని, దాన్ని చైనా యువతకు అప్పగించారని రాహుల్ ఆరోపించారు. "ఆయన మీ ఉపాధిని తీసివేసి చైనాకు ఇచ్చానని మీకు చెప్పరు. బీహార్ యువతను కార్మికులుగా మార్చేశారు" అని విమర్శించారు. మోదీ ప్రభుత్వంలో బీహార్ యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోందని, అదే సమయంలో కొద్దిమంది బడా పారిశ్రామికవేత్తలు మాత్రమే లబ్ధి పొందుతున్నారని ధ్వజమెత్తారు.బీహార్ సీఎం నితీశ్ కుమార్ పై కూడా రాహుల్ విమర్శలు గుప్పించారు. ఆయన "రిమోట్ కంట్రోల్" ప్రధాని మోదీ చేతిలో ఉందని ఎద్దేవా చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఓట్ల దొంగతనాన్ని ప్రతిఘటించాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని" యువ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు.

# 'వందేమాతరం' 150 సంవత్సరాల స్ఫూర్తికి నా వందనం

ఈ "150 సంవత్సరాల స్ఫూర్తికి నా వందనం" అని తెలిపారు. బంకిం చంద్ర ఛటర్జీ రచించిన ఈ పవిత్ర గీతం మన స్వాతంత్ర్య సమరయోధుల్లో రగిలించిన ఐక్యతా భావనే మనందరికీ ఆదర్శమని తెలిపారు. ఆ స్ఫూర్తితో మన భావితరాల కోసం, వారి అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.జాతీయగేయం వందేమాతరం దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో రణనినాదంగా ఉపయోగపడింది. 1875 నవంబర్ 7న బంకిం చంద్ర ఛటర్జీ ఈ గేయాన్ని రాయగా.. 1882లో బెంగాలీ నవల ఆనందమఠ్ లో తొలిసారి దీనిని ప్రచురించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వందేమాతరంను జాతీయ గీతంగా ప్రకటించారు.వందేమాతరం.. భారతీయ గీతం. ఇది బంకిమ్ చంద్ర చటర్జీ 1875లో రచించిన దేశభక్తి గీతం, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రేరణగా నిలిచిన గీతం. అయితే ఈ గీతం 150 ఏళ్ల స్ఫూర్తిపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్ 'ఎక్స్' లో ట్వీట్ చేశారు. ' 'వందేమాతరం' 150 సంవత్సరాల స్ఫూర్తికి నా వందనం. బంకిం చంద్ర ఛటర్జీ గారు రచించిన ఈ పవిత్ర గీతం మన స్వాతంత్ర్య సమరయోధులలో రగిలించిన ఐక్యతా భావనే మనందరికీ ఆదర్శం. ఆ స్ఫూర్తితో మన భావితరాల కోసం, వారి అభివృద్ధికోసం కలిసి పనిచేద్దాం' అని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు.భావితరానికి మీరే దిక్సూచి.. రాజకీయాల్లో విద్యార్థులు, యువత తులసి మొక్కల్లా ఉన్నతంగా ఎదగాలి..' అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోషల్ మీడియా యుగంలో డ్రైవ్ చేసేది యువతేనని, వారి చేతుల్లోనే భవిష్యత్ ఉందన్నారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ విద్యార్థి విభాగం సమావేశం జరిగింది. విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులతో సమావేశమైన వైఎస్ జగన్ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు.. జరుగుతున్న పరిణామాలపై చర్చించి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలోవైఎస్ జగన్ ఏమన్నారంటే..

తులసి మొక్కల్లా ఎదగాలి..

ఒక నాయకుడి గొప్పతనానికి యువత, విద్యార్థి దశ నుంచే బీజం పడుతుంది. మీరంతా జనరేషన్%-%జీ లో ఉన్నారు. భావి తరానికి దిక్సూచీ కాబోతున్నారు. బహుశా ఒకటి, రెండు టరమ్స్‌లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేస్తారు. మీరు రాజకీయాల్లో తులసి మొక్కల్లా ఎదగాలి. మీరంతా సోషల్ మీడియాను అత్యధికంగా అనుసరించేవారు, దాన్ని నడిపించేవారు, 90 కి.మీ. వేగంతో ప్రయాణించే మనసు ఉన్నవారే! రాజకీయాలు ఎలా ఉండాలంటే.. ఫలానా వ్యక్తి మా నాయకుడు అని కాలర్ ఎగరేసుకుని చెప్పేలా, యువతరం మనవైపు చూసేలా ఉండాలి. మనలో ఆ క్యారెక్టర్, గుణాలు కనిపించినప్పుడే ఆ పరిస్థితులు వస్తాయి. రాష్ట్రంలో ఈరోజు ఏం జరుగుతోందో అందరం చూస్తున్నాం. విద్యార్థులు, యువత గట్టిగా అడుగులు ముందుకు వేస్తే.. దేశాలలో ప్రభుత్వాలు కూడా మారిపోతున్నాయి. రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారడం పాత కథ అయితే.. బంగ్లాదేశ్ లాంటి దేశాల్లో కొత్త ప్రభుత్వాలు వచ్చే కార్యక్రమాలు జరిగాయి. అంత శక్తిసామర్థ్యాలు ఉన్నవారు యువకులు. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే.. మన రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి.. ఏం జరుగుతోంది..? అనేది మనమంతా చూడాల్సి ఉంది. రాష్ట్రం బాగుండాలని అంతా ఆరాట పడుతున్నాం కాబట్టి ఇక్కడి రాజకీయ పరిణామాలను గమనించాల్సిన అవసరం ఉంది. ఈ రోజు ఒక యువకుడు గొప్పగా ఎదిగి భావి ప్రపంచంతో పోటీ పడి ఉద్యోగాన్ని అవలీలగా సంపాదించుకునే పరిస్థితి ఉందా? మీ మనస్సాక్షినే అడగండి. ఏదైనా రాత్రికి రాత్రే జరగదు. ఒక నాయకుడు ప్రణాళికాబద్ధంగా ఒక అడుగు వేస్తే.. ఆ విత్తనం చెట్టుగా కావడానికి, విజన్ ట్రాన్స్‌లేట్ కావడానికి కనీసం 10 నుంచి 15 ఏళ్లు పడుతుంది. అదే ఈరోజు సరైన విత్తనం వేయకపోతే ఎన్నేళ్లు గడిచినా పరిస్థితి మారదు. 10, 15 ఏళ్ల తర్వాత కూడా మన బతుకులు మారవు. ఇదే మాదిరిగా ఉంటాం. మనం లీడర్లుగా కాబోతున్నప్పుడు.. అలాంటి మంచి విత్తనాలు వేసే ఆలోచన మన మనసులో మెదలాలి. అనే తేడాను గమనించాల్సిన అవసరం చాలా ఉంది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకులను కలిపి మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

పురస్కరించుకుని ఏడాది పాటు జరిగే ఉత్సవాలను ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన వందేమాతరం స్మారక నాణెం, పోస్టల్ స్టాంపును ఆవిష్కరించారు. ఈ గీతం దేశ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉందని ప్రధాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "నవంబర్ 7 ఒక చారిత్రకమైన రోజు. వందేమాతరం 150 ఏళ్ల మహోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ పవిత్ర సందర్భం కోట్లాది మంది భారతీయులలో కొత్త స్ఫూర్తిని, శక్తిని నింపుతుంది. వందేమాతరం అనేది కేవలం ఒక పదం కాదు, అది ఒక మంత్రం, ఒక శక్తి, ఒక కల, ఒక సంకల్పం. ఇది మనల్ని మన చరిత్రతో అనుసంధానిస్తుంది. మన ఆత్మవిశ్వాసాన్ని పెంచి, మనం

## వందేమాతరం ఒక మంత్రం.. తరతరాలకు స్ఫూర్తి

సాధించలేని కల ఏదీ లేదని గుర్తుచేస్తుంది" అని తెలిపారు. మాతృభూమి కోసం ప్రాణాలర్పించిన వీరులకు ఆయన నివాళులర్పించారు.కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సంగ్రామానికి స్ఫూర్తినిచ్చిన గీతాన్ని స్మరించుకోవడం గర్వంగా ఉందన్నారు. "ప్రాణత్యాగం చేసిన వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు చివరిగా పలికిన మాట వందేమాతరం అయి ఉంటుంది. వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడానికి భారతీయులందరినీ ఏకం చేయగల శక్తి వందేమాతరానికి ఉంది" అని ఆయన అన్నారు. పౌరులు తమ గళంతో వందేమాతరం పాడి పంపేందుకు ఒక డిజిటల్ పోర్టల్‌ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు.ఈ వేడుకల్లో భాగంగా ఉదయం 9:50 గంటలకు దేశవ్యాప్తంగా ప్రజలు ఉన్నచోటనే సామూహికంగా వందేమాతరం పూర్తి గీతాన్ని ఆలపించారు. పాఠశాలలు, కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో పౌరులు ఉత్సాహంగా పాల్గొని ఢిల్లీలోని ప్రధాన కార్యక్రమంతో గొంతు కలిపారు.

చారిత్రక నేపథ్యం

1875 నవంబర్ 7న అక్షయ నవమి పర్వదినాన బంకించంద్ర ఛటర్జీ ఈ గీతాన్ని రచించారు. ఆయన రాసిన ప్రఖ్యాత నవల 'ఆనందమఠం'లో భాగంగా ఈ గీతం తొలిసారిగా 'బంగదర్శన్' అనే పత్రికలో ప్రచురితమైంది. మాతృభూమిని శక్తికి, సౌభాగ్యానికి ప్రతీకగా వర్ణించిన ఈ గీతం, అనతికాలంలోనే భారత స్వాతంత్ర్య ఉద్యమానికి, ముఖ్యంగా స్వదేశీ ఉద్యమానికి ప్రధాన నినాదంగా మారింది. భాషా, ప్రాంతీయ భేదాలను అధిగమించి జాతీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచింది.

# వందేమాతరం గీతానికి 150 ఏళ్లు

ప్రధానోపాధ్యాయులు ఎస్ సంధ్య, మృదుభాషిని




**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 6 (అఖండ భూమి న్యూస్):** స్వతంత్ర ఉద్యమాల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన వందేమాతరం గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకోవడం ఆనందనీయమని పి. మాకవరం ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సంధ్య, రామనాపల్లి ప్రధానోపాధ్యాయురాలు మృతుభాషిని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం కోయ్యూరు మండలంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం వందేమాతరం గీతాన్ని విద్యార్థులు ఆలపించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సంధ్య మృదుభాషిని ప్రసంగిస్తూ వందేమాతరం గీతాన్ని నేర్చుకొని పాడుదాం దేశభక్తిని గర్వంగా చాటుదాం అని పిల్లలకు పిలుపునిచ్చారు. శ్రీ బకించంద్ర చటర్జీ 1875 నవంబర్ 7న రచించారని తెలిపారు ఈ గేయం ఆనందమఠం అనే నాటకంలో పాడిన గేయం జాతీయ గేయంగా నిర్ణయించబడిందని వారు విద్యార్థులకు తెలియజేశారు. దేశ స్వతంత్రంలో వందేమాతరం గీతం ఉద్యమకారుల్లో ఎంతో ప్రేరణ గా నిలిచిందని అభివర్ణించారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# వందేమాతరం ఆలపించిన పోలీసులు.



**జి.మాడుగుల, నవంబర్ 6 (అఖండ భూమి న్యూస్):** వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం జి. మాడుగుల పోలీస్ స్టేషన్ లో %జ×% శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో వందేమాతరం ఆలపించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినయ్ గన్ సిఆర్పిఎఫ్, ఏ. పీ. ఎస్. పి. స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు అఖిల్ స్కూల్లో వందేమాతరం 150 వ వార్షికోత్సవ వేడుకలు




**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ నవంబర్7):** మరో వెయ్యేళ్ళు గడిచినా భారతీయుల్లో వందేమాతరం గీతం స్ఫూర్తి అలాగే నిల్చి ఉంటుందని అఖిల్ విద్యాసంస్థల అధినేత ఇనకోటి గంగాధర్ వ్యాఖ్యానించారు.వందేమాతరం గీతాన్ని బంకించంద్ర ఛటర్జీ రచించి శుక్రవారానికి 150 సంవత్సరాలు పూర్తి కావడంతో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం అఖిల్ స్కూల్లో జరిగిన వేడుకల్లో ఆయన విద్యార్థులతో కలిసి వందేమాతరం ఆలపించారు.అనంతరం ఇనకోటి మాట్లాడుతూ బ్రిటీష్ వాడి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన స్వాతంత్ర్య సమర నినాదం వందేమాతరం అని కొనియాడారు.1875 నవంబర్ 7వ తేదీన ఈ గీతాన్ని బంకించంద్ర చటర్జీ రచించారని తెలిపారు.స్వాతంత్రం వచ్చాక 1950 జనవరి 24న రాజ్యాంగ సభ వందేమాతరం గీతాన్ని జనగణమనతో సమానంగా గౌరవిస్తూ జాతీయ గీతంగా గౌరవించిందని విద్యార్డులకు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో అఖిల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇనకోటి సునీత,స్కూల్ ఇంచార్జ్ నాగశ్రీ,కాలేజీ ప్రిన్సిపాల్ పిడుగు హరికృష్ణ,ఏవో కాశీనాథ్,అధ్యాపకులు మంగరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో వందేమాతరం గేయాలాపన




**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ నవంబర్ 7):** కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాలతో డిఎస్పి శ్రీహరి రాజు సూచనల మేరకు ప్రత్తిపాడు సర్కిల్ ఆఫీసులో సిఐ బి ఎస్ అప్పారావు ఆధ్వర్యంలో జాతీయ గేయం వందేమాతరంకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సర్కిల్ పరిధిలో ఉన్న నాలుగు మండలాల పోలీస్ స్టేషన్ల ఎస్సైలు మరియు సిబ్బందితో వేడుకలు నిర్వహించి వందేమాతర గేయాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం,ఏలేశ్వరం ఎస్సై రామలింగేశ్వరరావు,అన్నవరం ఎస్సై శ్రీహరి రాజు,రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మారేడుమిల్లిలో ఈనెల 18న గిరిజన సమైక్య జిల్లా మహాసభ

అల్లూరు జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 6 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 18న అల్లూరు జిల్లా మారేడుమిల్లి లో జిల్లా గిరిజన సమైక్య మహాసభలో నిర్వహించడం జరుగుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉన్న గిరిజనులు అభివృద్ధి కోసం అనేకమంది అమరులయ్యారన్నారు. బ్రిటిష్ కాలం నుండి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆదివాసీలను కొల్లగొడుతూనే ఉన్నారని తెలిపారు మన్యంలో1/ 70 యాక్ట్ ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అవుతున్నాయని తెలిపారు. వీటన్నిటిపై మారేడుమిల్లి వర్తక సంఘం భవనంలో జరిగే గిరిజన సమాఖ్య జిల్లా మహాసభలో చర్చించడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు జెవి సత్యనారాయణమూర్తి గిరిజన సమైక్య రాష్ట్ర కార్యదర్శి ఎల్ వి ఆంజనేయులు రాష్ట్ర అధ్యక్షుడు కారం దారయ్య. హాజరు అవుతారని తెలియజేశారు. ఈ సమావేశంలో అల్లూరి జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షులు దర్శి సతీష్, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు పాల్గొన్నారు

# పెచ్చులు ఊడి తల మీద పడి గిరిజన మహిళకు గాయాలు



**పెద్దదోర్నాల నవంబర్ 6 (అఖండ భూమి న్యూస్):** పక్కాగృహానికి చెందిన పెచ్చులు ఊడి తల మీద పడి చెంచు మహిళ గాయాలపాలయిన సంఘటన మండలం లోని బొమ్మలాపురం సమీపంలోని బ్రహ్మంగారి చెంచు కాలనీ వద్ద జరిగింది. కుడుముల మూగమ్మ తన ఇంట్లో పిల్లలతో కలిసి భోజనం వండుతుండగా పైనుంచి తలపైన బలంగా పడడంతో తలకు తీవ్ర గాయం అయింది. దీంతో ఆమెను దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. కుటుంబ సభ్యులకు, పిల్లలకు ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని, గూడేనికి చెందిన గిరిజనులు వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

**భూమని వెంకటేశం: చెంచు సంఘం ప్రెసిడెంట్**

మా గృహాలు శిథిలావస్థకు చేరిన విషయాన్ని ఐటీడీఏలో పిఓతో సహా అధికారులందరికీ ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా మమ్మల్ని పట్టించుకోలేదు. పగలంతా చెట్ల కిందనే నివసిస్తున్నాము. రాత్రి అయితే తప్పని పరిస్థితిలో గృహాల్లో పడుకుంటున్నాము. శ్లాబు పెచ్చులు ఎప్పుడు ఊడి మీద పడతాయోనని ఆందోళన చెందుతున్నాము. గృహాలు నిర్మించాలని అనేక పర్యాయాలు అధికారులకు మొరపెట్టుకున్నాము. దాదాపుగా 10 గృహాలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. తుపాను ప్రభావంతో వర్షం కురిసినన్ని రోజులు ఆ వర్షపు నీటిలోనే గడిపామని, అధికారులు ఇప్పటికైనా పట్టించుకోవాలని కోరారు.

# గోమంగి పంచాయతీలో గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

ఐటీడీఏ గ్రీవెన్స్ లో వినతి పత్రం

ఏపీ గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి" కూడ రాధాకృష్ణ"




**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 6 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా పెద్దపల్లి మండలం లో మారుమూల ప్రాంతమైన హెూమంగి పంచాయతీలో వివిధ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఐ టి డి లో జరిగిన గ్రీవెన్స్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సమైక్య ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ వన్నాడ గ్రామంలో ఎగువ వీధిలో 13 కుటుంబాలు నివసిస్తున్నాయని ఆ గ్రామానికి వెళ్లడానికి సుమారు కిలోమీటర్ కి వెళ్లడానికి అనేక ఇబ్బందులు ఎదురు కొనవలసిన పరిస్థితులు ఎదురవుతున్నాయని తెలిపారు అలాగే గోమంగి నుండి కురుగోండా ఆరు కిలోమీటర్ల రోడ్డు గత 20 సంవత్సరాల నుండి శిథిలావస్థలో దర్శనమిస్తుందని దీంతో రోడ్డు ఉందో లేదో తెలియని స్థితి నెలపొందని అన్నారు. పంగలం నుండి వంకర గ్రామానికి వెళ్లాలంటే రోడ్డు సౌకర్యం లేక రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లి నరకయాతన ప్రజలు పడుతున్నారన్నారు అదేవిధంగా మంగళం ఘాటి నుండి బొడ్డగుట్ట గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదన్నారు దీంతో రెండు కిలోమీటర్ల వరకు ప్రజలు నడవవలసిన దుస్థితి నెలకొందని తెలిపారు మెయిన్ రోడ్డు నుండి కిలోమీటర్ల రోడ్డు సౌకర్యం లేదని తెలిపారు పర్యాటక ప్రాంతమైన మంగళం గ్రామానికి ఆనుకొని ఉన్న అన్నా చెల్లెలు చెరువుకొండ రోడ్డు సౌకర్యం కల్పించి 17 ప్రాంతంగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. గోమంగి మెయిన్ రోడ్డు నుండి రావడికొండ 1:30 కి.మీ రోడ్డు సౌకర్యం లేక ఆ ప్రాంతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు గోమంగి పంచాయతీ లో ఏడు రోడ్డు లేని గ్రామాలు ప్రజలు కష్టాలను తీర్చి రోడ్డు సమస్యలను పరిష్కరించాలని అధికారులకు తెలియజేయడం జరిగిందని రాధాకృష్ణ అన్నారు ఈ కార్యక్రమంలో కోర్రా బొంజు బాబు సన్యాసిరావు కోటి బాబు రాధాకృష్ణ వన్నాడా ఎగువ గ్రామస్తులు పాల్గొన్నారు

# దేశభక్తి మానవత్వం ప్రతిధ్వనించిన గోకవరం!



వందేమాతరం 150వ వార్షికోత్సవం %-% దివ్యాంగ బాలుడు రాఘవ పుట్టినరోజుతో కలసి మానవత్వానికి నిదర్శనంగా మారిన వేడుక

**గోకవరం, నవంబర్ 6 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని గోకవరం మండలంలోని భవిత సమగ్ర శిక్షా ప్రత్యేక అవసరాల గల పిల్లల వనరుల కేంద్రం ఈ రోజు దేశభక్తి, మానవత్వం మేళవించిన స్ఫూర్తిదాయక వేడుకకు వేదికగా మారింది. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ బాలుడు రాఘవ పుట్టినరోజును జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు, జనసేన నాయకుడు, ఎంపీపీ స్కూల్ చైర్మన్ నక్కా రామరాజు ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ ప్రత్యేక వేడుకలో మీడియా మిత్రులు, విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన యూత్, జనసేన యూత్ లీడర్స్, భవిత టీచర్లు, విద్యార్థులు పాల్గొని దేశభక్తి స్ఫూర్తిని ప్రతిబింబించారు. రాఘవ పుట్టినరోజు సందర్భంగా రామరాజు చేతుల మీదుగా కేక్ కట్ చేయించి, పిల్లలకు స్వీట్లు, పెన్సిల్స్, పెన్నులు, స్నాక్స్ అందజేశారు. చిన్నారుల ముఖాల్లో వికసించిన ఆనందం అందరినీ కదిలించింది."దివ్యాంగ పిల్లలు కూడా సమాజంలో సమానంగా భాగస్వాములు అవ్వాలి, వారి చిరునవ్వు దేవుని ఆశీర్వాదం లాంటిది" అని నక్కా రామరాజు అన్నారు. అదే సందర్భంలో వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు, ఉపాధ్యాయులు, మీడియా మిత్రులు, రామసేన సభ్యులు కలిసి వందేమాతరం గీతం పాడి దేశప్రేమకు ప్రతీకగా నిలిచారు. "దేశభక్తి అంటే కేవలం మాటల్లో కాదు, మానవత్వం ఉన్న చోటే దేశసేవ ఉంటుంది" అని రామసేన యూత్ సభ్యులు, జనసేన యూత్ లీడర్స్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించిన తల్లిదండ్రులు, స్థానికులు ప్రశంసల వర్షం కురిపించారు. దేశప్రేమ, సేవాభావం, మానవత్వం ఒకే వేదికపై వికసించిన అరుదైన దృశ్యంగా గోకవరం నిలిచింది. రాఘవ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసిన జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు నక్కా రామరాజు ు దేశభక్తి, మానవత్వం కలిసిన స్ఫూర్తిదాయక వేడుకగా మారిన వందేమాతరం 150వ వార్షికోత్సవం గోకవరంలో చరిత్రాత్మకం అయింది.

## మోక్ష ధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ

మోక్ష ధర్మ ట్రస్ట్ మండల ప్రచారక్ "జుర్రా పార్వతి"





**కొయ్యూరు- అల్లూరి జిల్లా నవంబర్ 6 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులంతా బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మోక్ష ధర్మ ట్రస్ట్ మండల ధర్మ ప్రచారక్ జుర్రా.గౌరీ పార్వతి పిలుపునిచ్చారు. మండలంలోని పెదమాకవరం పంచాయతీ రామరాజుపాలెం ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు మోక్ష ధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్యే సరైన మార్గం అన్నారు. తల్లిదండ్రులను గురువులను ఎల్లవేళలా పూజించాలని, పెద్దలను గౌరవించాలని సూచించారు. గురువు మాట విని నడుచుకున్న వారికి సమాజంలో విలువతో పాటు గౌరవం లభిస్తుందన్నారు. విద్యార్థులంతా బాగా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ట్రస్ట్ ప్రతినిధులకు ఉపాధ్యాయులు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్, ఉపాధ్యాయులు భరత్ పాల్గొన్నారు.

## నిరు పేద మహిళ వివాహానికి నిజామ్‌జి ఆర్థిక నగదు అందజేత



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 7 (అఖండ భూమి న్యూస్) :** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని చందోలు గ్రామంలో రసూల్ పేటకు చెందిన ఒక నిరుపేద కుటుంబానికి చెందిన ఖలీల్ కుమార్తె కు వివాహం చేయటానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతుండడంతో చందోలు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నిజామ్ ఆ విషయాన్ని తెలుసుకొని ఆ కుటుంబానికి తన వంతు ఆర్థికంగా కొంత నగదును సాయంగా స్నేహితులతో కలసి సాయం అందించారు దీనితో పెళ్లి కుటుంబం ఆనందంతో నిజామ్ను అభినందించారు ఈ సందర్భంగా నిజామ్ మాట్లాడుతూ అందరూ సుఖంగా ఆకలి లేకుండా ఉండటానికి తన శక్తి మేర కృషి అందిస్తూ ఉంటామన్నారు. అంతే కాకుండా తన రాజకీయ గురువు అయిన శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర ఆదర్శంగా ఇలా సేవా కార్యక్రమాలు చేస్తున్నాము అన్నారు.అంతే కాకుండా మేము చేసే కార్యక్రమాలు ప్రతి ఒక్కరి కి ఆదర్శం అయి సేవభావం పెంపొందలి అన్నారు ఈ కార్యక్రమంలో ఆరిఫ్ ఖాదర్ జమీల్ సైదా సలాం సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు

## బాపట్ల లో రోడ్డు శంఖుస్థాపన చేస్తున్నజి ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 7 (అఖండ భూమి న్యూస్) :** బాపట్ల మండలంలోని గుడిపూడి గ్రామంలో గుడిపూడి నుండి యేట్రవారిపాలెం వెళ్ళు రోడ్డు ను బాపట్ల పార్లమెంటు సభ్యులు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కలిసి భూమి పూజ చెసి శంఖుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం లో ప్రతి శుక్రవారం సేవలు



**కర్లపాలెం నవంబర్ 7 (అఖండ భూమి న్యూస్):** కర్లపాలెం మండలం లోఅబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ప్రెసిడెంట్ గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష అన్నారు కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం గ్రామంలోని ఒక వృద్ధ మహిళకు 10 కేజీలు బియ్యంను ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష అందజేశారుఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మోహిద్దీన్ బేగ్,ఆర్మీ బాజి,షేక్ ఇబ్రహీం బహదూర్ బాష తదితరులు పాల్గొన్నారు

# పెద్ద పులి దాడిలో చనిపోయిన ఆవులు

భాదితులకు నష్టపరిహారం చెక్కులు

గంజివారిపల్లి ఇంచార్జి రేంజ్ ఆఫీసర్ ఏ. ప్రసన్న జ్యోతి



**యర్రగొండపాలెం నవంబర్ 7 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం డివిజన్, గంజివారిపల్లి రేంజ్, పాలుట్ల సెక్షన్ నందు గత జూన్, జులై నెలలో పెద్ద పులి దాడిలో చనిపోయిన ఆవులకు సంబంధించి డిప్యూటీ డైరెక్టర్, ప్రాజెక్ట్ టైగర్, మార్కాపురం వారు నష్టపరిహారాన్ని మంజూరు చేసిన డిప్యూటీ డైరెక్టర్, మార్కాపురం వారి ఆదేశాల మేరకు తేదీ: 07.11.2025 న గంజివారిపల్లి ఇంచార్జి రేంజ్ ఆఫీసర్ ఏ. ప్రసన్న జ్యోతి భాదితులక కేతావత్. ననికే నాయక్కు 30,000, కుడుముల. అంకన్న 35,000 నష్టపరిహారం చెక్కులను అందించారు. ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ అడవికి వన్యప్రాణులకు ఎలాంటి హాని జరగకుండా రైతులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అలాగే వన్య ప్రాణుల వలన రైతులకు ఎలాంటి నష్టం కలిగినా అటవీశాఖ ప్రభుత్వం వారిని ఆర్థికంగా ఆదుకుంటుందని తెలిపారు. అటవీ సమీప గ్రామాలలో ఎలాంటి అక్రమాలు జరిగినా సమాచారాన్ని వెంటనే సంబంధిత అటవీశాఖ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలుట్ల సెక్షన్ అధికారి యు సి హెచ్. నారాయణ పాల్గొన్నారు.

## చొప్పెల్ల గ్రామంలో పిఎన్ఎం కన్వెన్షన్ కి శంకుస్థాపన



**ఆలమూరు, నవంబర్ 7(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో నవాబుపేట వెళ్లే రోడ్లో పిల్ల కాలువ వంతెన వద్ద సువిశాలమైన ప్రాంగణంలో శుక్రవారం పిల్లా సూర్యనారాయణ అండ్ సన్ పిల్లా నారాయణమూర్తి(పిఎన్ఎం)చే పిఎన్ఎం కన్వెన్షన్ హాల్ కి శంకుస్థాపన చేసినారు. అత్యంత సుందరంగా ఫంక్షన్ హాల్ నిర్మాణం జరుగుతుందని, లంక గ్రామాల్లో ప్రైవేట్ సెక్టార్లో ఇదే మొదటి కళ్యాణమండపం అని, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలందరికీ అన్ని శుభకార్యాలు చేసుకోవడానికి ఈ ఫంక్షన్ హాల్ అనువుగా ఉంటుందని, సామాన్యులు కూడా ఫంక్షన్ చేసుకునేటంత వీలుగాను, పార్కింగ్ సదుపాయం కూడా కలదని పిఎన్ఎం స్వామి తెలియజేసారు. శంకుస్థాపనికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పిఎన్ఎం స్వామి అన్నారు.

# బ్రిలియంట్ హై స్కూల్ లో 150 వసంతాల వందేమాతరం వేడుకలు




**యర్రగొండపాలెం నవంబర్ 7 (అఖండ భూమి న్యూస్):** భారతదేశ స్వాతంత్ర్య పోరాటం లో వందేమాతర గేయం ఎంతో మందిలో ఉద్యమ స్ఫూర్తి ని నింపిందని,బ్రిటీష ముష్కరులను దేశం నుండి వెల్లగొట్టడం లో వందేమాతర గేయం పాత్ర ఎంతో ఉందని కరస్పాండెంట్ బి. కుల్లాయప్ప అన్నారు.వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వందేమాతరం గేయం సామూహిక ఆలాపన కార్యక్రమాలు , బ్రిలియంట్ హై స్కూల్ నందు వందేమాతరం ఆలాపన కార్యక్రమం జరగగా ఎర్రగొండపాలెం విద్యాశాఖాధికారులు ఆంజనేయులు, మల్లునాయక్ ఎర్రగొండపాలెం పంచాయితీ సెక్రటరీ రామసుబ్బయ్య పాల్గొన్నారు.150 సంవత్సరాల క్రితం బంకించంద్ర ఛటర్జీ వందేమాతరం గేయం రచించగా ఆ గేయం బ్రిటిష్ వారి నుండి మన దేశం స్వాతంత్ర్య%శీ% పొందడం లో ఇంధనం లా పనిచేసిందని, ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు ఈ గేయం ఆలపిస్తూ, నినాదాలు చేస్తూ బ్రిటిష్ వారిని మన దేశం నుండి తరిమి కొట్టారని,దేశ ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను పెంచి ఉద్యమ స్ఫూర్తిని ఈ గేయం రగిలించిందన్నారు . విద్యాశాఖాధికారి మల్లునాయక్ మాట్లాడుతూ ఒక గేయం దేశ ప్రజల ఆలోచన ధోరణి ని మార్చిందని,150 సంవత్సరాల నుండి ఇప్పటికి దేశ ప్రజలు ఐక్యంగా ఉండడానికి వందేమాతర గేయం దోహదపడుతుందని అన్నారు. విద్యార్థిని,విద్యార్థులు జాతీయ జెండాలు పట్టుకొని వందేమాతరం నినాదాలు ఇస్తూ,సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను చూపిన విద్యార్థులను విద్యాశాఖాధికారులు మెడల్స్ తో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో , ఇంచార్జీ సోమశేఖర్,బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి. కుల్లాయప్ప ,,పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.లిఅనంతరం జరిగిన జి హెచై యస్ వై పాలెం స్కౌట్ %ఆ% గైడ్ విద్యార్థుల కవాతు, బ్రిలియంట్ హై స్కూల్ విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# పాఠశాలల్లో ఘనంగా వందేమాతరం 150 వసంతాల వేడుకలు

## స్వాతంత్ర్య పోరాట ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన వందేమాతరం గేయం

## మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు





**యర్రగొండపాలెం నవంబర్ 7 (అఖండ భూమి న్యూస్):** భారతదేశ స్వాతంత్ర్య పోరాటం లో వందేమాతర గేయం ఎంతో మందిలో ఉద్యమ స్ఫూర్తి ని నింపిందని,బ్రిటీష ముష్కరులను దేశం నుండి వెల్లగొట్టడం లో వందేమాతర గేయం పాత్ర ఎంతో ఉందని మండల విద్యాశాఖాధికారి పి.అంజనేయులు అన్నారు.వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వందేమాతరం గేయం సామూహిక ఆలాపన కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా జి హెచ్ యస్ వై పాలెం, బ్రిలియంట్ హై స్కూల్ నందు కూడా వందేమాతరం ఆలాపన కార్యక్రమం జరగగా ఎర్రగొండపాలెం విద్యాశాఖాధికారులు ఆంజనేయులు, మల్లునాయక్ ఎర్రగొండపాలెం పంచాయితీ సెక్రటరీ రామసుబ్బయ్య పాల్గొన్నారు.150 సంవత్సరాల క్రితం బంకించంద్ర ఛటర్జీ వందేమాతరం గేయం రచించగా ఆ గేయం బ్రిటిష్ వారి నుండి మన దేశం స్వాతంత్ర్య%శీ% పొందడం లో ఇంధనం లా పనిచేసిందని, ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు ఈ గేయం ఆలపిస్తూ, నినాదాలు చేస్తూ బ్రిటిష్ వారిని మన దేశం నుండి తరిమి కొట్టారని,దేశ ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్ష ను పెంచి ఉద్యమ స్ఫూర్తిని ఈ గేయం రగిలించిందన్నారు .మరో మండల విద్యాశాఖాధికారి మల్లునాయక్ మాట్లాడుతూ ఒక గేయం దేశ ప్రజల ఆలోచన ధోరణి ని మార్చిందని,150 సంవత్సరాల నుండి ఇప్పటికి దేశ ప్రజలు ఐక్యంగా ఉండడానికి వందేమాతర గేయం దోహదపడుతుందని అన్నారు. విద్యార్థిని,విద్యార్థులు జాతీయ జెండాలు పట్టుకొని వందేమాతరం నినాదాలు ఇస్తూ,సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను చూపిన విద్యార్థులను విద్యాశాఖాధికారులు మెడల్స్ తో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం పంచాయితీ సెక్రటరీ రామసుబ్బయ్య, ఇంచార్జీ సోమశేఖర్,బ్రిలియంట్ హైస్కూల్ కరస్పాండెంట్ బి. కుల్లాయప్ప %రాజు% మరియు బాబు,నవిపాలయ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం జరిగిన జి హెచ్ యస్ వై పాలెం స్కౌట్ %గ% గైడ్ విద్యార్థులు కవాతు, బ్రిలియంట్ హై స్కూల్ విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తున్న రెవెన్యూ పంచాయతీ అధికారులు పై క్రిమినల్ కేసులు వేయాలి : కుంజ శ్రీను ఆగ్రహం





**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 7 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో నాన్ ట్రైబల్స్ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న రెవెన్యూ, పంచాయతీ అధికారులు పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, చట్టాన్ని అమలు చేయకపోవడం పట్ల క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తీవ్రంగా డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ు "ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ కట్టడాలు విచ్చలవిడిగా సాగడానికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యమే. చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతున్న నాన్ ట్రైబల్స్ పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్న అధికారులు నిశ్శబ్దంగా చూస్తూ కాలయాపన చేస్తున్నారు. ఈ విధమైన నిర్లక్ష్యం వల్లే ఏజెన్సీ చట్టాలు తూట్లు పొడుస్తున్నాయి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను పలుమార్లు రెవెన్యూ, పంచాయతీ అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, వాటిని పట్టించుకోకపోవడం విచారకరమని పేర్కొన్నారు. భూ ఆక్రమణ నిరోధక చట్టాలు, సుప్రీంకోర్టు ఆదేశాలు, 1/70 చట్ట సవరణ 1978 సెక్షన్ 3(5) ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నా అధికారులు విస్మరిస్తున్నారని విమర్శించారు. "దేశాన్ని కాపాడటానికి సైన్యం, అడవిని కాపాడటానికి ఫారెస్ట్ విభాగం, శాంతిభద్రతల కోసం పోలీస్ శాఖలు నిద్రాహారాలు మానేస్తూ పనిచేస్తున్నాయి. కానీ ప్రజల భూములు, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన రెవెన్యూ, పంచాయతీ అధికారులు మాత్రం కార్యాలయాల్లో కూర్చొని జీతాలు పొందుతున్నారు. వీరందరినీ ప్రభుత్వం ఏసీ గదుల్లో కూర్చోబెట్టి పెంచిపోషించడం దండగ" అని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాజవొమ్మంగి 99 బిల్డింగ్స్ రోడ్డులో కరాసు లింగబాబు, కరాసు వినయ్ లు నిర్మించిన అక్రమ కట్టడాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, అలాగే చట్టాన్ని అమలు చేయని రెవెన్యూ, పంచాయతీ అధికారులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఉమ్మడి జిల్లా విలువిద్య పోటీలను ప్రారంభించిన అర్చరి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుమల్ గౌడ్..!



## దోమకొండ కోటలో ఉత్సాహంగా ప్రారంభమైన ఆశ్చర్య పోటీలు..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి, నిజామాబాద్, ఉమ్మడి స్థాయి విలువిద్య పోటీలను కామారెడ్డి జిల్లా దోమకొండ గడికోట మైదానంలో శుక్రవారం అర్చరి అసోసియేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు తీగల తిరుమల్ గౌడ్ ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా స్థాయిలోని వివిధ మండలాలకు చెందిన విలువిద్యలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు.

**విలువిద్య పోటీల్లో రాష్ట్రస్థాయిలో ఇద్దరికి పతకాలు...**

దోమకొండకు గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి విలువిద్య పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపారు. మహబూబాబాద్ లో నిర్వహించిన విలువిద్య రికర్వ్ రౌండ్ పోటీల్లో బి. ఇందు అండర్-17 విభాగంలో సిల్వర్ మెడల్, బి. వర్షిణి అండర్-14 విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించిన వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభచూపిన వీరిద్దరూ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనా వీరిని శిక్షకుడు ప్రతాప్ దాసుని అభినందించారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందుకు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోచ్ ప్రతాప్ దాస్, జిల్లా అర్చరి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, దోమకొండ సింగిల్ విండో చైర్మన్ పన్యాల నాగరాజు రెడ్డి, నాయకులు అందెం శంకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, చెప్యాల రవి, బద్దె రాములు ,కమ్మరి గంగాధర్ వివిధ అకాడమీకి చెందిన కోచ్ లు పాల్గొన్నారు.

# అన్ని ప్రాంతాల ప్రజలను ఏకం చేయడంలో ముఖ్య పాత్ర పోషించింది వందేమాతరం గీతం అని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు









**సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో దేశంలోని అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాల ప్రజలను ఏకం చేయడంలో ముఖ్య పాత్ర పోషించింది వందేమాతరం గీతం అని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. ప్రభుత్వ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వందేమాతర గీతం సామూహిక ఆలాపన కార్యక్రమాన్ని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటిష్ వారు భారతదేశంలోని ప్రజలను కులాలు, మతాలు, ప్రాంతాలవారీగా విభజించి పాలిస్తున్న సమయంలో 150 సంవత్సరాల క్రితం దేశంలోని కవులందరూ ప్రజలను ఏకం చేసే అనేక ప్రయత్నాలు చేశారు. దానిలో భాగంగా బంకించంద్ర చటర్జీ బెంగాలీలో ఆనందమఠ్ గ్రంథంలో వందేమాతరం గీతాన్ని రచించడం జరిగిందని అన్నారు. మనము భూమిని మాతతో పోలుస్తాము కాబట్టి భారత్ దేశాన్ని కూడా మాతగా భావిస్తూ వందేమాతరం గీతాన్ని దేశ ప్రజలను ఐక్యం చేయడానికి రచించారని అన్నారు. వందేమాతర గీతం అనాడు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరినీ ఏకం చేసి ఉత్తరం నుంచి దక్షిణం వరకు, తూర్పు ఉండి పశ్చిమ వరకు దేశాన్ని సమైక్యం చేయడానికి ఎంత దూరం పనిచేసింది, బెంగాల్ విభజన సమయంలో జరిగిన వందేమాతరం ఉద్యమంతో పాటు స్వాతంత్ర ఉద్యమంలోని క్విట్ ఇండియా, దండి యాత్ర తదితర అన్ని ఉద్యమాలలో ఒక ముఖ్య నినాదం గా వందేమాతరం నిలిచిందని అన్నారు. మతాలు, భాషలు, ప్రాంతాలు వేరైనా మనమందరం భారతీయులం అనే భావాన్ని మనందరిలో కలిగిజేస్తూ స్ఫూర్తి నింపిన వందేమాతరం గీత జెస్సిత్యాన్ని, దేశ గౌరవాన్ని కాపాడుతూ దాన్ని రచించిన బంకించంద్ర చటర్జీని స్మరిస్తూ భవిష్యత్తు తరాలు వందేమాతరం గీతం గొప్ప తనాన్ని ఎప్పటికీ స్మరించేలా అందరు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయనైనది.



# కామారెడ్డి జిల్లా ఐ డి ఓ సి లో వందేమాతరం గేయం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** వందేమాతరం 150వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత జాతీయ గీతం "వందేమాతరం" రచయిత బంకిం చంద్ర చటర్జీ ఆ కీర్తి గీతాన్ని రచించిన సందర్భంగా, భారత ప్రభుత్వం ఆ ఘట్టాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో సామూహికంగా వందేమాతరం గేయాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం భాగంగా కామారెడ్డి జిల్లా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐ డి ఓ సి) ప్రాంగణంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మదన్ మోహన్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది అందరితో పాల్గొని వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించారు. ఈ సందర్భంగా అధికారులంతా దేశభక్తి, ఐక్యత, స్ఫూర్తి ప్రతిబింబించేలా ఈ గేయం భారత స్వాతంత్ర్య సమరంలో పోషించిన విశిష్ట పాత్రను స్మరించుకున్నారు.

# చెరాన్ని కేక్ హౌస్ ని ప్రారంభించిన డాక్టర్ చల్లా



**అలమూరు, నవంబర్ 7(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం అలమూరు మెయిన్ రోడ్ లో శుక్రవారం చెరాన్ని కేక్ హౌస్ ని ప్రారంభించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, అలమూరు కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ వంటిపల్లి సతీష్. ఈ కార్యక్రమంలో రామానుజుల శేషగిరిరావు, ఈదల నల్ల బాబు,శిరిగినీడి పట్టాభి, చల్లా వెంకటేశ్వరరావు,నార్లగని వీరబాబు,నార్లని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేడపి గ్రామంలో పొలంబడి కార్యక్రమం



**త్రిపురాంతకం నవంబర్ 7 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం మేడపి గ్రామం లో గ్యాప్ పొలం బడి కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతులని గ్రూపులుగా విభజించి వరి పొలంలో చీడ పీడలు, పురుగులు, తెగుళ్ళ, రైతులచే గుర్తించటం జరిగింది. మెయిన్ గా అగ్గి తెగులు గుర్తించటం గురించి అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లోజోన్ 1లీటర్ నీటిలో 0.5గ్రాము కలిపి పిచికారి చెయ్యాలని, వాతావరణం చల్లగా ఉండటం వలన ఈ అగ్గి తెగులు వస్తుంది కావున రైతులందరు పైన తెలిపిన విధంగా ట్రైసైక్లోజోన్ పిచికారి చేసినట్లు అయితే నివారించవచ్చు అని మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బి. సంగమేశ్వర రెడ్డి తగు సూచనలు సలహాలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, రైతులు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బి. సంగమేశ్వర రెడ్డి మరియు గ్రామ వ్యవసాయ సహాయకుడు పి. లాలు నాయక్ పాల్గొన్నారు.

# రంపచోడవరం మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఎంఈఓ తాతబ్బాయి దొర మృతి





**రంపచోడవరం, నవంబర్ 7 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం మండలం సమీపంలో గురువారం రాత్రి చోటుచేసుకున్న భయానక రోడ్డు ప్రమాదంలో వై.రామవరం మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) తాతబ్బాయి దొర దుర్మరణం చెందారు. వివరాల ప్రకారం, తాతబ్బాయి దొర గారు కారు ద్వారా ప్రయాణిస్తుండగా, రంపచోడవరం మండలం కాకవద గండిలో వాహనం అదుపుతప్పి లోయలోకి పడిపోయింది. కారు చెట్టును ఢీకొని తీవ్రంగా దెబ్బతింది. స్థానికులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే అప్పటికే తాతబ్బాయి దొర అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. తాతబ్బాయి దొర గతంలో ఏజెన్సీ ప్రాంతంలోని పలు మండలాల్లో ప్రధానోపాధ్యాయులుగా, అనంతరం ఎంఈఓగా విధులు నిర్వర్తిస్తూ విద్యా రంగంలో విశేష సేవలు అందించారు. ఆయన మృతి పట్ల విద్యా వర్గాల్లో తీవ్ర విషాదం వ్యక్తమైంది. స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# మేక్ ఇన్ భారత్‌లో మరో మైలురాయి..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** మోదీ ప్రభుత్వ 'మేక్ ఇన్ భారత్' కార్యక్రమం కింద భారత విమానయాన రంగంలో పెద్ద మైలురాయి సాధించింది. హెచ్ఏఎల్ (హిందూ ఎ ఎల్ ) మరియు రష్యా యూఏసీ (యుఏసి) మాస్కోలో ఎస్ జె-100 కమ్యూటర్ ప్యాసింజర్ జెట్‌ను భారత్‌లో సంయుక్తంగా తయారు చేయడానికి అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసుకున్నాయి. ఇప్పటివరకు రక్షణ విమానాలు మాత్రమే తయారు చేసిన భారత్, ఇప్పుడు ప్రయాణికుల జెట్ రంగంలోకి అడుగుపెట్టింది. ఇది 'మేక్ ఇన్ భారత్'కు మరో బూస్టర్, వేల మందికి ఉపాధి కలిగించే దిశగా కీలక అడుగుగా భావిస్తున్నారు.

# కార్యకలాపాలపై పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖ ఈఈ, డిఈ, ఏఈ అందరితో జిల్లా కలెక్టర్ కె హైమావతి సమీక్ష నిర్వహించారు





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ చేపడుతున్న కార్యకలాపాలపై పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖ ఈఈ, డిఈ, ఏఈ అందరితో జిల్లా కలెక్టర్ కె హైమావతి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖ వారి ఆధ్వర్యంలో చేపడుతున్న ఏంఎన్ఆర్ఈజిఎస్ కింద మండలాల వారిగా అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, ఎస్బిఎమ్ మరియు పిఎంజిఎస్ వై కింద చేపడుతున్న వైకుంఠదమాలు, సి సి రోడ్లు, పి ఎచ్ సి, సబ్ సెంటర్, మహిళ సమాఖ్య భవనాలు, మినీ ఫంక్షన్ హాల్, డ్రైనేజీ ఇతర నిర్మాణాలు, 15 వ ఆర్థిక కమిషన్ గ్రాంట్ కింద పిఎచ్ సి, సబ్ సెంటర్ నిర్మాణాల మరియు మేజర్ మైనర్ రిపేర్లు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. మాస్టర్ జెనరేట్ చేసి ఫిజికల్ లోపు అన్ని నిర్మాణం లో గల భవన నిర్మాణాలు పూర్తి చెయ్యాలి. ఆయా భవనాలకు స్థలం కొరత గల మండలాల్లో స్థల అన్వేషణ కొరకు ఆయా మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు. ఆయా స్థాయిలో పనులు పూర్తి కాగానే ఎఫ్ టి ఓ జెనరేట్ చెయ్యాలని తెలిపారు. కాంట్రాక్టర్ లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఎక్కువ కాలం ఉండే విధంగా నిర్మించేలా పర్యవేక్షణ, చేసి సూచనలు చెయ్యాలని ఆదేశించారు. ఈ సమావేశం లో ఈఈ శ్రీనివాస్, డిఈ చిరంజీవులు, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డి డబ్ల్యు ఓ శారద తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "వందే మాతరం" 150వ వార్షికోత్సవ వేడుకలు

## వందే మాతరం గీతం భారతీయుల హృదయాల్లో దేశభక్తి రగిలించిన ఉద్యమ నినాదం..

## భారత జాతి బానిసత్వ విముక్తి ప్రజల చైతన్యానికి స్ఫూర్తిదాయకమైన వందే మాతరం గీతం..

## జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ నేతృత్వంలో సిబ్బందితో వందే మాతరం గీతం ఆలాపన..





**నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉదయం 10:00 గంటలకు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, నేతృత్వంలో "వందే మాతరం" జాతీయ గీతం 150వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లు, ఆఫీసు సిబ్బంది అందరితో కలిసి ఘనంగా నిర్వహించబడ్డాయి.

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ..**

వందే మాతరం గీతం భారతీయుల హృదయాల్లో దేశభక్తిని రగిలించే ఉద్యమ నినాదం అయి, ఈ గీతం స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిందని అన్నారు. భారత మాత పట్ల భక్తి, త్యాగం, దేశాభిమానానికి ఇది ప్రతీక. ఈ వేడుకలు ప్రతి భారతీయునిలో దేశభక్తి, ఐక్యత, జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయి అని అన్నారు. జాతీయ గీతం పట్ల గౌరవభావాన్ని పెంపొందించడంతో, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిర్వర్తించాలన్నారు. తెలిపారు. ఈ వేడుకలో జిల్లా ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది , డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ మాత్రే నమః శ్రీ శ్రీ శ్రీ అంబాభవాని మాత దేవాలయం ఎలికట్ట గ్రామంలో

**రంగారెడ్డి జిల్లా షాద్ నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** ఓం శ్రీ మాత్రే నమః శ్రీ శ్రీ శ్రీ అంబాభవాని మాత దేవాలయం ఎలికట్ట గ్రామంలో ప్రతి శుక్రవారం జరిగే అభిషేకంలో భాగంగా దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాలరాజు ఆధ్వర్యంలో ఎలికట్ట గ్రామ వాస్తవ్యులు మేడిపల్లి యాదయ్య దంపతులు అభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నారం వెంకట్రాంరెడ్డి మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## బొడ్డుగూడెం 20 ట్రాక్టర్ల ఇసుక నిల్వలు సీజ్ మరియు వేలంపాట



**బూర్గంపాడు, నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం బొడ్డుగూడెం గ్రామం లో ఉన్న ఇసుక రీచ్ అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను తహసిల్దార్ సీజ్ చేయడం జరిగింది అలాగే శుక్రవారం సీజ్ చేసిన ఇసుకను వేలం పాట వేయడం జరిగింది. తహసిల్దార్ ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది మరియు బూర్గంపాడు పోలీస్ బృందం బుడ్డగూడెం ఇసుక రీచ్ దగ్గర ట్రంచ్ కొట్టడం జరిగింది. ట్రంచ్ ఎవరైనా పూడిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెడతామని అధికారులు హెచ్చరించారు.అక్రమంగా ఇసుక రవాణ జరుగుతున్న నేపథ్యంలో రెవెన్యూ శాఖ వారు చర్యలలో భాగంగా బొడ్డుగూడెంలో ఇసుకను సీజ్ చేసి తాసిల్దార్ కార్యాలయంలో వేలంపాట నిర్వహించారు.మండలం వ్యాప్తంగా ఎక్కడైనా అక్రమ రవాణా జరిగితే చర్యలు ఉంటాయని హెచ్చరికలు జారీ చేశారు.

## గాంధీ నగర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించిన బూర్గంపాడు పోలీసులు

పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

ఉన్నతాధికారుల ఆదేశాలతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించిన బూర్గంపాడు ఎస్ఐ మేడ ప్రసాద్





**బూర్గంపాడు నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలో గాంధీనగర్ లో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ సెర్చ్ నిర్వహించి ప్రతి ఒక్క షాపుని ఇంటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ టు వీలర్ మరియు త్రి వీలర్ వాహనాల కాగితాలు పరిశీలించి అట్టి కాగితాలు లేని వాహనాలను పోలీస్ స్టేషన్లకు తరలించడం జరుగుతుందని తెలిపిన పోలీసులు.

## యావత్ భారతాన్ని ఏకం చేసిన వందేమాతరం - చంద్రశేఖర్ , జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు )






**నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** యావత్ భారత జాతిని ఏకం చేసి, భారతీయులందరిలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన గీతం "వందేమాతరం" అని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం సంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ , భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం చారిత్రాత్మక ప్రాధాన్యం సంతరించుకుందని, అది భారతీయులందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య సమరానికి ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సామూహిక గీతాలాపన కార్యక్రమం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఎయిడెడ్ మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఒకేసారి నిర్వహించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ గీతాన్ని మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సంగారెడ్డి జిల్లా పరిషత్ లో ఘనంగా నిర్వహించారు.






**నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** జాతీయ గీతాన్ని మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్యఅథిదిగా పాల్గొని , విద్యార్థులతో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి విద్యార్థి ఈ భావనను మనసులో నిలుపుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావాలు మరింత బలపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు ఈ గీతం ద్వారా దేశసేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. కార్యక్రమంలో డీఈఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

## భద్రాచలం పట్టణంలో బెల్ట్ షాపులు ఆరికట్టాలి

– మానవ హక్కులు మరియు అవినీతి నిరోధక సంస్థ రాష్ట్ర వైస్ చైర్మన్ బొబ్బాల సరిత



**భద్రాచలం నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలం భద్రాచలం పట్టణంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుపుతున్నారని గల్లీ కొక బెల్ట్ షాపు ఉందని ఈ బెల్ట్ షాపుల వల్ల ఎన్నో కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పాఠశాలలు దేవాలయాలు ఐటీడీఏ వంటి కార్యాలయాల ప్రాంతాలలో కూడా బెల్ట్ షాపులు నడపటం వల్ల విద్యార్థులు పాఠశాలలకు భయభ్రాంతులకు గురవుతున్నారని అలాగే ఆధ్యాత్మికంగా మనసు ప్రశాంతత కోసం దేవాలయాలకు భక్తులకు చాలా ఇబ్బందికరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ బెల్ట్ షాపులను సమయం సందర్భం లేకుండా రాత్రి 12 గంటల వరకు నడపడంవల్ల బెల్ట్ షాపుల వెంట వెళ్లే ప్రయాణికులు అనేక సమస్యలకు గురవుతున్నారని డెల్టాపు నగరం వల్ల రాత్రి సమయంలో అనేక గొడవలు జరుగుతున్నాయని కాబట్టి జిల్లా అధికారులు ఈ విషయాన్ని గుర్తించి పట్టణంలో ఉన్న ప్రతి బెల్ట్ షాపును అరికట్టాలని ఈ సందర్భంగా సరిత కోరారు.

## సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పారిశుద్ధ్య సమస్యపై కలెక్టర్ ఆగ్రహం







పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి ని సస్పెన్షన్ చేయాలని ఆదేశం.

పదవ తరగతి ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి.

ఎఫ్ ఆర్ ఎస్ ను సక్రమంగా వినియోగించాలి.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పారిశుద్ధ సమస్యపై కలెక్టర్ పి. ప్రావీణ్య, ప్రధానోపాధ్యాయులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంగారెడ్డి బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో శానిటేషన్ సమస్య, ఎఫ్ఆర్ఎస్ సిస్టం సరిగా అమలు చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా పాఠశాలలో మూత్రశాలలు మరుగుదొడ్లను పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉండడం తో పాటు , పాఠశాలలో శానిటేషన్ సమస్య కలెక్టర్ దృష్టికి రావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని సస్పెన్షన్ చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ను ఆదేశించారు . పాఠశాలలో సానిటేషన్ సిబ్బందిని తొలగించి నూతన శానిటేషన్ సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తరగతి గదులను సందర్శించారు . ఎఫ్ఆర్ఎస్ సిస్టం పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణులు అయ్యేలా ఇప్పటి నుండే ఉపాధ్యాయులు, ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుకు ఉపాధ్యాయులు సిబ్బంది కృషి చేయాలని ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

## జాతీయతా భావాన్ని ప్రతి భారతీయుడు అలవర్చుకోవాలి

## ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ అధ్యక్షురాలు మిరియాల శిరీష దేవి











**రంపచోడవరం నియోజకవర్గం, నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో ప్రతి భారతీయుడు దేశభక్తి, జాతీయతా భావాన్ని జీవితంలో నిత్యంగా అలవర్చుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ అధ్యక్షురాలు మిరియాల శిరీష దేవి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో నిర్వహించిన వందేమాతరం గేయాలాపన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థినులు అసెంబ్లీలో "వందేమాతరం" గీతాన్ని ఆలపించారు. సభను ఉద్దేశించి మాట్లాడిన మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ , "1876 సంవత్సరంలో బంకించంద్ర చటోపాధ్యాయ 'ఆనందమఠం' అనే నవలలో 'వందేమాతరం' గేయాన్ని రచించారు. స్వాతంత్ర పోరాట సమయంలో ఈ గేయం దేశవ్యాప్తంగా జాతీయ చైతన్యం రగిలించిన శక్తివంతమైన గీతంగా నిలిచింది. భారతదేశ సమైక్యతకు ఈ గేయం విశేష దోహదం చేసింది," అని వివరించారు. ఆమె మరింతగా మాట్లాడుతూ , "భారత రాజ్యాంగ సభ స్వాతంత్ర్యం అనంతరం ఈ గేయాన్ని జాతీయ గీతంగా ఆమోదించింది. ప్రస్తుతం 'వందేమాతరం' గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారత ప్రభుత్వం దీనిని అధికారికంగా జాతీయ వేడుకగా నిర్వహించడం దేశభక్తి స్ఫూర్తిని మరింత బలపరుస్తుంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కనిగిరి రాంబాబు, సహకార సంఘ అధ్యక్షుడు పాము అర్జున్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు కుంజం సిద్దు, భాజపా మండల అధ్యక్షురాలు పుట్టపల్లి నీలాలమ్మ, భాజపా ప్రతినిధి కుంజం సత్యనారాయణమ్మ, మండల నాయకురాలు శారపు పావని, మండల కార్యదర్శి పిల్లా కుమారి, సూర్య చంద్ర, పెసా అధ్యక్షుడు యాట్ల రమేష్ రెడ్డి, సర్పంచ్ కలుముల అక్కమ్మ, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, యాట్ల ఆదినారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మద్దేటి వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, క్లస్టర్ ఇన్‌ఛార్జి కనిగిరి సుభాష్, కుంజం రమేష్, తహసీల్దారు చి.శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ టి.లక్ష్మణరావు, అదనపు గిరిజన సంక్షేమ అధికారి కృష్ణమోహన్, మండల విద్యా అధికారి టి.మల్లేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు ఆర్.వరలక్ష్మి, వ్యాయామోపాధ్యాయురాలు కె.చినపాప, ఉపాధ్యాయురాలు చి.గౌరమ్మతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గోమంగి పంచాయతీలో గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

ఐటీడీఏ గ్రీవెన్స్ లో వినతి పత్రం

ఏపీ గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి" కూడ రాధాకృష్ణ"




**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా పెదబయలు మండలం లో మారుమూల ప్రాంతమైన హోమంగి పంచాయతీలో వివిధ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఐ టి డి ఏ లో జరిగిన గ్రీవెన్స్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సమైక్య ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ వన్నాడ గ్రామంలో ఎగువ వీధిలో 13 కుటుంబాలు నివసిస్తున్నాయని ఆ గ్రామానికి వెళ్లడానికి సుమారు కిలోమీటర్ కి వెళ్లడానికి అనేక ఇబ్బందులు ఎదురు కొనవలసిన పరిస్థితులు ఎదురవుతున్నాయని తెలిపారు అలాగే గోమంగి నుండి కురుగొండా ఆరు కిలోమీటర్ల రోడ్డు గత 20 సంవత్సరాల నుండి శిథిలావస్థలో దర్శనమిస్తుందని దీంతో రోడ్డు ఉందో లేదో తెలియని స్థితి నెలకొందని అన్నారు. పంగలం నుండి వంకర గ్రామానికి వెళ్లాలంటే రోడ్డు సౌకర్యం లేక రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లి నరకయాతన ప్రజలు పడుతున్నారన్నారు అదేవిధంగా మంగళం ఘాటి నుండి బొడ్డగుట్ట గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదన్నారు దీంతో రెండు కిలోమీటర్ల వరకు ప్రజలు నడవవలసిన దుస్థితి నెలకొందని తెలిపారు మెయిన్ రోడ్డు నుండి కిలోమీటర్ల రోడ్డు సౌకర్యం లేదని తెలిపారు పర్యాటక ప్రాంతమైన మంగళం గ్రామానికి ఆనుకొని ఉన్న అన్నా చెల్లెలు చెరువుకొండ రోడ్డు సౌకర్యం కల్పించి 17 ప్రాంతంగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. గోమంగి మెయిన్ రోడ్డు నుండి రావడికొండ 1:30 కి.మీ రోడ్డు సౌకర్యం లేక ఆ ప్రాంతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు గోమంగి పంచాయతీ లో ఏడు రోడ్డు లేని గ్రామాలు ప్రజలు కష్టాలను తీర్చి రోడ్డు సమస్యలను పరిష్కరించాలని అధికారులకు తెలియజేయడం జరిగిందని రాధాకృష్ణ అన్నారు ఈ కార్యక్రమంలో కోర్రా బొంజు బాబు సన్యాసిరావు కోటి బాబు రాధాకృష్ణ వన్నాడా ఎగువ గ్రామస్తులు పాల్గొన్నారు

## సింహాద్రిపురం లో అయ్యప్ప స్వామి పడిపూజ



**ప్రత్తిపాడు నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామంలో అయ్యప్ప స్వామి పడి పూజ వైభవంగా జరిగింది. చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అయ్యప్ప స్వామి మాలదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేసి భజనలనుపూజలు చేసి భజనలు నిర్వహించారు. కందానానాజీ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారికి పూజలు నిర్వహించారు. వడిశలేరు రాంబాబు స్వామి అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. పిఠాపురం కి చెందిన విజయ స్వామి అయ్యప్ప స్వామికి ఇచ్చిన హారతి భక్తులను స్వాములను ఆకట్టుకుంది. విజయ స్వామిని స్వాములు శాలువా వేసి సత్కరించారు.

## నేడు విద్యుత్ కు అంతరాయం



**యర్రగొండపాలెం నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం 11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో ఆర్డిఎస్ వర్క్ మరియు మరమ్మతులు కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయాం ఉంటుంది.ఎర్రగొండపాలెం మండలంలోని వీరభద్రాపురం, వెంకటాద్రిపాలెం, గంజివారిపల్లి, కొలుకుల సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ మరమ్మతులు కారణంగా ఉదయం 9 గంటల నుండి 3 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుంది. కావున విద్యుత్ వినియెగదారులు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.ఇట్లు విద్యుత్ శాఖ ఎర్రగొండపాలెం.

## వందేమాతర గేయాన్ని నిర్వహించిన నాతవరం బిజెపి మండల అధ్యక్షులు





**సబి కుమారస్వామి**

**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతూరు మండలంలో గల జిల్లేడు పూడి మండల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వందేమాతరం గేయం నీ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరు వందేమాతర గేయం నవంబర్ 7వ తేదీ నుండి అలపించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశించడం జరిగిందని అందులో భాగంగా ఈరోజు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని పాఠశాలల్లో వందేమాతరం గేయాన్ని ప్రత్యేక కార్యక్రమం గా నిర్వహించాలని మన స్వాతంత్రోద్యమాలలో వందేమాతరం ఒక పాటగా కాకుండా ఉద్యమస్ఫూర్తిగా ఒక ఉద్యమ స్ఫూర్తిగా ఒక ఆయుధముగా స్వతంత్రుద్యమ నాయకులకు ఉపయోగపడిందని అల్లూరి సీతారామరాజు చంద్రశేఖర్ ఆజాద్ భగత్ సింగ్ వంటి వీరులు వందేమాతర గేయాన్ని తమ ముఖ్య ఆయుధంగా చేసుకొని స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు వందేమాతర గేయం వినిపించిన బ్రిటిష్ వారు భయంతో కనిపించిపోయే వారిని అటువంటి గొప్ప గేయాన్ని రచించిన బంకిం చంద్ర తతోపా ధ్యాయకు మనం రుణపడి ఉన్నామని విద్యార్థులు స్వతంత్రోద్యమ స్ఫూర్తికి ఆదర్శంగా తీసుకుంటూ స్వతంత్రోద్యమ నాయకుల బాటలో పయనిస్తూ వందేమాతర గేయాన్ని ప్రతిరోజు పాడాలని వాడు కోరారు అలాగే వైబి పట్నం పాఠశాలలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మురళి పిల్లలచే వందేమాతర గేయాన్ని ఆలపించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

అఖండ భూమి

శనివారం 08-11-2025

# బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ లో ప్రాజెక్టుల నిర్మాణాలకు రూ.6600 కోట్ల నిధులు

యం పి. తెన్నేటి కృష్ణ ప్రసాద్





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రాజెక్టు నిర్మాణాల ఏర్పాట్లు కు కేంద్రం ప్రభుత్వం నుండి రూ. 6600 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందని పార్లమెంట్ సభ్యులు మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు శుక్రవారం బాపట్ల మండలం గుడిపూడి గ్రామం నందు రూ.2 కోట్లు నాబార్డు నిధులతో 3 కిమి పంచాయతీ రాజ్ ద్వారా నిర్మాణం చేపట్టే రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తో కలిసి యంపీ పాల్గొన్నారు ఈ సందర్భంగా యం పి మాట్లాడుతూ బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో వివిధ రకాల ప్రాజెక్టుల నిర్మాణాల ఏర్పాటు కు కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 6600 కోట్లు తీసుకొచ్చి రైల్వే యన్ హైవే ఆక్వా ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి సంబంధించి రూ. 95.52 కోట్లతో సూర్యలంక బీచ్ ప్రాంతంలో వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు కేంద్రంలో ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డబుల్ ఇంజన్ సర్కార్ తో దేశం రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లాలో తుఫాను ప్రభావంతో గ్రామీణ ఆర్ అండ్ బి నేషనల్ హైవే రోడ్లు కొంతమేరకు దెబ్బ తినడం జరిగిందని వాటిని కూడా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు బాపట్ల మండలం గుడిపూడి గ్రామం నుండి కర్లపాలెం కు వెళ్లే రోడ్డుకు సంబంధించి రెండు కోట్లు నాబార్డు నిధులతో మూడు కిలో మీటర్లు రోడ్డు నిర్మాణాల పనులు రెండు నెలలు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు ఈ రోడ్డు నిర్మాణం వల్ల ఏత్తూరు గుడిపూడి యట్రావారి పాలెం, కర్లపాలెం గ్రామస్తులకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గాన్ని ప్రగతి పథం లో నడిపించడానికి అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు నాయకత్వంలో బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో యం పి సహకారంతో అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రగతిలో రహదారులు చాలా కీలకమన్నారు బాపట్ల నియోజకవర్గ పరిధిలో రోడ్లు నిర్మాణాలకు సంబంధించి రోడ్లు భవనాల శాఖ మంత్రి గారితో మాట్లాడి రూ 14.75 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందని తెలిపారు రెండు కోట్ల నాబార్డు నిధులతో గుడిపూడి యట్రావారి పాలెంవరకు తారు రోడ్డు నిర్మాణ పనులు రెండు నెలలు పూర్తవుతాయని ఈ రోడ్డు నిర్మాణంతో ఈ ప్రాంత రైతులకు ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలో గ్రామీణ ఆర్ అండ్ బి రోడ్లు కొంతవరకు దెబ్బతినడం జరిగిందని వాటిని కూడా రాబోయే వేసవి లోగా పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు కాంట్రాక్టర్లకు సహకరించాలని అప్పుడే నిర్మాణా పనులు సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు ఎంపీ కృషితో బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పర్యాటక రంగం అభివృద్ధి చేయడానికి 95.52 కోట్లు నిధులు రావడం జరిగిందని తెలిపారు.

# జగ్గంపేట బ్లాక్ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం మహోత్సవం



ముఖ్యఅతిథిలుగా హాజరైన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గోకవరం రోడ్డులోని కాపు సామాజిక భవనంలో జగ్గంపేట బ్లాక్ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు,24 మంది కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి శ్రీనివాస్ చైర్మన్ పైడిపాల సూరిబాబు, 24 మంది కమిటీ సభ్యుల తో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతన చైర్మన్ పైడిపాల సూరిబాబును, 24 మంది కమిటీ సభ్యులను ఎమ్మెల్యేలు నెహ్రూ, సత్యప్రభ, నవీన్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరో విశిష్ట అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట, గండేపల్లి, ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు మండలాలకు సంబంధించి ఆత్మ కమిటీ కి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆత్మ కమిటీ చైర్మన్ సూరిబాబు , సభ్యులు కలిసి రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ ఆత్మ కమిటీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల మాట్లాడుతూ నూతన చైర్మన్ సూరిబాబు ఆత్మ కమిటీని సమద్వంతంగా నిర్వహించగలరని ఆయన గతంలో క్లస్టర్ ఇంచార్జిగా మంచి పనితనం కనబరిచారని ఆ నమ్మకంతో ఈరోజు చైర్మన్ గా నియమించమని అన్నారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ నూతన కమిటీ ఆధ్వర్యంలో ఐదు డిపార్ట్మెంట్ మీ సంస్థకు అనుబంధ సంస్థలు గా పని చేస్తాయని ఆ సంస్థల ద్వారా మీరు రైతులకు అన్ని రకాల ఆధునిక వ్యవసాయ పద్ధతులు, భూసార పరీక్షలు, లాభసాటి వ్యవసాయం కావలసిన అన్ని రకాల యాజమాన్య పద్ధతుల ద్వారా రైతులకు మేలు చేసే విధంగా పనిచేయాలని ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకుని రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండే విధంగా పనిచేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వాన్ని దానికి ఉదాహరణ ముంతా తుఫాన్ భారీ నష్టం నుండి రైతులను, ప్రజలను, కాపాడడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, కొమ్ముల కన్నబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, జీని మణి బాబు, కొత్త కొండబాబు, తోట రవి, పోతుల మోహనరావు, వీరం రెడ్డి కాశి బాబు, పిల్ల చంటిబాబు, కుంచే రాజా, అడబాల భాస్కర్ రావు, జంపన సీతారామచంద్ర వర్మ , అడబాల వెంకటేశ్వరరావు, యాళ్ల జగదీష్ , జ్యోతుల పెద్దబాబు, కందుల చిట్టిబాబు, కత్తిపూడి బాబీ,జగ్గంపేట నియోజకవర్గం, ప్రత్తిపాడు నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు కుటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎం ఎన్ డి కే పాఠశాల లో 150 వసంతాల వందేమాతరం వేడుకలు





**పుల్లల చెరువు నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని ఎం ఎన్ డి కె పాఠశాలలో భారతదేశ స్వాతంత్ర్య పోరాటం లో వందేమాతర గేయం ఎంతో మందిలో ఉద్యమ స్ఫూర్తి ని నింపిందని,బ్రిటీష ముష్కరులను దేశం నుండి వెల్లగొట్టడం లో వందేమాతర గేయం పాత్ర ఎంతో ఉందని కరస్పాండెంట్ వేముల వీరయ్య అన్నారు.వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వందేమాతరం గేయం సామూహిక ఆలాపన కార్యక్రమాలు , ఎం ఎన్ డి కే పాఠశాల నందు వందేమాతరం ఆలాపన కార్యక్రమం జరగగా ఎం ఎన్ డి కే ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి వందేమాతర గేయాన్ని సాహించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ వేముల వీరయ్య మాట్లాడుతూ .150 సంవత్సరాల క్రితం బంకించంద్ర ఛటర్జీ వందేమాతరం గేయం రచించగా ఆ గేయం బ్రిటిష్ వారి నుండి మన దేశం స్వాతంత్ర్య%శీ% పొందడం లో ఇంధనం లా పనిచేసిందని, ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు ఈ గేయం ఆలపిస్తూ, నినాదాలు చేస్తూ బ్రిటిష్ వారిని మన దేశం నుండి తరిమి కొట్టారని,దేశ ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను పెంచి ఉద్యమ స్ఫూర్తిని ఈ గేయం రగిలించిందన్నారు . అలాగే ఒక గేయం దేశ ప్రజల ఆలోచన ధోరణి ని మార్చిందని,150 సంవత్సరాల నుండి ఇప్పటికి దేశ ప్రజలు ఐక్యంగా ఉండడానికి వందేమాతర గేయం దోహదపడుతుందని అన్నారు. విద్యార్థిని,విద్యార్థులు జాతీయ జెండాలు పట్టుకొని వందేమాతరం నినాదాలు ఇస్తూ,సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వేముల వీరయ్య ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ అల్లూరి జిల్లాలో ఏర్పాటు చేయాలి

అరకు మాజీ ఎంపీ గోడ్డేటి మాధవి



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** వైసిపి ప్రభుత్వ హాయములో కొయ్యూరు మండలం డౌనురులో స్థల సేకరణ చేసి ప్రాసెసింగ్ యూనిట్ కోసం శంకుస్థాపన చేస్తే మైదాన ప్రాంతంలో ఏర్పాటుకు సన్నాహాలు చేయడం కూటమి ప్రభుత్వానికి తగదని అరకు మాజీ ఎంపీ గోడ్డేటి మాధవి అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో మాజీ ఎంపీ మాధవి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఎక్కడ ఈ ప్రాసెసింగ్ యూనిట్ పెట్టిన గిరిజన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆలోచనతో అప్పటి వైసిపి ప్రభుత్వం కొయ్యూరు మండలంలో ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు గిరిజనులు పండించే పంటపై వచ్చే ఆదాయం గిరిజనులకే ఉపయోగపడాలని ప్రాసెసింగ్ సెంటర్ ను డౌనురులో ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వివిధ కారణాల పేరుతో నర్సీపట్నం నియోజవర్గం మాకవరపాలెంలో ప్రాజెక్ట్ యూనిట్ పెట్టి డౌనురులో మాత్రంగోడౌన్ క్రింద మాత్రమే వాడుకుంటామని అధికారులు ప్రకటించడం జరిగిందన్నారు. గొడవనుగా వాడుకుంటే ఎవరికి కనీసం ఉపాధి ఉండదని అదే ప్రాసెసింగ్ యూనిట్ వల్ల కొన్ని కుటుంబాలు కు ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని గిరిజనులు పండించిన పంట వారికి ఉపయోగపడేలా ఉండాలని దీనిపై మరోసారి చర్చించి గిరిజన ప్రాంతాల్లో కొయ్యూరు మండలంలో దిగువున్న గ్రామాల్లో ఏదో ఒక ప్రదేశంలో ప్రోసెసింగ్ యూనిట్ పెట్టాలని ఆమె అభిప్రాయపడ్డారు. అవసరమైతే ఈ విషయమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి లేఖ రాస్తామని ఆమె స్పష్టం చేశారు.

# స్వతంత్ర ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన గీతం వందేమాతరం... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

150 సంవత్సరాల వందేమాతర గీతం వేడుకలలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** భారత మాతను స్తుతిస్తూ ఆలపించే వందేమాతర గీతాన్ని రచించి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం జగ్గంపేట కాపు సామాజిక భవనంలో వందేమాతరం గీత వందేమాతరం 150 సంవత్సరాలు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై వందేమాతరం గీతం రచయిత బకిం చంద్ర ఛటర్జీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల విద్యార్థులు వందేమాతర గీతాలపనతో సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తికి వందేమాతర గీతం నిలిచిందని 150 సంవత్సరాలుగా భారతమాతకు వందేమాతరం ఒక నీరాజనం గా నిలుస్తూ వస్తుందని భారత జాతి ఉన్నంతవరకు వందేమాతరం గీతం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, భూపాలపట్నం ప్రసాద్, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పైడిపాల సూరిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, సర్వసిద్ధి లక్ష్మణరావు, పాండ్రంగి రాంబాబు, కోట సత్యవతి, నకిరేడ్డి సూర్యవతి, శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల డైరెక్టర్ తుమ్మల శ్వేత ,విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనాలను తనిఖీ చేసిన ఆలమూరు ఎస్సై జి.నరేష్





**ఆలమూరు, నవంబర్ 7(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్లో వాహనాలను స్థానిక ఆలమూరు ఎస్సై జి.నరేష్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సరైన పత్రాలు లేని వాహనాలను, నెంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డుపై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని ఎస్సై అన్నారు. చట్టాలు కఠినతరంగా ఉన్నాయని అన్నారు. స్కూలు,కాలేజీలు వదిలినపుడు విద్యార్థులపై ఆకతాయిలు ఎవరైనా చెడుగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.అలాగే వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సులు, సీ బుక్, పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలని ఎస్సై నరేష్ తెలియజేశారు.

# ఘనంగా 150 సంవత్సరాల వందేమాతర గీత ఆవిర్భావ వేడుకలు






**శ్రీశైలం నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంటస్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వందేమాతర గీతం ఆవిర్భవించి 150 సంవత్సరములు అయిన సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్ ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ . రాజన్న అధ్యక్షత వహించి వారు మాట్లాడుతూ వందేమాతర గీతమును బకింగ్ చంద్ర చటర్జీ రచించారని ఈ గీతము మన దేశభక్తిని,మాతృభూమిపై ప్రేమను, త్యాగము మరియు ఐక్యతను ప్రతిబింబిస్తుందని తెలియజేశారు. ఆధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు కలిసి వందేమాతర గేయ అభ్యాసనచేశారు.ఈ కార్యక్రమంలో టి ఇందిరా ప్రియదర్శిని, వై కిరణ్ కుమార్, యకె.షాహిదా బి,మీనాక్షి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డుకి ఇరువైపులా జంగిల్స్ ను తొలగిస్తున్న నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల ప్రధాన రహదారి ఇరువైపులా విపరీతంగా పెరిగి రోడ్డుకు అడ్డంగా ఉన్న తుప్పలను శుక్రవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నాతవరం మండలం ఎస్సై బై తారకేశ్వరావు తమ సిబ్బందితో కలిసి నాతవరం నుండి తాండవ జంక్షన్ వరకు మరియు మొలగపూడి నుండి గన్నవరం వరకు జంగిల్స్ జెసిబి తో తొలగించడం జరిగింది గతంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో నివారణ చర్యలుగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు ఇటువంటి ముందస్తు గా చేసి మండలంలో ప్రమాదాలు జరగకుండా జంగిల్స్ తొలగించిన పోలీస్ సిబ్బందికి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# నిరుపేద గిరిజనులకు మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ



**కర్లపాలెం నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** కర్లపాలెం చేయూత ఆలపాటి సేవలు అభినందనీయమని కర్లపాలెం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు తూనుగుంట్ల వెంకట సుబ్బారావు అన్నారు శుక్రవారం స్థానిక కొత్త నందాయపాలెం లో గిరిజన కాలనీలో ఉన్న 20 మంది గిరిజన కుటుంబాలకు ఆలపాటి వెంకటరమణ జన్మదిన సందర్భంగా ఆహార పదార్థాలు నిత్యవసర సరుకులను అందించారు ఈ సందర్భంగా ఇన కొల్లు పోలీస్ రావు మాట్లాడుతూ గిరిజన అభివృద్ధికి అందరు కృషి చేయాలని అన్నారు పది తరాల పేదరికం విద్య పోగొడుతుంది అందరూ పిల్లలను జాగ్రత్తగా చదివించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆలపాటి వెంకటరమణ, అధ్యక్షులు తూనుగుంట్ల వెంకట సుబ్బారావు ఉపాధ్యక్షులు బేతాళము నాగరాజు కార్యదర్శి మందపాటి పరమానంద కుమార్ కోశాధికారి లలిత బాబు డైరెక్టర్ పోలీసు రావు కూ నం మోహిని లక్ష్మి సందీప్ ఎం కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# ఆలమూరు జనార్ధన స్వామివారి ఆలయంలో వ్రతాలు, ప్రత్యేక పూజలు






**ఆలమూరు, నవంబర్ 7(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరులో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత నవ జనార్ధన స్వామివారి ఆలయంలో శుక్రవారం కార్తీకమాసం సందర్భంగా భక్తుల సహాయ సహకారాలతో వ్రతాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలమూరుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వెత్సా జవహర్ లాల్ నెహ్రూ నాగలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రమ సత్యనారాయణ స్వామి వ్రతం, సహస్ర కమల వర్తి వ్రతము, తులసీదాత్ర లక్ష్మి నారాయణ పూజలు ఆలయ అర్చకులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు, అంగర భగవాన్ ఆచార్యులు తో పాటు పలువురు పండితులు ఈ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించగా భక్తులు నూలి చిరంజీవి రమ, కటకం కార్తీక్ సింధూరి, వెత్సా సుధాకర్ దివ్య, ఎల్ సుమన్ స్వరూప, ఎస్ ప్రవీణ్ బిందు దంపతులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలను తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## వెలుగొండ ప్రాజెక్టు కెనాల్ ను పరిశీలించిన నిమ్మల రామానాయుడు,నారాయణరెడ్డి,ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలోని శుక్రవారం దోర్నాలలోని కొత్తూరు వద్ద గల వెలుగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ లను పరిశీలించిన రాష్ట్ర జల వనరులు శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు , మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి , యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మరియు టిడిపి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాన్ఫరెన్స్ హల్ జిల్లాలో ఓటర్ సర్వే కొరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కె హైమావతి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి సమావేశం నిర్వహించారు.





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ జిల్లాలో ఓటర్ సర్వే కొరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కె హైమావతి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి సమావేశం నిర్వహించారు.

**ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....**

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఎలెక్టోరల్ రూపొందించడం కోసం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ లతో సమావేశం నిర్వహించామని తెలిపారు. ఈసిఐ మార్గదర్శకాల ప్రకారం ప్రజాస్వామ్యం లో ఓటర్ లిస్ట్ అత్యంత పారదర్శకంగా తయారుచేయడానికి నియోజకవర్గం వారిగా ఒక్కో రాజకీయ పార్టీ నుండి బిఎల్ఏస్ ను అపాయింట్ చెయ్యాలని పార్టీ ప్రతినిధులకు సూచించారు. పోలింగ్ స్టేషన్ వారిగా ఇంటింటి సర్వే నిర్వహించి కొత్త ఓటర్లు, షిఫ్టెడ్ ఓటర్లు, డెత్ ఓటర్ల లిస్ట్ లను ప్రభుత్వ బి ఎల్ ఓ, రాజకీయ పార్టీల బిఎల్ఎస్ లు కలిసి ఓటర్ లిస్ట్ తయారు చేసి సంబంధిత ఏఈఆర్ఓ లేదా ఈఆర్ఓకీ అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, ఏంఐఎం, సిపిఎం, వైఎస్ఆర్ సీపీ, వివిధ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమస్యలను ఎదుర్కొన్న శక్తి మెడిటేషన్ ద్వారా వస్తుంది.డాక్టర్ సచిన్ పరాబ్.

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని మల్కాపూర్ రాజంపేట బ్రహ్మకుమారి సంస్థలో గురువారం రాత్రి విలువల విద్యపై ఉపాధ్యాయులకు, డాక్టర్లకు, సంఘ సేవకులకు ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. సమస్యలను ఎదుర్కొన్న శక్తి మెడిటేషన్ ద్వారా లభిస్తుందని రాజస్థాన్ మౌంట్ అబూ బ్రహ్మకుమారి సంస్థకు చెందిన డాక్టర్ మరియు సైకాలజిస్ట్ సచిన్ పరాబ్ అన్నారు. దీర్ఘకాలిక వ్యాధులను మందులు లేకుండా కౌన్సిలింగ్ ద్వారా నిర్మూలించ వచ్చునని ఆయన తెలిపారు. ఇగో నుండి దుఃఖము వస్తుందని సుఖంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు ఈగో ను వదులుకొని వదులుకోవాలని ఆయన తెలిపారు. రాబోయే కాలంలో అనేక కొత్త వ్యాధులు అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉందని మెడిటేషన్ శక్తి పెంచుకొని వాటిని ఎదుర్కొనేందుకు సాధన చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి బ్రహ్మకుమారి సంస్థ నిర్వాహకురాలు అన్నపూర్ణ, జగదీష్, రాజవర్ధన్, రాధిక, సంతోష్, విశ్రాంత మండల విద్యాధికారి మరియు అడ్వకేట్ డి.అంజయ్య పాల్గొన్నారు. . డి.అంజయ్య విశ్రాంతి మండల విద్యాధికారి.

## జాతీయ స్కౌట్స్ గైడ్స్ ఫౌండేషన్ డే సందర్భంగా మెదక్ పట్టణంలో భారత్ స్కౌట్స్ గైడ్స్ మెదక్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

జాతీయ స్కౌట్స్ %డ% గైడ్స్ ఫౌండేషన్ డే సందర్భంగా మెదక్ పట్టణంలో భారత్ స్కౌట్స్%డ% గైడ్స్ మెదక్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు.






**నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ గారు మెదక్ జిల్లా %ఇజూ% రాధాకిషన్ %వీజీ% బీసీ గురుకులాల మెదక్ జిల్లా %=జూ జీ%.రాజేశం %ఇూ% రాజిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ మెదక్ పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి రాందాస్ చౌరస్తా వరకు జరిగింది. తర్వాత మహాత్మా జ్యోతిభాపూలే బీసీ గురుకుల పాఠశాలలో స్కౌట్స్ %డ% గైడ్స్ విద్యార్థులకు క్యాంపింగ్ టెస్ట్ జరుపగా విద్యార్థులు వేసిన గూడారాలను పరిశీలించి స్కౌట్స్ గైడ్స్ శిక్షణలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ మహేందర్ సర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో డిస్టిక్ట్ రేంజర్స్ కమిషనర్ శ్రీజన డిస్టిక్ట్ జనరల్ సెక్రటరీ ఇప్ప రాజేందర్ డిస్టిక్ట్ %ఎశీష% లు తలారి నాగరాజు బట్టి జ్యోత్స %ఇజ% కుల్ల మహిపాల్ ,స్కౌట్స్ మాస్టర్స్ గైడ్ మాస్టర్స్,లైబ్రేరియన్ బుర్ర సంతోష్ ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చండూరు పంచాయతీ కార్యదర్శుల యూనియన్ నూతన ఎన్నిక..!!

**చండూరు నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండలం పంచాయతీ కార్యదర్శుల యూనియన్ చండూరు ఎంపీడీవో బి యాదగిరి, అధ్యక్షతన జిల్లా పంచాయతీ కార్యదర్శిల డిస్టిక్ ఫోరం అసోసియేట్ అధ్యక్షులు షఫీ, సమక్షంలో చండూరు మండల పంచాయతీ కార్యదర్శిల యూనియన్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కస్తాల కార్యదర్శి సందీప్, ఉపాధ్యక్షులుగా అశోక్ రెడ్డి, ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కోటి, కోశాధికారిగా సంధ్య, ఈసీ సభ్యులుగా రాజు, నర్మదలను, నియమించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, టిఎన్జీవో అసోసియేటెడ్ షఫీ, తదితరులు పాల్గొన్నారు...

## పెండింగ్ ఫీజు బకాయిలు వచ్చేవరకు ఉద్యమిస్తాం

విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఐక్య విద్యార్థి సంఘాల కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయాలను విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్షలాదిమంది విద్యార్థులకు సంబంధించిన ఫీజుబకాయలు చెల్లించకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులకు యాజమాన్యాలు విద్యార్థులు గురవుతున్నారని, రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా కళాశాల యాజమాన్యాలు బంద్ ను నిర్వహిస్తున్నాయని అన్నారు.,నేటితో నాలుగో రోజుకు చేరుకోవడం జరిగిందని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్ లో ఉన్న పూర్తి బకాయాలను చెల్లించి న్యాయం చేయాలని అన్నారు. పెండింగ్ ఫీజు బకాయలు వచ్చేవరకు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరంతర ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వము విద్యారంగా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం కావడం జరిగిందని అన్నారు.

# విద్యార్థులను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

# స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ లు విద్యార్థుల హక్కు






**నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అందోల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అంబేద్కర్ విగ్రహం నుండి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద 880 మంది విద్యార్థులతోని పెద్ద ఎత్తున ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వమే విద్యార్థులపై నిర్లక్ష్య వైఖరి చూపిస్తుందని మహేష్ తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ విద్యార్థుల పైన ఎందుకు లేదని వారు అన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మీ పిల్లలకు ఉన్నతమైన చదువులను అందిస్తానని హామీలు ఇస్తూ ,ప్రస్తుతం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్లు ఎందుకు ఇవ్వడంలేదని అన్నారు. అధికారంలోకి రావడం కోసం మాయమాటలు చెబుతున్నారు. ఉప ఎన్నిక పైన ఉన్న శ్రద్ధ ఈ రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల పైన ఎందుకు లేదు,స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్లు పైన ఆధారపడి చదివె విద్యార్థులు పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడడం లేదా ? కళాశాలలకు విద్యార్థులు వెళ్లి సర్టిఫికెట్లు ఇవ్వమని అడిగితే రియంబర్స్మెంట్ మీరే కట్టాలని వేధిస్తున్న పరిస్థితి యాజమాన్యాలు వ్యవహరిస్తున్నారు.దీని ద్వారా విద్యార్థుల భవిష్యత్తు రోడ్ల పైన పడుతున్న పరిస్థితి. విద్యార్థులు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడం ద్వారానే రోడ్ల మీదికి వచ్చి అనేక ఆందోళనలో పోరాటాలు చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అణచివేసే కుట్ర పన్నుతుంది తప్ప విద్యార్థుల సమస్యని పరిష్కరించడంలో ఏమాత్రం కూడా ముందుకు పోవడం లేదని వారు ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పునే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారసత్వంగా ముందుకు తీసుకు వెళ్తూ విద్యార్థుల జీవితాలను చిక్కుల్లో పెట్టే ప్రయత్నం చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. లిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన చేస్తూ ఉంటే , విద్యార్థులు,ప్రజలు సంపూర్ణంగా మాకు మద్దతు తెలియజేస్తూ మీ పోరాటాల్లో మేము కూడా భాగస్వామ్యం అవుతామని విద్యార్థులకు నాయకులకు ధైర్యం చెబుతూ పోరాటాలను కొనసాగించాలన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థులకు రావాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా మంత్రిగా దామోదర్ రాజనర్సింహ గారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి మంత్రి గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జిల్లాలో ఎంతో మంది విద్యార్థులు వారి చదువులకు దూరం అవుతున్న సంగతి వారికి ప్రత్యక్షంగా తెలుసు దీన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకు వెళ్లే విధంగా మంత్రులు పనిచేయాలని ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు దీనిపైన నిర్ణయం తీసుకొని విద్యార్థులకు రావాల్సిన బకాయిలను విడుదల చేసే విధంగా వారు. పని చేయాలని ఆకాంక్షించారు. లేనియెడల 10వ తేదీ రోజున సచివాలయం ను పెద్ద ఎత్తున ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అందోల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నాని, నిఖిల్ శంకర్,ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు,శ్రీనివాస్ , నర్సింహులు, రాజు,రాకేష్, సందేశ్, నాయకురాలు, మమత , కవిత, అనిత, మల్లేశ్వరీ, అఖిల్, నవనీత, తదితరులు పాల్గొన్నారు...

## తహసిల్దార్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన...!!



**చండూరు నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** వందేమాతరం గీతం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చండూరు తహసిల్దార్ కార్యాలయంలో వందేమాతర గీతాలాపన జరిగింది. కార్యాలయంలో అధికారులు సిబ్బంది కలిసి వందేమాతర గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ తహసిల్దార్ చంద్రశేఖర్, బంకిం చంద్ర చట్టర్జి స్ఫూర్తిని వివరించారు. దేశభక్తిని చాటుతూ జరిగిన కార్యక్రమంలో మురళి కృష్ణ, ప్రసన్న,శ్రీజన్,పాల్గొన్నారు అదేవిధంగా చండూరు మున్సిపల్ ఆఫీస్ లో ఎల్ మల్లేశం ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో,ఆర్డిఓ ఆఫీసులో, తదిత ప్రభుత్వ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు...

## వందేమాతరం వేడుకలు ఘనంగా నిర్వహించారు

కే.జీ.బీ.వీ. ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి







**పుల్లల చెరువు నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండలంలో స్థానిక కేజీబీవీ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వందేమాతరం గీతాన్ని పాడుతూ జేజేలు పలికారు నిస్వతంత్ర ఉద్యమాల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన వందేమాతరం గీతం 150 ఏళు పూర్తి చేసుకోవడం ఆనందనీయమని పుల్లలచెరువు ఎం,పీ,డీ,వో, మండల విద్యాశాఖ అధికారి ఇందిరా ప్రసాద్ కే,జీ,బీ,వీ కస్తూర్బా గాంధీ విద్యాలయ ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాణి ప్రధానో ఉపాధ్యాయులు అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం పుల్లల చెరువు మండలంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం వందేమాతరం గీతాన్ని విద్యార్థులు ఆలపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి ప్రసంగిస్తూ వందేమాతరం గీతాన్ని నేర్చుకొని పాడుదాం దేశభక్తిని గర్వంగా చాటుదాం అని పిల్లలకు పిలుపునిచ్చారు. బకించంద్ర చటర్జీ 1875 నవంబర్ 7న రచించారని తెలిపారు ఈ గేయం ఆనందమఠం అనే నాటకంలో పాడిన గేయం జాతీయ గేయంగా నిర్ణయించబడిందని వారు విద్యార్థులకు తెలియజేశారు. దేశ స్వతంత్రంలో వందేమాతరం గీతం ఉద్యమకారుల్లో ఎంతో ప్రేరణ గా నిలిచిందని అభివర్ణించారు ఈ కార్యక్రమంలో మండల ఎం,పీ,డీ,వో విద్యాశాఖ అధికారి ఇందిరా ప్రసాద్ ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి పాఠశాలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి...!!



**హైదరాబాద్ నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు హైదరాబాదులోని హైటెక్స్ లో హాల్ నెంబర్ 4 లో జరిగిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమారుడు కుంభం శ్రీరాంరెడ్డి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, అదేవిధంగా పలు వివాహ మహోత్సవాలలో మరియు సేవా కార్యక్రమాలు పాల్గొన్నారు...

# మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిరసిస్తూ 11న ర్యాలీ

-ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్న చంద్రబాబు

-నగరంలో మితిమీరిన బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు

-అరికడతామని ప్రగల్బాలు పలికిన ఉత్తర కుమారుడు ఏమయ్యాడు

-ఇలాంటి ఘటనలకు 24గంటలూ మద్యం అమ్మకమే కారణం

-వీళ్లు చెప్పేదొకటి .. చేసేదొకటి

-నగర టీడీపీ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ వాయిస్ లపై దర్యాప్తు చేసి నిగ్గు తేల్చాలి

-ఏఐ అనే సాకు చూపించి చేతులు దులిపేస్తే కుదరదు

-ఏఐ అని ప్రభుత్వ సంస్థలతో చెప్పిస్తే, అప్పుడు చెబుతా

-ప్రజల తరుపున పోరాటంచేసి నిజం నిగ్గు తేలుస్తాం

-45,46వార్డుల రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్






**రాజమహేంద్రవరం, నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తేవడం ద్వారా ఈనెల 11వ తేదీనపెద్దఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ చెప్పారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ, బాబు షూరిటీ మోసాలపై 45,46 వార్డులకు రచ్చబండ కార్యక్రమం స్థానిక స్వారీ సెంటర్, శివాలయం దగ్గర శు క్రవారం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగ మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ను అడ్డుకోడానికి జగనన్న పిలుపు మేరకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు 45,46వార్డులకు సంబంధించి రచ్చబండ కార్యక్రమాన్ని ఇక్కడున్న నాయకులు ముఖ్యంగా మురళి అతని మిత్ర బృందం కష్టపడి ఏర్పాటు చేశారని అభినందించారు. భరత్ చెప్పారు. ఇక నగరంలో బ్లేడ్ బాచ్ ఆగడాలు మితిమీరిపోయా యని ఆయన విమర్శించారు. నిన్నటికి నిన్న రామకృష్ణ థియేటర్ ఎదురుగ బ్రాందీ షాపు ప్రాంతంలో ఒక చిన్న కుర్రాడిని బ్లేడ్ బ్యాచ్ వాళ్ళు అడ్డగించి, రూ 100 ఇమ్మని అడిగితె ఇవ్వలేదని తలపై గాయం చేసారని, ఇదేమిటని అతడి తండ్రి ప్రశ్నిస్తే అతడిపై కూడా కత్తులతో బ్లేడ్ లతో దాడికి తెగబడ్డారని భరత్ పేర్కొన్నారు. చివరకు ఆసుపత్రికి తీసుకెళ్లినా అక్కడ వైద్యం చేయకుండా , విషయం రట్టు కాకుండా ఇంటికి వెళ్ళిపోమంటే, తమ పార్టీ కార్యకర్త మళ్ళీ తీసుకెళితే సరిగ్గా వైద్యం కూడా చేయలేదని తెలిసిందని ఆయన అన్నారు. మరి బ్లేడ్ బ్యాచ్ ని అరికడతామని ప్రగల్భాలు పలికిన ఉత్తర కుమారుడు ఏమైపోయాడని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలకు కారణం 24గంటలూ మద్యం అమ్మకాలు యథేచ్ఛగా సాగించడమేనని భరత్ అన్నారు. ప్రతి షాపు దగ్గర బెల్ట్ షాపులు పెట్టి అమ్మిస్తున్నారని ఆరోపించారు. ఇలా మద్యం అమ్మకాలు సాగిస్తూ, తాగిస్తుంటే, క్రైం రేటు పెరుగుతుందన్న జ్ఞానం లేదా అని ఆయన ప్రశ్నించారు. చెప్పే మాటలకూ చేసే పనులకు పొంతన లేకుండా పోయిందన్నారు. దానికి తోడు ఎమ్మెల్యే బంధువైఎన్ మాజీ కార్పొరేటర్ వాయిస్ కూడా వైరల్ అయిందన్నారు. దీనిపై దర్యాప్తు చేసి నిగ్గు తేల్చాలని భరత్ డిమాండ్ చేసారు. మీ దర్యాప్తు సంస్థల ద్వారా అది ఒరిజినలా డూప్లికేటా అనేది తేల్చండి, ఒకవేళ డూప్లికేట్ అని సర్టిఫికెట్ ఇప్పించండి, అప్పుడు నా తడాఖా ఏమిటో చూపిస్తా, అంతేకాని అది ఏ ఐ అని అభాండాలు వేయడం కాదు అని ఆయన అన్నారు. ప్రజలకు కల్లబొల్లి కబుర్లు, మాయమాటలు చెప్పేసి పబ్బం గడిపేద్దామంటే కుదరదని భరత్ అన్నారు. నగర టిడిపి అధ్యక్షుడు, ఆతర్వాత మాజీ కార్పొరేటర్ మాటల్లో షాపునకు ఒక లక్షా 40వేలు ఎమ్మెల్యేకి ఇవ్వాలని, డిపార్ట్ మెంట్ కి, ఇంకా ఇతరులకు ఇవ్వాలని ఆ వాయిస్ ల్లో ఉందని ఆయన ప్రస్తావించారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసారా, పార్టీకి ప్రభుత్వానికి సంబంధం లేదని చెప్పారా, ఇవేమీ చేయకుండా ఏ ఐ అంటూ చేతులు దులిపేసుకుంటే కుదరదని భరత్ అన్నారు. మీడియా కూడా దీనిపై ప్రశ్నిస్తే నిజా నిజాలు బయటకు వస్తాయన్నారు. తమ పార్టీ ప్రజల పక్షాన పోరాడి, అన్నీ బయటకు తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా ముద్ర హైస్కూల్లో వందేమాతరం ఆలాపన కార్యక్రమం







**పుల్లల చెరువు నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని ముద్ర హైస్కూల్లో వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్కూల్ సెక్రటరీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో వందేమాతరం ఆలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సాయికుమార్ రెడ్డి పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి సంయుక్తంగా జాతీయ గేయం వందేమాతరం గేయాలాపన చేశారు.ఈ సందర్భంగా సాయికుమార్ రెడ్డి మాట్లాడుతూ వందేమాతరం గేయం అనేకమందిలో స్వాతంత్రోద్యమ ఆకాంక్షను,దేశభక్తిని నింపిందన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలిచేందుకు దేశభక్తుల చరిత్రను,జాతీయ సూక్తులను తెలుసుకోవాలని సూచించారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వందేమాతరం గీతాన్ని జాతీయగేయం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించామన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సాయికుమార్ రెడ్డి,సెక్రటరీ నాగార్జున రెడ్డి ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు సున్నిపెంట స్టోర్ వెనుక భాగంలో ఇరిగేషన్ శాఖ రెండుకోటర్స్ నేలమట్టం కోటి రూపాయలకు బేరం



**శ్రీశైలం నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం ప్రాజెక్టు సున్నిపెంటలో స్టోరువెనుక భాగంలో సాహసం ఇరిగేషన్ శాఖ కోటర్స్ నేలమట్టం .కోటి రూపాయలకు బేరం పెట్టాడనిఆవ్యక్తిపై ప్రజలుగగ్గోలు పెడుతున్నారుఇతనికిఒకన్యాయంవేరే వ్యక్తులకుఅయితేఒక న్యాయమాఇతను ఇరిగేషన్ కు సంబంధించిన ఒకటేసారి రెండు కోటర్స్ నేలమట్టం చేసి ఆ ఇరిగేషన్ శాఖకు సంబంధించిన రెండు కోటర్ల కలప ఏమైంది సదరు అధికారులు ఇతన్ని ప్రశ్నించాలి. ఈ వ్యక్తి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు ఈ వ్యక్తిపై ఇరిగేషనుశాఖ,మరియు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మార్వో,అన్నిడిపార్ట్మెంట్లకుచెందినవారు ఇతనిపై తగిన చర్యలు చేపట్టి వెంటనే డిపార్ట్మెంట్ ఆ క్వార్టర్లు ఉన్న స్థలాన్ని స్వాధీనం చేసుకొని డిపార్ట్మెంట్ గా మేమున్నాము అని ప్రజలకు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని స్థానిక ప్రజలు కోరారు...

# బంకిం చంద్రచటర్జీ వందేమాతర గీతం రచించి నేటికి 150 యేండ్లు..

**యానం నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** బంకిం చంద్రచటర్జీ వందేమాతర గీతం రచించి నేటికీ 150 యేండ్లు పూర్తిఅయిన సందర్భంగా యానం కె-జంక్షన్ లో జాతీయ గీతాన్ని ఆలపించిన పలువురు బి.జె.పి నాయకులు ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలు,ఈ సందర్భంగా బి.జె.పి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ఇంటెలెక్చువల్ సభ్యుడు దంగుడు బియ్యం సత్యనారాయణ, ఆర్.ఎస్.ఎస్ కార్యకర్త రామారావు లు ఈ సందర్భంగా మాట్లాడుతూ వందేమాతరం సుజలాం సుఫలాం మలయజ శీతలాం సస్యశ్యామలాం మాతరం వందేమాతరం శుభ్రజోత్స్న పులకిత యామినీం పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం సుహాసినీం సుమధుర భాషిణీం సుఖదాం వరదాం మాతరం వందేమాతరం వందేమాతరం.... అంటే దీని అర్థం భారతమాతకు వందనము,తియ్యని నీటితో కమ్మని పండ్లతో చల్లని గాలులతో పచ్చని పైరులతో విలసిల్లే భారతమాతకు వందనం.రాత్రులు తెల్లని వెన్నెలతో పులకిస్తూ విరబూసిన చెట్లతో శోభిస్తూ, స్వచ్ఛమైన నవ్వులతో, మధురమైన మాటలతో మీకు సుఖాలు కలిగిస్తూ వరాలిచ్చే భారతమాతకు వందనం..వందేమాతరం దేశభక్తి నినాదంగా మారిన అమరగీతం, ఈ భారతదేశంలో ప్రతీ భారతీయుని రక్తంలో దేశభక్తి జ్వాల రగిలించగలిగిన గీతం ఒకటి ఉంటే అది వందేమాతరం అని ఈగీతం పుట్టుకకే ఈ రోజు 150 సంవత్సరాలు పూర్తవుతున్నాయని ఈరోజు ఉదయం 2025 నవంబరు 7 దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి పిలుపు మేరకు ఉదయం 10 గంటలకు సామూహికంగా వందేమాతరం గీతం ఆలపన జరిగినదని బంకిమ్ చంద్ర చటర్జీ జాతీయ చైతన్యానికి మార్గదర్శి వందేమాతరం గీతం రచయిత బంకిమ్ చంద్రచటర్జీ యని, ఈయన బెంగాల్‌కు చెందిన మహానుభావుడు, సాహితీవేత్త,పరమ దేశభక్తుడని 1870ల కాలంలో బ్రిటిష్ సామ్రాజ్యం భారతదేశాన్ని



పూర్తిగా బంధించి ప్రజల్లో నిస్పృహ వ్యాపించిన సమయంలో బంకిం చంద్రచటర్జీ రాసిన ఈ గీతం ప్రజలలో జాతీయ చైతన్యం రగిలించిందని అప్పుడు పత్రికలు,- సభలు-సాహిత్య వేదికలన్నీ బంకిమ్ రచనలతో మేల్కొన్నాయని ఆయన బెంగాలీ నవల ఆనందమఠ్ లో ఈ గీతం భాగంగా మొదటిసారి ప్రచురించబడిందని ఆనవలలో భారతమాతను దేవీ రూపంలో ఆరాధిస్తూ వందేమాతరం అనే నినాదాన్ని సంస్కృత బెంగాలీ మిశ్రమ భాషలో రాశారని, స్వాతంత్ర్య సమర యోధుల ప్రేరణగా వందేమాతరం గీతం దేశవ్యాప్తంగా ఒక నినాదంగా ఒక శక్తిగా మారిందని, బిపిన్ చంద్రపాల్, అరవిందో ఘోష్, లాలా లజపతిరాయ్,బాల గంగాధర్ తిలక్ వంటి నాయకులు దీనిని స్వాతంత్ర్య యాత్రల్లో నినాదంగా ఉపయోగించారని విప్లవకారులు జైల్లోకి వెళ్తూ వందేమాతరం అంటూ నినదించేవారని, 1905 బెంగాల్ విభజన ఉద్యమం నుండి 1947 స్వాతంత్ర్యం దాకా ఈ గీతం భారతజాతి రక్తసంచారంలో కలిసిపోయిందని, సామూహిక సభల్లో ప్రజలు ఈగీతం పాడినప్పుడు ఆ వాక్యాలు ఒక శక్తిని ప్రసాదించేవని, నీరు నిండిన నేల పంటలతో పచ్చగా మెరిసే తల్లి భారతమా నీచల్లని గాలి నీ చందమామ రాత్రులు నీదయ నీఆశీర్వాదం నీ మాతృమూర్తి రూపం నీకు వందనం వందేమాతరం... వందేమాతరం గీతం జాతీయ గీతంగా గుర్తింపు1947లో స్వాతంత్ర్యం అనంతరం రాజ్యాంగ సభలో జరిగిన చర్చల్లో రబీంద్రనాథ్ ఠాగూర్, మహాత్మా గాంధీ, పండిట్ నెహ్రూ,సర్దార్ వల్లభభాయ్ పటేల్ తదితర నాయకులు ఈ గీతాన్ని జాతీయ గీతంగా అంగీకరించారని, రాజ్యాంగ సభ 1950 జనవరి 24న వందేమాతరం ను భారతదేశ జాతీయ గీతంగా అధికారికంగా ఆమోదించిందని దీనిలోని మొదటి రెండు శ్లోకాలు సుజలాం సుఫలాం అధికారికంగా పాడే భాగాలుగా గుర్తించబడ్డాయని 150 ఏళ్ల వందేమాతరం భారత ఆత్మ యొక్క ప్రతిధ్వని యని ఈ సందర్భంగా 2025లో ఈ గీతం 150 ఏళ్ల చరిత్రను పూర్తి చేసుకుంటోందని దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు,ప్రభుత్వ సంస్థలు,సంఘాలు ఈ గీతాన్ని ఆలపించాయనిఈ కార్యక్రమం ద్వారా ప్రతీభారతీయుడు తన తల్లి భూమి పట్ల గౌరవం,దేశభక్తి ఏకతా భావం పునరుద్ధించాయని వందేమాతరం కేవలం గీతం కాదని ఇది భారత ఆత్మ, వందేమాతరం గీతం కేవలం పదాల సమాహారం కాదని ఇది భారతమాతకు సమర్పణయని, ఇది స్వాతంత్ర్య సమర యోధుల నినాదమని, ఇది భారతదేశ ప్రజల హృదయధ్వనియని, ఈ గీతం ప్రతీ భారతీయుని హృదయంలో శాశ్వతంగా మార్మోగుతూనే ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజేటి సత్యభాస్కర్, చీకట్ల సూరిబాబు,కాకి నాగేశ్వరరావు, తాజుద్దీన్,మోటూరి రాజ్‌కుమార్, బి.జె.పి యానం మండల జనరల్ సెక్రటరీ సభతి లోకేష్,నల్లం సుబ్బారావు,తిక్కిరెడ్డి సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు జనసేన పార్టీ ఇంఛార్జి బాధ్యతల గొర్లి నాగేశ్వర్రావుకు ఇవ్వాలి





**శంఖవరం, నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి బాధ్యతలను ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు గొర్లి నాగేశ్వరరావుకు ఇవ్వాలని నియోజక వర్గంలోని కొందరు పార్టీ నాయకులు, జన సైనికులు కోరుతున్నారు. ఈ మేరకు నియోజకవర్గంలోని ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని కొందరు కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ను కాకినాడలోని ఆయన స్వగృహంలో గురువారం రాత్రి 6.30 గంటలకు కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం నియోజకవర్గం జనసేన పార్టీకి ఇంఛార్జి నాయకుడు లేనందున, ఆ స్థానాన్ని పార్టీ ఇంకా భర్తీ చేయనందుకు, రాజకీయంగా నియోజకవర్గం పార్టీ కార్యక్రమాల్లోనూ, వ్యక్తిగతంగా సామాజిక సేవా రంగంలోనూ ప్రజాహిత కార్యక్రమాలను విస్తృతంగా నాగేశ్వరరావు చేపడుతూ ఉన్నందున, ఇప్పటికే విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులుగా సేవలను అందిస్తోన్న నాగేశ్వరరావుకు కూడా స్వతహాగానే నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి బాధ్యతలను చేపట్టే అవకాశం కలిసి వస్తే అందిపుచ్చుకుని నియోకవర్గం వ్యాప్తంగా పార్టీలోని అన్ని శ్రేణులను, ప్రజలనూ కలుపుకుని పార్టీ సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ఆసక్తి చూపుతున్నందున నాగేశ్వరరావుకు ఇంఛార్జి బాధ్యతలను అప్పగించేందుకు పార్టీకి సిఫారసు చేయాల్సిందిగా ఎంపీని కోరారు. ఈ మేరకు గొర్లి నాగేశ్వరరావుకు నియోజకవర్గం ఇంఛార్జి బాధ్యతలను ఇప్పించాలని కోరుతున్న మద్దతుదారులు అందరూ పెద్ద సంఖ్యలో సంతకాల సేకరణతో కూడిన వినతి పత్రాన్ని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కు సమర్పించారు. అనంతరం ప్రత్తిపాడు నియోజక వర్గంలోని జనసేన పార్టీ తాజా విభిన్న పరిస్థితులపై పలు అంశాలను వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు, ప్రజలు కాకినాడ ఎంపీ. తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కు కూలంకషంగా వివరించారు. ఆయన పలు అంశాలపై వారితో రాత్రి 9ంటల వరకూ చర్చించారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా టెలీ కమ్యూనికేషన్స్ సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ, జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల కార్యదర్శి నల్లల రామకృష్ణ, కాకినాడ జిల్లా పార్లమెంటరీ కమిటి సభ్యులు గౌతు లక్ష్మిప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ ఐటి కోఆర్డినేటర్ సత్యంశెట్టి రాజేష్, రావూరి వెంకటేశ్వరరావు, జె.అన్నవరం గ్రామ ఉప సర్పంచ్, ఏలేశ్వరం మండల పార్టీ అధ్యక్షులు కాలారిశ్రీను, పరింతడక నానిశెట్టి భవానిశంకర్, తిరుమాలి కట్టా పండు, పెద్దనాపల్లి భీశెట్టి శ్రీనివాస్, తూర్పు లక్ష్మీపురం వీరంరెడ్డి దొరబాబు, కోనుపురెడ్డి వెంకట దుర్గారావు, ఆకుల మణిరాజు, లంపకలోవ పంది శ్రీనివాసు, ఉత్తరకంచి అన్యంనాగు, పోలం వెంకటరత్నం ,చాగంటి అప్పారావు, రాసంశెట్టి అర్జున్ రావు, అడపా వంశీ,పాకల తమ్మారావు, జర్తా శ్రీను, కుండ్ల సాయి, వట్టి కోళ్ల దొరబాబు, తేట కాయల పూర్ణయ్య, ఎద్దు వీరబాబు, పర్సిన శివ, బొడ్డు అప్పలరాజు, తోపాటు పలువురు జన సైనికులు పాల్గొన్నారు.

# నూతన టీచర్లకు సర్వీస్ రిజిస్టర్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జిల్లా యుటిఎఫ్ జగ్గంపేట మండల శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పీవీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన జగ్గంపేట మండలం నూతన టీచర్ల సర్వీస్ రిజిస్టర్ పంపిణీ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై నూతన టీచర్లకు సర్వీస్ రిజిస్టర్ లు అందించారు. ఈ సందర్భంగా స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల గడిచిన విద్యావ్యవస్థలో మెట్ట ప్రాంతం వెనకబడి ఉందని కానీ ప్రతి ఒక్కరికి చదువుకోవాలని ఉత్సాహం ఉందని అందులో భాగంగానే తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలో కూడా చదివిస్తున్నారని ప్రైవేటు విద్యాసంస్థల నుండి ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలు రావాలంటే పటిష్టమైన విద్యావ్యవస్థ ఉండాలని దీనికి కొత్త టీచర్లందరూ బాధ్యత తీసుకోవాలని



అందులో భాగంగానే కూటమి ప్రభుత్వం ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు పట్టుదలతో విద్యా వ్యవస్థలో మార్పు తీసుకువస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మెగా డీఎస్సీకి నాంది పడింది జగంపేట నియోజకవర్గం లో అని చంద్రబాబు ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు ఒక మహిళ పెన్ను బహూకరించి ఆపన్నతోనే మెగా డిఎస్సి కి మొట్టమొదటి సంతకం ముఖ్యమంత్రి పెట్టారని అన్నారు. అదేవిధంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా



ఎక్కువమంది ఉపాధ్యాయులు కావాలనే మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు, దేవరపల్లి మూర్తి, ఎంపీడీవో ఏవీఎస్ చంద్రశేఖర్, ఎంఈఓ 2 సుబ్రహ్మణ్యేశ్వర రావు, జిల్లా యూటీఎఫ్ గౌరవాధ్యక్షులు ఎంవి సాయిరాం, మండల యూటీఎఫ్ అధ్యక్షులు గొర్రెల వెంకటేశ్వరరావు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అనంతగిరిలో గురువుల విచిత్ర అట.







కొందరు విధులు సగమే, కానీ జీతాలు ఫుల్!

విద్యాశాఖ అధికారుల డోల్లతనం!

గుట్టు చప్పుడు కాకుండా వ్యవహారం నడిపేది ఎవరు?

విద్యాశాఖ అధికారుల కన్నుసన్నాల్లలో జరుగుతుందా?

చోద్యం చూస్తున్న మండల విద్యాశాఖ అధికారులు!



**అల్లూరి జిల్లా,అనంతగిరి, నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా,అనంతగిరి మండలం పరిధిలో గల పినకోట స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న బుడ్డి గరువు, మద్రేబు,దాయర్తి,చింతల పాలెం పాఠశాలలకు పని చేస్తున్న ఉపాధ్యాయులు విధులకు హాజరుకాకుండానే జీతాలు తీసుకుంటున్నారని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మండిపడ్డారు. అదేవిధంగా పెదకోట పంచాయతీ,చింతలపాలెం గ్రామం సంబంధించిన పాఠశాలకు ఉపాధ్యాయు రాలు విధులకు హాజరై రెండు సంవత్సరాల కాలంలో రెండు రోజుల మాత్రమే పాఠశాలకు వెళ్ళటం జరిగింది. కివర్ల పంచాయతీకి చెందిన బుడ్డిగరువు గ్రామం స్కూల్ కు సంబంధించి పాఠశాలకు ఒక సంవత్సర కాలంలో టీచరు ఒకరోజు మాత్రమే వెళ్ళినటువంటి పరిస్థితి ఉంది. పెదకోట పంచాయతీకి చెందిన మద్రేబు గ్రామం గల పాఠశాలలో పని చేస్తున్న మాస్టర్ లు రెండు సంవత్సరాల కాలంలో పూర్తిగా రావడం లేదు. అలాగే జీనబాడు పంచాయతీకి సంబంధించిన దయార్తి గ్రామ పాఠశాలకు అక్టోబర్లో 13నపాఠశాలకు చేరి ఇప్పటివరకు కూడా పాఠశాలకు విధులకు హాజరు కావడం లేదని గ్రామస్తులు మండిపడ్డారు.ఈ నాలుగు గ్రామాలకు సంబందించిన అదే గ్రామాలకు చెందిన వాళ్ళని నెలవారీ 5వేలు ఇచ్చి వాలంటీర్స్ ని పెట్టి,ఆయా ఉపాధ్యాయులు సొంత పనుల్లో నిమగ్నమవడం విశేషం. ఈ నాలుగు గ్రామాలకు సంబంధించి ఉపాధ్యాయులు విధులకు హాజరు కాకుండా జీతాలు ఎలా మార్చుకుం టున్నారు? వీరికి ఏంఈఓ,ఏటిడబ్ల్యూఓ లు ఏ విధంగా జీతాల బిల్లును పెడుతున్నారు, అసలు మధ్యాహ్న భోజనం పథకం బిల్లులు ఎలా మారుస్తూన్నరనేది అంతుచిక్కని ప్రశ్న. అయితే ఆయా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులకు బడులకు హాజరు కావడం లేదని తెలియదా? లేక తెలిసి కూడా వెళ్లకపోయినా పరవాలేదా? వెళ్లకుండానే జీతాలు తీసుకోవచ్చు?పిల్లలు భవిష్యత్తు పాడైపోయిన విద్యా శాఖ అధికారులకు పర్వాలేదా?మీరు బాగుంటే చాలని జీతలా బిల్లులు మారుస్తున్నారా? అని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివాసీ విద్యార్థుల భవిష్యత్ ను పక్కన పెట్టి ఉపాధ్యాయులు కొందరు విధులకు హాజరు కాకుండా దుమ్మా కొడుతున్నారన్నారు, ఏంఈఓ,ఏటిడబ్ల్యూఓ లు పర్యవేక్షణలు చేయటం లేదని గ్రామస్తులు చెప్తున్నారని ఆరోపించారు, అల్లూరి జిల్లా కలెక్టర్, ఐటీడీఏ,పివో లకు పూర్తి సమాచారంతో తక్షణమే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మణుగూరు బాబూజీ, బూడిదే మాధవరావు, బద్నాయిని చంటిబాబు, సత్యనారాయణ,గ్రామస్తులు స్వామినాయుడు, గోపాలకృష్ణ,శ్రీను,వెంకటేష్, నగేష్,ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్టులో ప్రతిభ చాటిన శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు

**ప్రత్తిపాడు, నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఇటీవల నిర్వహించిన జనవిజ్ఞాన వేదిక, మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన చెకుముకి టాలెంట్ టెస్టులో ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు సీనియర్స్ విభాగంలో ముద్దా సత్య,దేవరపు సుదర్శన్ కార్తీక్ ముద్దా గోపాలకృష్ణ ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు దాసం శేషారావు తెలియచేసారు.స్కూలు మరియు మండల స్థాయిలో సీనియర్ విభాగంలో మొదటి స్థానం సంపాదించి జిల్లా స్థాయికి ఎంపికైనందుకు శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు,ఏవో నాగేశ్వరరావు ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు జువ్వల స్వామి, నూకరాజు తదితరులు వారిని అభినందించారు.

## బంధం (చరిత్ర చరపని అనుబంధం) ఆడియో సాంగ్ ప్రారంభోత్సవం విజయవంతం

ప్రముఖజి డైరెక్టర్‌జి చరణ్ ప్రభాకర్ చిరుగూరి







**గుంటూరు నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** బంధం (చరిత్ర చరపని అనుబంధం) ఫ్యామిలీ ఎమోషనల్ సాంగ్ ఓపెనింగ్ హైదరాబాద్ రికార్డింగ్ పూర్తిచేసుకుని సాంగ్ ఓపెనింగ్ ప్రారంభోత్సవం విజయవంతంగా జరిగిందని దర్శకత్వం కొరియోగ్రాఫర్ గా చరణ్ ప్రభాకర్ చిరుగూరి తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంగ్ ఈ సాంగ్ హైమన్ సుల్తానా మ్యూజికల్ ఎంటర్టైన్మెంట్స్ అండ్ శ్రీ చరణ్ సెన్సేషనల్ మూవీస్ బ్యానర్స్ పై నిర్మిస్తున్నామని అన్నారు ఈ పాటకు ప్రొడ్యూసర్స్ సిహెచ్ నాగ చరణ్ తేజ్ సిహెచ్ నాగ విక్రమ్ వ్యవహరిస్తున్నారని దర్శకత్వం కొరియోగ్రాఫర్ గా చరణ్ ప్రభాకర్ చిరుగూరి మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ సన్నీ లిరిక్స్ రైటర్ ప్రముఖ సినీ గేయ రచయిత శ్రీధర్ (శశి) నిర్వహణ ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ కోటి సింగర్స్ సోషల్ మీడియా సినీ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న సింగర్స్ సుమన్ మమత నటీనటులుగా ప్రముఖ డైరెక్టర్ చరణ్ ప్రభాకర్ వాడపల్లి అనూష ప్రధాన పాత్రలో బడుగు కృష్ణ భావన శృతి శ్రీజ తదితర తారాగణం ఈ సాంగ్ నటీనటులుగా నటిస్తున్నారు ఈ సాంగ్ త్వరలో గుంటూరు బాపట్ల జిల్లాల లో సాంగ్ షూటింగ్ జరుగుతుంది ఈ సాంగ్ 2026 లో సోషల్ మీడియా వేదికగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అని డైరెక్టర్ కొరియోగ్రాఫర్ చరణ్ ప్రభాకర్ చిరుగూరి తెలిపారు

## బదిలీ ఉపాధ్యాయుడికి ఘనంగా సన్మానం.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** మూడేళ్లు పాటు ఉపాధ్యాయునికి పనిచేసి అందరి మదిలో గుర్తుండే విధంగా అంతాడ పంచాయితీ కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో నుంచి ప్రమోషన్ తో బదిలీ పై వెళుతున్న సాయిబాబా మాస్టర్ ను గ్రామస్తులు, విధ్యార్థులు తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ సుర్ల చంద్రరావు ఆధ్వర్యంలోఇరవాడ ఎంపీటీసీ సత్యవేణి, స్కూల్ కమిటీ ఛైర్మన్ తల్లిదండ్రులు శుక్రవారం స్థానిక పాఠశాలలో బదిలీ ఉపాధ్యాయున్నిని దూశాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పాఠశాల ఉపాధ్యాయులు గా చాల మంది టీచర్స్ వస్తూ, బదిలీ పై వెళుతుంటారని, అయితే సాయిబాబా వంటి ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధి, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండేవారు కొందరే ఉంటారనీ, ఆలాంటి టీచరే సాయిబాబా అని కొనియాడారు. ప్రమోషన్ తో బదిలీ పై వెళుతున్న అతని సేవలను సర్వత్రా కొనియాడారు. అనంతరం పాఠశాలలో 150 సంవత్సర వందే మాతరం వేడుకలను నిర్వహించి విద్యార్థులతో గేయాలను పాడించారు.ఈ సన్మాన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రీముల చంద్రరావు,సీపీఐ నేత ఇరవాడదేముడు, వార్డు సభ్యులు సత్యవతి, ఛైర్మెన్ కృష్ణ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిబిఎన్ కాలనీలో విద్యుత్



**చెరుకుపల్లి నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని రాంబట్లపాలెం గ్రామంలో రెవెన్యూ అండ్ రిజిస్ట్రేషన్ స్టాంప్ శాఖ మాత్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారి చొరవతో అనగానే శివప్రసాద్ గారి ఆదేశాలను సారం బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు పిట్టు శ్రీనివాసరెడ్డి రేపల్లె పొలిటికల్ మేనేజర్ కుమార్ స్వామి చెరుకుపల్లి మండల పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు ఆధ్వర్యంలో రాంబట్ల వారి పాలెం లో 2001 లో టిడిపి అధికారంలో ఇచ్చిన సీబీఎన్ కాలనీలో విద్యుత్తు లేక వాళ్ళు పడుతున్న ఇబ్బందులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారి దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే విద్యుత్ అధికారులకు ఆదేశించారు యుద్ధ ప్రధిపదికన పనులు జరుగుతున్నాయి సిబిఎన్ కాలనీ వాళ్లు అనగానే సత్య ప్రసాద్ గారికి రుణపడి ఉంటామని మరియు గ్రామస్తులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్ల రాఘవరెడ్డి ఎక్స్ ఎంపీటీసీ పిట్టు సాంబిరెడ్డి ఆలుమోలు చిరంజీవి రెడ్డి జన్ని పూర్ణ కుమార్ పిట్టు జనార్ధన్ రెడ్డి పాగోలు సాయిబాబు కుంచల కృష్ణ రెడ్డి బిట్టు శ్రీనివాసరెడ్డి చందులూరి వీరభద్రయ్య మిండాల కోటేశ్వరరావు పిట్టు శివ చంద్రశేఖర్ రెడ్డి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రోడ్లపై చెత్త వేస్తే చర్యలు తప్పవు



**నాతవరం ఎంపీడీవో**

**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామపంచాయతీలో రోడ్లపై చెత్త వేస్తే చర్యలు తప్పవని నాతవరం మండలం ఎంపీడీవో ఎంఎస్ శ్రీనివాస్ హెచ్చరించారు నాతవరం లో రోడ్లపై చెత్త వేయడాన్ని శుక్రవారం గమనించి స్వయంగా దుకాణం దారుల వద్దకు వెళ్లి చెత్తను రోడ్లపై వేయరాదని చెత్తను దాచి గ్రామపంచాయతీ ట్రాక్టర్లకు అందజేస్తే వారు చెత్త నుండి సంపద తయారీ కేంద్రమునకు పట్టుకు వెళతారని మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మూర్తి బాబు నాతవరం గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు

## ప్రజా సమస్యలు పరిష్కరిస్తా ఎమ్మెల్యే బుడ్డా హామీ



**కుక్కవెలుగోడు, శ్రీశైలం నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అతిథి గృహం నందు టి యు సి ఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం సీనియర్ రిపోర్టర్ రాయల విజయ్ ఆయన కలిసి వినతిపత్రం ఇచ్చి ఆయన సన్మానించి ఆయనతో మాట్లాడుతూ సుండి పెంట గ్రామంలో దళిత కాళ్లలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని ఎప్పటికీ 15 రోజుల నుంచి మంచినీళ్లు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని. అదేవిధంగా సుండి పెంట ప్రభుత్వ హాస్పిటల్ నందు ఎమర్జెన్సీ అంబులెన్స్ ఏర్పాటు చేయాలని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని. అదేవిధంగా శ్రీశైలం దేవస్థానంలో దాదాపు 2000 పైగా కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారనిఅదనంగా సుండి పెంట నుండి అధిక శాతం. వస్తున్నారనిగతంలో శ్రీశైలం దేవస్థానం ఉచిత బస్సులు దేవస్థానం ఏర్పాటు చేసిందని ఉన్న పొలం గా ఆ బస్సులు ఎత్తేయడంతో కార్మికులు పదులకు పోవాలంటే ఈ వర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ఉచిత బస్సులను ప్రారంభించాలని ఆయన కోడం జరిగింది స్పందించిన ఆయన మీ సమస్యలు పరిష్కరింపబడేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మార్పీఎస్అధికార ప్రతినిధి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు

## ఇంటి వద్ద నుండే ప్రభుత్వ సేవలు



**చెరుకుపల్లి నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని కావూరు గ్రామంలో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు ఇంటి వద్ద నుండి ప్రభుత్వ సేవలను ఏ విధంగా పొందాలి అనే విషయాన్ని సచివాలయ సిబ్బంది డోర్ టు డోర్ వెళ్లి ప్రజలకు వివరించడం జరుగుతుంది అని వీఆర్వో ఎం శివకుమార్ తెలియజేశారు

## భారతీయజనతాపార్టీరాష్ట్ర శాఖఆదేశాల మేరకు వందేమాతరంగేయము150సంబీ పూర్తయిన సందర్భంగా



**ఆత్మకూర్ (శ్రీశైలం నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు. శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో, జాతీయ కార్యవర్గ సభ్యురాలు ,మైనారిటీ మోర్చా శ్రీమతి మోమిన్ షబానా ,పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి వందేమాతరం గేయాన్ని ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా షబానా మాట్లాడుతూ, వందేమాతరం గేయాన్ని రచించిన బంకిం చంద్ర ఛటర్జీ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,ఉమారాణి, ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు ,బిజెపి రూరల్, అర్బన్ మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, రవీంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పద్మావతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులచే సభ్యత్వ నమోదు కార్యక్రమం





**పుల్లల చెరువు నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రో ఉపాధ్యాయ సంఘం పుల్లలచెరు మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలోని ఉపాధ్యాయులచే సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది మండలంలోని ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు విద్యను బోధిస్తూ పాఠశాలలో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వర్తిస్తూ బాధ్యతతో పాటు హక్కుల కోసం ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిరంతరం కృషి పోరాడుతూ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ పెండింగ్ మూడు డి ఏ లను వెంటనే మంజూరు చేయాలని అలాగే పిఆర్సి కమిషన్ నియమించి ఐ ఆర్ ను ప్రకటించాలని డిమాండ్ చేయడమైనది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం పూర్ణయ్య విశ్రాంత ప్రధానోపాధ్యాయులు డి .రామదాసు రాష్ట్ర కౌన్సిలర్ ఎం లక్ష్మీనారాయణ గౌరవ అధ్యక్షులు ఎం కోటేశ్వరరావు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఆర్ దేశానాయక్ పాల్గొనడం అయినది

## కష్టపడే కార్యకర్తలను పార్టీ ఎప్పుడు గుర్తిస్తుంది

వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరి పార్టీ



**ప్రత్తిపాడు నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** పార్టీలో కష్టపడే కార్యకర్తలను పార్టీ ఎప్పుడు గుర్తిస్తుందని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ఏలేశ్వరం మండలం సి రాయవరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు గుమ్ములూరి వెంకటరమణ జిల్లా వాలంటరీ విభాగం ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా వెంకటరమణ వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిసి తన సేవలను గుర్తించి పార్టీ పదవి ఇవ్వడం పట్ల గిరిబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిబాబు మాట్లాడుతూ పార్టీకి సేవలు చేసే నాయకులను కార్యకర్తలనుగుర్తించడం జరుగుతుందన్నారు.గుమ్ములూరి వెంకటరమణ మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడానికి కష్టపడి పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమం లో గొల్లపల్లి సురేష్, గొల్లపల్లి కాశి, బెహరా దొర బాబు, సామంతుల కుమార్, కోరాడ ప్రసాద్, పోలం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతర గేయాన్ని నిర్వహించిన రామసముద్రం ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ రమేష్ బాబు



**పుల్లల చెరువు నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని రామసముద్రం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం వందేమాతరం గేయం నీ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిహెచ్ రమేష్ బాబు మాట్లాడుతూ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరు వందేమాతర గేయం నవంబర్ 7వ తేదీ నుండి ఆలపించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశించడం జరిగిందని అందులో భాగంగా ఈరోజు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని పాఠశాలల్లో వందేమాతరం గేయాన్ని ప్రత్యేక కార్యక్రమం గా నిర్వహించాలని మన స్వాతంత్రోద్యమాలలో వందేమాతరం ఒక పాటగా కాకుండా ఉద్యమస్ఫూర్తిగా ఒక ఉద్యమ స్ఫూర్తిగా ఒక ఆయుధముగా స్వతంత్రుద్యమ నాయకులకు ఉపయోగపడిందని అల్లూరి సీతారామరాజు చంద్రశేఖర్ ఆజాద్ భగత్ సింగ్ వంటి వీరులు వందేమాతర గేయాన్ని తమ ముఖ్య ఆయుధంగా చేసుకొని స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. వందేమాతర గేయం వినిపించిన బ్రిటిష్ వారు భయంతో కనిపించిపోయే వారిని అటువంటి గొప్ప గేయాన్ని రచించిన బంకిం చంద్ర తతోపా ధ్యాయకు మనం రుణపడి ఉన్నామని విద్యార్థులు స్వతంత్రోద్యమ స్ఫూర్తికి ఆదర్శంగా తీసుకుంటూ స్వతంత్రోద్యమ నాయకుల బాటలో పయనిస్తూ వందేమాతర గేయాన్ని ప్రతిరోజు పాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ రమేష్ బాబు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ గా దివంగత ఎస్సై అశోక్ కుమారుడు సత్యసాయి కిరణ్ నవనీత్





**ఆలమూరు, నవంబర్ 7(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ విధి నిర్వహణలో హైదరాబాద్ వెళ్తుండగా ఖమ్మం మార్గ మధ్యలో రోడ్డు ప్రమాదంలో అమరులైన ఎస్సై అశోక్ కుమారుడు ఎం.సత్యసాయికిరణ్ నవనీత్ కి ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం, పోలీస్ డిపార్ట్మెంట్ ఎప్పుడు ఆ కుటుంబానికి అందుబాటులో ఉంటామని సానుభూతిని వ్యక్తం చేశారు.తమని ఇంతలా ఆదరించిన పోలీస్ అధికారులకు రుణపడి ఉంటామని చనిపోయిన ఎస్.ఐ అశోక్ కుటుంబసభ్యులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా దివంగత ఎస్.ఐ అశోక్ కుటుంబసభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రత్తిపాడు మరియు శంఖవరం మండలాలకు టీడీపీ నాయకులు కు కార్యకర్తలు కు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా





**ప్రత్తిపాడు నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి టిడిపి కార్యాలయంలో ఈరోజు శంఖవరం మరియు ప్రత్తిపాడు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పార్టీ బలపరచడం, గ్రామ స్థాయిలో కార్యకర్తల చైతన్యాన్ని పెంపొందించడం, రాబోయే రాజకీయ పరిణామాలకు అనుగుణంగా తీసుకోవలసిన వ్యూహాలు వంటి అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలు, విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలపై కృషి చేయాలని సూచించారు .. ఈ సమావేశంలో పార్టీ అభివృద్ధి, సమన్వయం, మరియు స్థానిక స్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత చురుకుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నేతలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శంఖవరం మరియు ప్రత్తిపాడు మండలాల టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# న్యాయవాదుల భద్రతా చట్టం కోసం చేపట్టిన



" పాదయాత్రను " జయప్రదం చేద్దాం ..

పాదయాత్ర సారధులు లక్ష్మి శెట్టి కృష్ణ ప్రసాద్ –

కె. ఈశ్వరయ్యలకు బాసటగా నిలుద్దాం ..

ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (ఆలా) పిలుపు ..

**నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** న్యాయవాదుల రక్షణకై ప్రత్యేక రక్షణా చట్టం తక్షణమే అమలు చేయాలని "ఆలా" అధ్యక్షులు, సీనియర్ హై కోర్టు న్యాయవాది ఎమ్ వి రాజారామ్ స్ఫూర్తితో డోన్ ప్రాంతం నుండి నాయవాదులు లక్ష్మి శెట్టి కృష్ణ ప్రసాద్ , కె. ఈశ్వరయ్య లు యాత్ర ప్రారంభించారు . ఈ యాత్ర అంకుటిటత దీక్షతో గుంటూరు జిల్లాలో గల ఆంధ్రప్రదేశ్ గౌ. ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు వారి కార్యాలయం వద్దకు చేరుకొని ముగుస్తుంది . ఈ పాదయాత్ర కు అనేక అవాంతరాలు ఎదురై నప్పటికి "ఆలా" అధ్యక్షులు ఎమ్ వి రాజారామ్ కృషితో న్యాయస్థానం ద్వారా అనుమతి సాధించారు. న్యాయవాదులు అనేక సమస్యలతో సత మత మవుతున్నారనే యదార్థన్ని గమనించిన లక్ష్మిశెట్టి కృష్ణ ప్రసాద్, కె. ఈశ్వరయ్య లు న్యాయవాదుల భద్రత కోసం పాదయాత్ర చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటానికి సిద్ధపడి ఎన్ని ప్రయాసలనైనా తట్టుకుని పాదయాత్ర చేయటానికి ముందుకు సాగుతున్నారు . ఈ పాదయాత్ర కు సంఘీబావంగా అనేక ప్రాంతాల నుండి కృష్ణ ప్రసాద్ , ఈశ్వరయ్య లకు మద్దతు తెలుపుతున్నారు . న్యాయవాదుల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఆవిర్భవించిన " ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ " ఖచ్చితంగా న్యాయవాదులకు అవసరమయ్యే ప్రత్యేక భద్రతా చట్టం , ప్రైవేట్,కార్పొరేట్, ఆసుపత్రుల్లో మెరుగైన ఉచిత ఆరోగ్య సేవలు సాధిస్తామని, ఆలా వ్యూహ రచనతో ముందు ముందు అద్భుతమైన మంచి రోజులు న్యాయవాదులకు వున్నాయని , పూర్తి స్థాయి భద్రత, సంక్షేమం , ఇతర మెరుగైన సౌకర్యాలు ఖచ్చితంగా సాధిస్తామని ఎమ్ వి రాజారామ్ , మేడా శ్రీనివాస్ లు ధీమా వ్యక్త పరిచారు . ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా వున్నటు వంటి "ఆలా" సభ్యులు కృష్ణ ప్రసాద్ , ఈశ్వరయ్య లు చేస్తున్న పాదయాత్రకు అండగా నిలిచి వారి పాదయాత్రను విజయవంతం చేయాలని, ఆలా గ్రూపు సభ్యులు అందరు తోటి సహచర న్యాయవాదులకు పాదయాత్ర కోసం తెలియచేసి న్యాయవాదుల భద్రతకు తోడ్పడాలని

**ఎమ్ వి రాజారామ్ , మేడా శ్రీనివాస్ లు ఆలా సభ్యులకు పిలుపునిచ్చారు..**

కృష్ణ ప్రసాద్ , ఈశ్వరయ్య ల పాదయాత్ర న్యాయవాదుల చరిత్రలో నిలిచిపోతుందని , వీరి పాదయాత్ర ను ఒక స్ఫూర్తిగా తీసుకుని తోటి న్యాయవాదులందరు మన ఐఖ్యతను తెలియచేసే విధంగా మద్దత్తు తెలపాలని , న్యాయవాదుల కోసం పాదయాత్ర ద్వారా చేస్తున్న పోరాటం మరువలేనిదని , త్వరలో న్యాయవాదుల భద్రత , సంక్షేమం , ఇతర సమస్యలపై ఒక అంతర్గత సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేస్తామని రాజారామ్ , శ్రీనివాస్ లు తెలిపారు .

# ఎస్ కెవీటి విద్య సంస్థల్లో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిల్లో ఉన్నారు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

– కందుకూరి ఆశయ స్ఫూర్తిగా హితకారిణి సమాజం అభివృద్ధికి కృషి చేస్తాం : చైర్మన్ యాళ్ల

– ఘనంగా హితకారిణి సమాజం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవం... అభినందన సభ



**రాజమహేంద్రవరం నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** నవయుగ వైతాళికులు కందుకూరి వీరేశలింగం పంతులు విద్య సంస్థల్లో చదువుకున్న వేలాది మంది ప్రస్తుతం దేశ విదేశాల్లో ఉన్న స్థాయిల్లో ఉన్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. అసమానతలు లేని సమాజం కోసం, మహిళల విద్య, హక్కుల కోసం జీవితాన్ని త్యాగం చేసిన కందుకూరి వీరేశలింగం పంతులు ఆశయ స్ఫూర్తిగా హితకారిణి సమాజం అభివృద్ధి కి నూతన కార్యవర్గం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక ఎస్ కే వీటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద గురువారం హితకారిణి సమాజం చైర్మన్ గా నియమితులైన డాక్టర్ యాళ్ల ప్రదీప్ కుమార్ తో పాటు నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవం సభ ఘనంగా జరిగింది. మాజీ కార్పొరేటర్ వర్రీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కూటమి పార్టీల మధ్య ఐక్యతను బలపరిచే విధంగా అన్ని దేవదాయ కమిటీలు వేస్తున్నామని, మొట్టమొదటిసారిగా ఈ కార్యవర్గంలో ముగ్గురు రెల్లి కులస్తుల సభ్యులను నియామకం జరిపామన్నారు. సమాజం కోసం విలువైన ఆస్తులను త్యాగం చేసి కందుకూరి పంతులు సమకూర్చిన ఆస్తులను, విద్యా సంస్థలను గత వైసిపి పాలకులు విద్యాశాఖ, దేవదాయ శాఖల్లో అనాలోచితంగా విభజించారని, ఆ సంస్థల్లో పనిచేసే విద్యార్థులను, ఉద్యోగులను ఇబ్బంది పెట్టారన్నారు. తమ ప్రభుత్వంలో ఈ వివాదాన్ని, ఇబ్బందులు తొలగించడానికి నోడల్ అధికారిని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిష్టాత్మకమైన, సమాజంలో గౌరవం కలిగిన హితకారిణి సమాజం ఆస్తుల పరిరక్షణకు, మౌలిక వసతులు అభివృద్ధికి, విద్యార్థుల, ఉద్యోగుల సంక్షేమానికి కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. తొలి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని ఏకేసి కాలేజీ వద్ద ప్రతిష్టించడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వచ్చే 15 ఏళ్ళు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, ఆ మేరకు కూటమి ప్రభుత్వం ప్రజలకు సేవ చేస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ నగరంలో ప్రతిష్టాత్మక సంస్థగా ఎదిగిన ఎంతో మంది గొప్ప వ్యక్తులు సేవలు అందించిన హితకారిణి సమాజం పేరు ప్రఖ్యాతలు నిలబెట్టే విధంగా నేటి కార్యవర్గం పనిచేయాలని అన్నారు. గత పాలకులు సమాజం ఆస్తులను దుర్వినియోగం చేయడానికి యత్నాలు చేశారని విమర్శించారు.ప్రజల కోసం నిరంతరం ఆర్థిక, సామాజిక సేవలు అందించే తమ కుటుంబాన్ని విమర్శించే స్థాయి వైసీపీ నాయకులకు లేదని సమయం వచ్చినప్పుడు తమ సత్తా చూపిస్తామన్నారు. చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ యాళ్ల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ రెండోసారి అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, కందుకూరి ఆశయస్ఫూర్తిగా సమాజం సంస్థల అభివృద్ధికి తమ కార్యవర్గం పాటుపడుతుందన్నారు. ఇంకా ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, చల్లా శంకర్రావు, అత్తి సత్యనారాయణ, పిక్కి నాగేంద్ర, వై శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. నగర తొలి మహిళ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మ నూతన కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. అభినందన సత్కారానికి ముందుగా యాళ్ల ప్రదీప్ తన నివాసం నుంచి భారీ ర్యాలీగా సభ వేదిక వద్దకు చేరుకున్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన క్యామ....



**ఆలేరు నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురి వివాహ వేడుకలు శుక్రవారం నాడు వేరువేరు ప్రాంతాలలో జరిగాయి. ఈ వివాహ వేడుకలకు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## నాడు నాటు కూలి నేడు బస్సు కండక్టర్





**సూర్యాపేట, నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట మండలం రామారం గ్రామానికి చెందిన శారద నిరుపేద కుటుంబం లో పుట్టి ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఇంటి వద్ద ఉండకుండా తన తోటి వారితో కలిసి పొలం పనులకు కూలికి వెళుతుండేది వారి తల్లిదండ్రులు ఇమాంపేట గ్రామానికి చెందిన యువకుని తో వివాహం జరిపించారు భర్తతో కలిసి శారద ఇమాంపేటలో నివాసం ఉంటూ కూలి నాలి పనులు చేసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగాలు ఏమైనా పడితే ఎగ్జామ్స్ రాస్తూ ఉండేది ఈ సంవత్సరం ప్రభుత్వం వారు కండక్టర్ ఉద్యోగాలు రిక్రూట్మెంట్ చేయగా మొదటి ప్రయత్నంలోనే కండక్టర్ ఉద్యోగం శారద సాధించింది ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ మా తల్లిదండ్రులు కష్టపడి చదివించారాని నేను కూలి నాలి పనులకు వెళ్తు ఉండేదాన్ని కష్టం విలువ తెలిసిన నాకు నా భర్త సహాయంతో ఎగ్జామ్స్ ప్రిపేర్ అయ్యి కండక్టర్ ఉద్యోగం సాధించానని కష్టపడి చదివితే తప్పకుండా ఫలితం ఉంటుందని నాకు సహకరించిన మా తల్లిదండ్రులకు నా భర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

## పత్తి కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన ఆచార్య గోపి



**ఆలేరు నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** సీసీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పత్తి కొనుగోలు ప్రక్రియను శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని మల్లికార్జున కాటన్ మిల్లులో వ్యవసాయ శాఖ రాష్ట్ర అధికారి ఆచార్య గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కంపాస్ కిసాన్ యాప్ పథకం ద్వారా స్లాట్ బుక్ చేసుకున్నప్పటికీ సిసిఐ ఉద్యోగులు, దళారులు, మిల్లర్లు కలిసి స్లాట్ బుకింగ్ వాళ్లకు అవసరం విధముగా ఆన్లైన్ బుకింగ్లు మార్చుకొని, చిన్నచిన్న రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. సానుకూలంగా స్పందించిన ఆయన 24 గంటల్లో ఆన్లైన్ బుకింగ్ సేవలు అందుబాటులో ఉండే విధంగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, రైతులు, సిసిఐ అధికారులు, కాటన్ మిల్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు....

## ఆందోల్ మండల్ అందోల్ నియోజకవర్గం లోసగంకూడా రాలేదు ఇందిరమ్మ ఇండ్లు

**నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి జిల్లాలోని అందోల్ మండల్ డాకూరు గ్రామంలో రేవంత్ సర్కార్ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినప్పటికీ కూడా ఇప్పటికీ సగానికి సగం ఇల్లు రాణి నిరుపేద కుటుంబాలు ఉన్నాయి పట్టించుకునే నాధుడే లేడు స్థానికంగా గెలిచిన గౌరవ శ్రీ దామోదర్ రాజనర్సింహ కూడా ఒక్కసారి ఇలా వచ్చిచూసిన సంఘటనలు కూడా లేవు ఊహాగానాలు కూడా లేవు ఎమ్మార్వో గాని ఎంపీడీవోలు గాని ఉన్నవాళ్లకే ఇందిరమ్మ ఇల్లు లేని వాళ్ళకి ఇంద్రమ్మ ఇల్లు లేదు అలాంటి దుస్థితి తీసుకువస్తారు.అని ప్రజలు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు దయచేసి ఇందిరమ్మ ఇల్లు ఎవరికైతే ఈ లబ్ధిదారులు ఉన్నారో ఇందిరమ్మ ఇల్లు అలిగిన వారికి లబ్ధిదారులు ఉన్నారు వాళ్లకు ఇప్పించండి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు కూడా పెద్దమనిశు చేసుకొని వాళ్ళ వాళ్ళ వాళ్లకు ఇల్లు ఇప్పించండి కనీసం రేషన్ కార్డ్ లో పేరు నమోదు చేసుకోలేని పరిస్థితి వెరిక్కించుకోవాలన్నా కూడా ఎమ్మార్వో ఆఫీస్ లో నిర్లక్ష్య వైఖరి వాయిస్తున్నారు భూములు అక్రమాలు భూమి తగాదాలు ఒకరి మీద ఒకళ్ళు భూములు వాడడం బినామీల పేరిట భూములు ఉండటం ఇలాంటి జరుగుతున్నాయి కాబట్టి మీరు జాగ్రత్తగా ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలీ ఇందిరమ్మ ఇండ్లు సాధించుకొని తీరాలి అని ప్రజలు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు కొంతమందికి బిల్లులు రావడం కొంతమందికి బిల్లులు రాకపోవడం అది కూడా కొంతమందికి బాధాకరంగానే ఉన్నది దయచేసి అధికారులు పట్టించుకోవాలని ప్రజల కోరుతున్నారు

## సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో భూ భారతి పెండింగ్ అప్లికేషన్ డిస్పోజల్ ప్రక్రియ గూర్చి అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవో





**నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో భూ భారతి పెండింగ్ అప్లికేషన్ డిస్పోజల్ ప్రక్రియ గూర్చి అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవో, తహసిల్దార్ ఇతర రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం సమీక్ష నిర్వహించారు.

**ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...**

రెవెన్యూ సదస్సులో వచ్చిన సాధబైనమా అప్లికేషన్స్ ఇతరత్ర సాధబైనమా అప్లికేషన్లపైన మండలాల వారిగా సమీక్షించి తహసీల్దార్లు, ఆర్డీఓ స్థాయిలలో పెండింగ్ ఉండకుండా పక్కా ప్రణాళికతో యుద్ధ ప్రాతిపదకన డిస్పోసెల్ చెయ్యాలని ఆదేశించారు. భూ భారతి చట్టం మార్గదర్శకాల ప్రకారం ఫీల్డ్ వెరిఫై చేసి అత్యంత పారదర్శకంగా డిస్పోజల్ ప్రక్రియ చెయ్యాలని తెలిపారు. డేటా కరెక్షన్, ప్రజావాణి అప్లికేషన్స్ పెండింగ్ సైతం డిస్పోసెల్ చెయ్యాలని కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ లాగ్ ఇన్ డిస్పోజల్ కావాలంటే అప్లికేషన్కి సంబంధించిన అన్ని హార్డ్ కాపీలను కలెక్టరేట్ కి పంపించాలని ఆదేశించారు. ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఈ సి ఐ మార్గదర్శకాల ప్రకారం ఓటరు సవరణ సర్వే బిఎల్ ఓ, బిఎల్ ఎస్ లతో చేయించాలని తెలిపారు. ఎన్ఎఫ్ బిఎస్ సర్టిఫికెట్ సైతం పెండింగ్ ఉండకుండా చూసుకోవాలి. ఆయా అవసరమైన గ్రామాల్లో అంగన్వాడి సెంటర్, గ్రామపంచాయతీ భవనాలకు ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని తహసిల్దార్లను ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజనీర్ అధికారులకు సహకరించాలని తెలిపారు.

## ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న మంగ....







**యాదగిరిగుట్ట నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ప్రజల సొంత కళ నెరవేర్చేందుకు ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రజల మన్ననలు పొందుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని దాతర్ పల్లి గ్రామానికి చెందిన కొండం స్వప్న నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయి, గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తరపున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు తమ సొంతింటి కల ను సహకారం చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేయడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహాన్ని లబ్ధిదారులకు ఉత్సాహం కల్పిస్తూ త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేయడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గతంలో ఇందిరమ్మ గృహ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి, గృహప్రవేశం చేసిన వారికి యాట, పట్టు వస్త్రాలు అందజేస్తానని ఇచ్చిన మాట ప్రకారం మంగ సత్యనారాయణ ద్వారా లబ్ధిదారులకు అందించి, మాట నెరవేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దాతర్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని ఆనంద్ గౌడ్, ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు లక్ష్మీదేవి కృష్ణ గౌడ్, చుక్కల నరసింహ, మేకల విమల, ముదిగొండ సుధాకర్, బొల్లారం రవి, మాజీ ఎంపీటీసీ సభ్యులు బత్తిని బాలరాజు, మాజీ పాల సంఘం చైర్మన్ బాలరాజు గౌడ్, నాయకులు బైర గాని రాజలింగం, బత్తిని ఉపేందర్, మేకల జహంగీర్, తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి



# దేశ స్వాతంత్రోద్యమంలో వందేమాతరం నినాదం మరువలేనిది




ఘనంగా వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు....

**ఆలేరు నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** దేశ స్వాతంత్ర ఉద్యమంలో వందేమాతరం నినాదం ఎంతోమందికి స్ఫూర్తి, ప్రేరణ కలిగించిందని ఆలేరు తహసిల్దార్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల ఆవరణలో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వందేమాతరం నినాదం ఒక గేయం కాదని అది ఎంతోమందికి స్ఫూర్తి, ప్రేరణ కలిగించి స్వాతంత్ర ఉద్యమంలో ముందుకు నడిచేలా చేసిందని గుర్తు చేశారు. విద్యార్థులు వందేమాతరం గీతాన్ని తమ జీవితాలకు అనుకూలంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి సంబంధించిన ప్రతి ఒక్కరూ వందేమాతరం గీతాన్ని ఆలపించాలని అన్నారు. విద్యార్థులు కృషి, పట్టుదలతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని చెప్పారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల మాట్లాడుతూ ఎందరో స్వాతంత్రోద్యమ నాయకుల స్ఫూర్తితో విద్యార్థిని, విద్యార్థులు నిబద్ధతతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ప్రముఖ కవి, అధ్యాపకులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశభక్తి గీతాలను ఆలపించి, జాతీయ సమైక్యత, దేశ సమగ్రతపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఎన్సిసి కమాండర్ దూడల వెంకటేష్ మాట్లాడుతూ ఎన్సిసి విద్యార్థులకు క్రమశిక్షణ, నిబద్ధత అంశాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్, పాఠశాల ఉపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి, పసుపులేటి నరేంద్ర స్వామి, రెడ్డిపల్లి సైదులు, జ్యోతుల పరమేశ్వర్, జిట్టబోయిన సైదులు, శంకర్, మేఘరాజు, శ్రీధర్, స్వర్ణలత, హేమలత, జ్ఞాన ప్రసూన, రాధిక, రోహిణి, శోభ, మల్లేశం, కవిత, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....

# బెల్లంపల్లి ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై అధికారులు పర్యవేక్షించాలి



**బెల్లంపల్లి నవంబర్ 07(అఖండ భూమి న్యూస్):** ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తాం అని 70,000 డిపాజిట్ చేయండి అని అమాయకులను బురిడీ కొట్టిస్తున్న చోటామోటా కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని లబ్ధిదారులను రక్షించాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం ఇప్పటికే పక్కదారి పట్టి మధ్య దళారుల చేతివాటంతో అన్‌అర్హులు ఎగిరేసుకుపోగా,భూమి ఉన్నవారికి మొదటి ప్రాధాన్యం అంటూనే,ఇంటి భూమి ఉన్న వారికి సైతం దక్కని పథకం, కౌన్సిలర్లు వార్డు కమిటీ మెంబర్లు పంచుకోగా వారి దయదాక్షిన్యాలపై మిగిలితే ఇచ్చారు లేకపోతే లేదు, అమెరికాలో ఉన్న వారి పేరు మీద కూడా ఇందిరమ్మ ఇల్లు వచ్చాయనేది ఒక ప్రచారం,ఈ విషయాలపై విచారణ జరపాలి.నిజమైన అర్హులైన పేదవారికి ఇంటి స్థలం ఉన్న వారికి లబ్ధిదారులుగా గుర్తించి సత్వరమే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి.ఇట్టి పథకాన్ని పక్కదారి పట్టిస్తున్న ఇంటి దొంగలను గుర్తించి ఎమ్మెల్యే చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా తెలుగుదేశం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేస్తున్నది. అదేవిధంగా ఇందిరమ్మ ఇంటి పథకాన్ని ప్రభుత్వమే ఇంటి నిర్మాణాలు చేపట్టి లబ్ధిదారులకు అందే విధంగా అర్హులను గుర్తించి కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం.లేనిపక్షంలో ఇందిరమ్మ ఇంటి పథక అర్హులైన పేదలతో చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు ప్రభుత్వము సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారూ. ఈ కార్యక్రమంలో టీ. మణి రామ్ సింగ్ టిడిపి పట్టణ అధ్యక్షులు, రామ్ టెంకి హరిబాబు బెల్లంపల్లి రూరల్ మండల అధ్యక్షులు, గోమాస రాజన్న బట్వాన్ పల్లి ఉపాధ్యక్షులు, గోనే నర్సింహులు ప్రధాన కార్యదర్శి బట్వన్ పల్లి, దుర్గం లక్ష్మణ్ బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులు, బుల్లు మల్లయ్య, ఎస్ కే ఆఫ్సార్ బాషా, గద్దల ప్రవీణ్, గద్దల రోహిత్, తోట లింగయ్య, కొత్తూరు నారాయణ, గోదారి రాజయ్య, గైన తిరుపతి, మేకల రాజయ్య, పుల్లూరి పోశం, మాసాడీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు...

# నేడు రేపు మెదక్ పట్టణం మెదక్ అలివేలు ఘనపూర్ మిగతా గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం

నేడు, రేపు మెదక్? పట్టణం, మెదక్?, హవేలీ ఘనపూర్?, చిన్నశంకరంపేట, పాపన్నపేట మండలాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

సబ్?స్టేషన్?లో మరమ్మతులు, ట్రీ కటింగ్?, కరెంట్? తీగల మార్పులు

పట్టణ ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు చర్యలు

మెదక్? విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్? బాబు

**నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** ప్రజలకు మరింత నాణ్యమైన, అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేసేందుకు సబ్?స్టేషన్ల?లో మరమ్మతులు, విద్యుత్తు ట్రాన్స్?ఫార్మర్ల మరమ్మతులు, ట్రాన్స్?ఫార్మర్ల వద్ద ఫెన్సింగ్?, కరెంట్? తీగల మార్పులతో పాటు ట్రీ కటింగ్? తదితర పనులు చేపట్టనున్న దృష్ట్యా జిల్లా కేంద్రమైన మెదక్? పట్టణంతో పాటు మెదక్?, హవేలీ ఘనపూర్?, చిన్నశంకరంపేట, పాపన్నపేట మండలాల్లో శనివారం, ఆదివారం (ఈనెల 8, 9వ తేదీల్లో) రెండు రోజుల పాటు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్? విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్?బాబు, మెదక్? పట్టణ, హవేలీ ఘనపూర్? మండల ఏఈ నవీన్, మెదక్?, చిన్నశంకరంపేట, పాపన్నపేట మండలాల ఏఈలు రాజ్?కుమార్?, దినకర్?, నర్సింలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా మండలాల్లోని సబ్?స్టేషన్లలో మరమ్మతులు, ట్రాన్స్?ఫార్మర్ల మెయింటెనెన్స్?, ట్రీ కటింగ్?తో పాటు విద్యుత్తు ట్రాన్స్?ఫార్మర్లకు ఫెన్సింగ్?, కరెంట్? తీగలను మార్చాల్సిన అవసరం ఉన్నందున ఈ అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ మోహన్? బాబు, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో మెదక్? పట్టణ ప్రజలు, రైతులు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్? బాబు, ఏఈలు నవీన్, రాజ్?కుమార్?, దినకర్, నర్సింలు కోరారు.

# అమరుల ఆశయాల సాధనే లక్ష్యంగా ఉద్యమాలను నిర్మిద్దాం




కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి

**సూర్యాపేట, నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** అమరవీరుల ఆశయాల సాధనే లక్ష్యంగా ఉద్యమాలను నిర్మిద్దామని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్ ఒకటో తేదీ నుండి ఏడో తేదీ వరకు నిర్వహించే అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం రోడ్ లోని కామ్రేడ్ జన్ను విగ్రహం దగ్గర పార్టీ జెండాను ఆవిష్కరించి, పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ పీడిత ప్రజలపై దోపిడీ, హింసకు, వివక్షతకు, వ్యతిరేకంగా, పీడిత ప్రజల విముక్తి కోసం ఎందరో అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసినారని, వారి ఆశయ సాధన కోసం పునరంకితం అవుదామని అన్నారు.దేశంలో,రాష్ట్రంలో ప్రజలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని, తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలలోకి వస్తున్నారని అన్నారు. అలా ఉద్యమంలోకి వస్తున్న వారిని విచ్ఛిన్నం చేయడం కోసం కేంద్రంలోని బిజెపి మతోన్మాద ఫాసిస్ట్ ప్రభుత్వం మతం పేరుతో, కులం పేరుతో విడదీస్తున్నారని అన్నారు. పాలకవర్గాల కుట్రలు ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన కోరినారు. పాలక వర్గ కుట్రలు అర్థం చేసుకొని సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్మిద్దాం అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక,పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య, టియుసిఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నర్సయ్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ,సహాయ కార్యదర్శి సంతోషి మాత, జిల్లా నాయకులు ఐతరాజు పద్మ, కట్ట కల్పన, పార్టీ నాయకులు శేషగిరి, సత్తిరెడ్డి ,మల్లారెడ్డి,బాలస్వామి, జలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహికంగా వందేమాతర గీతాలాపన

- స్వాతంత్రోద్యమంలో వందేమాతర గీతం ఒక మహా ఉద్యమం.
- పౌరులను ఏకతాటిపై నడిపిన గీతం.
- నేటి బాలలే రేపటి పౌరులు.
- దేశ ఐకమత్యాన్ని, ఔన్నత్యాన్ని చాటాలి.

నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.





**సూర్యాపేట, నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** 150 వసంతాల వందేమాతర ఉత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో 2000 మంది పౌరులు, విద్యార్థులు, పోలీసు సిబ్బందితో నిర్వహించిన భారీ ర్యాలీలో జిల్లా ఎస్పీ నర్సింహా ఐపిఎస్ గారు పాల్గొని మాట్లాడారు. వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని స్థానిక 60 ఫీట్ రోడ్డు నుండి వాణిజ్య భవన్ సెంటర్ వరకు వందేమాతరం నినాదాలు భారత్ మాతాకీ జై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ భారతదేశం యొక్క స్థితిగతులను భారతదేశంలో ఉన్న పరిస్థితులను ప్రజల యొక్క అభిమతాన్ని తెలియపరుస్తూ బంకించంద్ర చటర్జీ గారు ఈ వందేమాతర గీతాన్ని రచించారు నేటికీ 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జిల్లా కేంద్రంలో ఘనంగా వ్యాధి నిర్వహించడం జరిగింది అన్నారు. వందేమాతర గీతం భారతదేశానికి స్వతంత్రం రాకముందు ప్రతి పల్లెలో ప్రతి పట్టణంలో కులమతాలకు అతీతంగా ప్రజలను చైతన్య పరిచి ముందుకు తీసుకువచ్చి ఐక్యతతో భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించడంలో ముఖ్య భూమిక పోషించిందని వందేమాతరం యొక్క గొప్పతనం ఈ పాట వలన ఎందరో త్యాగధనులు దేశం కోసం పోరాడిన గొప్ప చరిత్ర ఈ పాటకు ఉందని తెలియజేశారు సూర్యాపేట పట్టణంలో వివిధ పాఠశాల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ ర్యాలీగా పాల్గొని వాణిజ్య భవన్ సెంటర్లో జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి జనార్దన్ రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్, నరసింహ చారి, సిఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ ఐ లు మరియు పోలీసు సిబ్బంది, పట్టణ ప్రముఖులు,వందేమాతరం గీతాలాపన కమిటీ సభ్యులు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ కుమార్, తోట శ్యామ్ ప్రసాద్, ప్రసన్న, దశరథ, సృజన కుమార్ , ఉపేందర్, వెంకట్ రెడ్డి, హైమవతి, శ్రీదేవి, నరసింహ,, మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మెదక్ జిల్లా కలెక్టరేట్ లో వందేమాతరం గేయాలాపన

స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం



**నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** మెదక్ జిల్లా కలెక్టరేట్ లో వందేమాతరం గేయాలాపన స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 యేండ్లు పూర్తయింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో శుక్రవారం ఉదయం సామూహికంగా వందేమాతరం గేయాలాపన చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వు మేరకు. జిల్లా కలెక్టరేట్లో వందేమాతరం గేయాన్ని ఉద్యోగులు ఆలపించారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, కలెక్టరేట్ ఏవో యూనస్ డీ.ఈ.ఓ రాధా కిషన్ , డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, హౌసింగ్ పీడీ మాణిక్యం, సైన్స్ అధికారి రాజిరెడ్డి, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి సూర్యలంక సముద్ర తీరంలో కి పర్యాటకులకు అనుమతి



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా లోని సూర్యలంక సముద్ర తీరంలో నేటి నుండి అనగా శనివారం ఉదయం నుంచి పర్యాటకులను అనుమతించటానికి అధికారులు ఏర్పాట్లు చేశారు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఏ క్షణమైన పర్యాటకులను నిలిపివేసే అవకాశం ఉందని కావున పర్యాటకులు దృష్టిలో ఉంచుకొని తీరాలకు రావాలని అధికారులు సూచించారు తీరాలకు వచ్చేవారు అధికారుల సూచనలు పాటిస్తూ అధిక లోతుకు వెళ్లకుండా సురక్షితంగా స్నానాలు ఆచరించాలని అధికారులు సూచిస్తున్నారు

# పెండింగ్ లోని స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలి.....




**ఆలేరు నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ స్మారక విగ్రహం ముందు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి కాసుల భాస్కర్ మాట్లాడుతూ ప్రకటించిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేసి విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకాలు కలవకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతులను ఇబ్బందులకు గురిచేయడం తగదు....



**యాదగిరిగుట్ట నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతులను ఇబ్బందులకు గురి చేయడం తగదని సామాజిక నాయకులు ముదాం మల్లేశం అన్నారు. శుక్రవారం నాడు ఈ యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని కాచారం రెవిన్యూ పరిధిలోని కమటం గుడం లోని జోడికుంట, కొండి వారి కుంట పరిధిలోని భూములలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అక్రమ వెంచర్ల నిర్వహకులు ప్రభుత్వ భూములు, ప్రకృతిని చెరపడం, ఎఫ్ పి ఎల్, బఫర్ జోన్లలోని చెరువులు, కుంటలు, కాలువలను పూడ్చిన విషయమై లోకాయుక్తను ఆశ్రయించినట్లు తెలిపారు. లోకాయుక్త ఆదేశాల మేరకు శుక్రవారం నాడు యాదగిరిగుట్ట తాసిల్దార్ బి గణేష్ నాయక్ నేతృత్వంలోని ఆర్ఐవో, సర్వేయర్, ఐబి ఏఈ, డీఈ, రెవిన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు గ్రామ రైతులు, ఆర్టిఐ కార్యకర్తల సమక్షంలో భూములను పరిశీలించిన అనంతరం కుంటలను సందర్శించారని వివరించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని అన్నారు....

# వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**వలిగొండ నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమారుడు శ్రీరామ్ రెడ్డి వివాహం హైదరాబాదులోని హైటెక్స్ హాలులో ఘనంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండలంలోని ఆరూరు గ్రామ రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి సంతోష్, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ ఎలిమినేటి యాదగిరి, రజక సంఘం కార్యదర్శి వెలిమినేటి శ్రీనివాస్, సహాయక కార్యదర్శి ఎలిమినేటి వెంకటేష్, మహమ్మద్ వసీం, పైల సురేష్, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# వందేమాతరం 150 వ వార్షికోత్సవ వేడుకలు

వందేమాతర గీతం - భారతీయుల హృదయాలలో దేశభక్తి రగిలించిన్న ఉద్యమ నినాదం....

భారత జాతి బానిసత్వ విముక్తి ప్రజల చైతన్యానికి స్ఫూర్తి దాయకమైన వందేమాతర గీతం...



**రామన్నపేట నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో శుక్రవారం 07.రోజున వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తిచేసుకుని వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని. పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ,ఆధ్వర్యంలో అధికారులు,మేధావులు, ఉద్యోగులు,విద్యార్థినీ, విద్యార్థులు,యువత, ఆఫీసర్లు ఉపాధ్యాయులు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లాల్ బహదూర్, సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎన్ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ డి నాగరాజు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు కళాశాలలో ప్రైవేట్ సంస్థలలో ఉదయం 10 గంటలకు సమగ్రంగా వందేమాతర గీతం ఆలపించాలని పిలుపునిచ్చింది. వందేమాతర గీతం భారతీయుల హృదయాలలో దేశభక్తిని రగిలించే ఉద్యమ నినాదం అయి ఈ గీతం స్వాతంత్ర పోరాటానికి ప్రేరణగా నిలిచిందని అన్నారు. భారతమాత పట్ల భక్తి త్యాగం దేశ అభిమానానికి ఇది ప్రతీక. ఈ వేడుకలు ప్రతి భారతీయుల్లోని దేశభక్తి ఐక్యత, జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయని అని అన్నారు జాతీయ గీతం పట్ల గౌరవ భావాన్ని పెంపొందించడంలో, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిర్వర్తించాలన్నారు. ఈ వేడుకలో ఆయా శాఖ అధికారులు కలిసికట్టుగా పాల్గొన్నారు.

# షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిథ్వీరాజ్




**నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీ వద్ద నూతనంగా ప్రారంభమైన **Dreamz Detailing** షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ గారు పాల్గొని, యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, ఇలాంటి కొత్త వ్యాపారాలు ప్రారంభమవడం ఆనందదాయకం. యువత తమ స్వంత వ్యాపారాలు స్థాపించి, ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమైన విషయం. %ఐతీఝఎఓ ఐఝఱశ్రీఱఅస్త్ర% షాప్ భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను,అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేశ్వరంబండ మాజీ సర్పంచ్ అంతిరెడ్డి , శ్రీశైలం , రాము , శంకర్ , మల్లేష్ , నిఖిల్, అఖిల్ తదితరులు,

# విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుళ్ల పై దురుసుగా ప్రవర్తించి, దాడి చేసిన నిందితులను అరెస్ట్ చేసిన చండూరు పోలీస్...!!



**చండూరు నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** చండూరు పోలీస్ స్టేషన్ పరిదిలో తేదీ 04.11.2025 రోజున రాత్రి ఇద్దరు కానిస్టేబుల్ లు గస్తీ తిరుగుతుండగా అర్ధ రాత్రి సమయంలో భవానీ ఫంక్షన్ హాల్ ప్రక్కన మద్యం బాటిల్ లతో ఉన్న 1.కారింగు క్రాంతి కుమార్ తండ్రి యాదయ్య, 2. మహమ్మద్ సాజిద్ బాబా తండ్రి అహ్మెద్, 3. మహమ్మద్ నాసర్ పాషా తండ్రి గౌస్ మియా అను ముగ్గురు వ్యక్తులను చూసి విధి నిర్వహణలో ఉన్న పోలీస్ వారు వారిని అక్కడి నుండి వెళ్లిపోవాలి అని సూచించగా సదరు వ్యక్తులు పోలీస్ వారిపై దురుసుగా ప్రవర్తించి, దుర్భాశలాడుతూ దాడి చేశారు, ఇట్టి విషయం మీద కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు చండూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి శుక్రవారం రోజు ఆ ముగ్గరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమండ్ కు పంపించామని ఎస్.ఐ ఎన్.వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు..

## నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు....

సి ఐ యాలాద్రి హెచ్చరిక....



**ఆలేరు నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి వాహనాలు నడిపే వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తప్పవని ఆలేరు సి ఐ యాలాద్రి హెచ్చరించారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని దుర్గామాత ఆలయం దగ్గర డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రతి శుక్రవారం, సోమవారం రోజున గంజాయి సరఫరా, నేరగాళ్లు దొంగతనాలపై నిఘా నిర్వహించి, ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. పట్టణంలో చెక్పోస్టులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీ క్రమం తప్పకుండా పట్టణ కేంద్రంతోపాటు జాతీయ రహదారి 163 పై నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాలు నడిపే తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే ఎంతటి వారైనా చట్టపరంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎస్సై వినయ్, పోలీసు కానిస్టేబుళ్లు సైదులు, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు....

## ఏటా 50 యొక్క మిల్లీమీటర్ల వేగంతో పొంగిపోతున్న దేశ రాజధాని ఢిల్లీ....



**న్యూఢిల్లీ నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** దేశ రాజధాని న్యూఢిల్లీ అత్యంత వేగంగా కుంగిపోతున్న నగరంగా మారుతోందని తాజా అధ్యయనం వెల్లడించింది. డేటా 51 మిల్లీమీటర్ల చొప్పున భూమి కుంగిపోతుందని పేర్కొంది. దీనికి ప్రధాన కారణం భూగర్భ జలాలను విచ్చలవిడిగా తోడేయడమేనని శాస్త్రవేత్తలు తమ అధ్యయనంలో గుర్తించారు. దీనివల్ల వేలాది భవనాలతో పాటు 17 లక్షల మంది నివాసితులు ప్రమాదంలో పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే 30 నుండి 50 సంవత్సరాలలో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయాన్ని ప్రముఖ సైన్స్ జనరల్ నేచర్ ప్రచురించింది.....

## 9 వామపక్ష పార్టీల విలీనం...



**కాట్మండు నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** నేపాల్ లో 9 వామపక్ష పార్టీలు విలీనమై నూతన పార్టీని ప్రకటించాయి. సిపిఎన్ (మావోయిస్టు సెంటర్), సిపిఎన్ (యూనిఫైడ్ సోషలిస్టు) సహా ఏడు పార్టీలు నేపాల్ రాజధాని ఖాట్మండులో బుధవారం జరిగిన భారీ బహిరంగ సభలో ఈ విలీన ప్రకటన చేశాయి. నేపాల్ కమ్యూనిస్టు పార్టీగా ఏర్పడుతున్నట్లు తెలిపాయి. మార్చి 5వ తేదీన జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం వెలవడడం గమనార్హం. మిగిలిన పట్టణముందు తొమ్మిది వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఐదు కోణాల నక్షత్రాన్ని ఎన్నికల గుర్తుగా స్వీకరిస్తున్నట్లు నూతనంగా ఏర్పాటైన నేపాలి కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. సిపిఎన్ (మావోయిస్టు సెంటర్) అధ్యక్షులు, మాజీ ప్రధానమంత్రి పుష్పకమల్ ప్రచండ నూతన పార్టీకి సమన్వయకర్తగా వ్యవహరించనున్నారు. (యూనిఫైడ్ సోషలిస్టు) అధినేత మాధవ్ కుమార్ నేపాల్ సహా సమన్వయకర్తగా పనిచేస్తారు. చాలా మంది చంపే అక్కడ మార్క్సిజం, లేని నిజం సైదాంతిక మార్గదర్శకంగా తీసుకుంటున్నట్లు బహిరంగ సభలో నేతలు ప్రకటించారు. రానున్న ఆరు నెలల కాలంలో జాతీయ మహాసభలను నిర్వహించి, పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని తెలిపారు. మావోయిస్టు సెంటర్ యూనిఫాడ్ సోషలిస్టు పార్టీలతో పాటు నేపాల్ సమాజవాది, సీసీఎన్ (సోషలిస్టు), జన సహజవాది పార్టీ నేపాల్, నేపాల్ కమ్యూనిస్టు పార్టీ, సిసిఎన్ (మావోయిస్టు సోషలిస్ట్), సిపిఎన్ సమబాది, దేశభక్తా సమాజ వాది మార్చా పార్టీలు ఈ విలీన ప్రకటన చేశాయి. ఈ నిర్ణయం ద్వారా కమ్యూనిస్టులు ప్రపంచవ్యాప్తంగా ఐక్యం అయ్యేందుకు దోహదపడుతుందని పలువురు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు....

## లాడ్జిలో గుట్టుగా వ్యభిచారం

-ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు..

-లాడ్జి యజమానిపై కేసు నమోదు..

-బ్రోకర్లను నియమించుకుంటున్న లాడ్జిల యజమానులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్: 07 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న లాడ్జిలో వ్యభిచారం జరుగుతుందనే పక్కా సమాచారం మేరకు గురువారం మధ్యాహ్నం పోలీసులు దాడి చేసి ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులను అదుపులోకి తీసుకోగా మరొక పురుషుడు తప్పించుకున్నట్లు సమాచారం. పురుషులు, లాడ్జి యజమాని పై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిసింది.

**కమిషన్ పై సెక్స్ బ్రోకర్లు**

లాడ్జిలు సక్రమంగా నడవక రోజువారి ఖర్చులు కూడా రావడంలేదని లాడ్జిల యజమానులు అడ్డదారిలో సంపాదించేందుకు లాడ్జిలను వ్యభిచార గృహాలుగా, పేకాట స్థావరాలుగా మార్చుకుంటున్నారు. పోటాపోటీగా సెక్స్ వర్కర్లను నియమించుకొని గుట్టుచప్పుడు కాకుండా కార్యకలాపాలు జరుపుతున్నారు. కొన్ని లాడ్జిల్లో గంటకు ఒక రేటు, మరో గంటకు మరో రేటు ఫిక్స్ చేసి తీసుకుంటున్నారు. లాడ్జిల యజమానులు సెక్స్ వర్కర్లను సరఫరా చేయడానికి కమిషన్ పై బ్రోకర్లను నియమించుకుంటున్నారు. పోలీసులు లాడ్జిలపై ప్రత్యేక దృష్టి పెట్టి వ్యభిచారాన్ని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## జోగిపేట నగర పంచాయతీలో ఉన్నటువంటి ఎన్టీఆర్ స్టేడియం ఆవరణంలో చెత్తను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది



**నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల్ జోగిపేట గ్రామం లో ఉన్నటువంటి ఎన్టీఆర్ స్టేడియం గ్రౌండ్లో పిచ్చి మొక్కలు చెత్తాచెదారి ఉండడంతో మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారు వీరితోపాటు కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు ఇది ఎప్పుడు నీటుగా ఉండాలి పిల్లలకు పిల్లలకు ఆటలకు మీటింగ్లకు ఇంకా ఎన్నో విధాలుగా పని చేస్తది కాబట్టి దాన్ని శుభ్రం చేయాలని చెప్పి ఈరోజు దాన్ని శుభ్రం చేయించిన మున్సిపల్ అధికారి

## వివాహ వేడుకలలో పాల్గొన్న సిపిఐ ఎమ్మెల్యే....



**భువనగిరి నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమారుడు శ్రీరామ్ రెడ్డి వివాహం రుచితతో హైదరాబాదులోని హైటెక్స్లో జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## ఐద్వా జాతీయ 14వ మహాసభలను విజయవంతం చేయాలి....

ఐద్వా నాయకురాలు నాగమణి పిలుపు....




**భువనగిరి నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే ఐద్వార్ జాతీయ మహాసభల విజయవంతం కోసం ఇంటింటికి వెళ్లి, మహిళా లోకాన్ని చైతన్యవంతం చేయాలని ఐద్వా పట్టణ కార్యదర్శి కల్లూరి నాగమణి సంఘం నాయకులకు సూచించారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో జరిగిన పట్టణ కమిటీ సమావేశానికి మాయరాని అధ్యక్షత వహించగా ఆమె మాట్లాడుతూ జాతీయ సంఘమైన ఐద్వా మహిళాలకు సమాన హక్కులు, విద్య, బాల్యవివాహాలనిషేధ చట్టం, ఆస్తి హక్కు చట్టం, వరకట్నపు వేధింపుల నిరోధకానికి ఐపిసి 498 ఏ సెక్షన్, కేంద్ర, రాష్ట్ర మహిళా కమిషన్లు, గృహహింస నిరోధక చట్టం, పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, స్థానిక సంస్థల ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు, తదితర హక్కుల కోసం మహోత్తరమైన పోరాటాలను ఐద్వా చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో చీప్ లిక్కర్ ప్రవేశపెట్టడానికి వ్యతిరేకిస్తూ చేసిన పోరాటాలు మరువలేనిమని అన్నారు. పని హక్కు, ఆహార భద్రత, మద్యం, ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టం తదితర అంశాలపై వేలాది మంది మహిళలను ఐక్యం చేసి, హక్కులు సాధించుకుందని చెప్పారు. 14వ జాతీయ మహాసభలు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో నిర్వహించుకోవడం సంతోషకరమని అన్నారు. ఈ మహాసభల సందర్భంగా ఐద్వా సంఘాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో గడపగడపకు వెళ్లి ఐద్వా జాతీయ మహాసభల కరపత్రాలను పంపిణీ చేసి, మహాసభలకు మహిళలను సమీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు గంధమల్ల బాలమణి, మాటూరి కవిత, గద్దె లత, వల్దాస్ జంగమ్మ, సునీత, తదితరులు పాల్గొన్నారు....

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తాజా మాజీ సర్పంచ్





**ఆత్మకూర్ ఎం నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తిని మల్లేశం అనారోగ్యంతో చిన్న వయసులోనే మరణించిన విషయం తెలుసుకున్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ శుక్రవారం నాడు మల్లేశం పార్థివ దేహం పై పూలమాలలు వేసి, కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి, నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సేవా దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకొని మల్లేశం కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని చెప్పారు. మల్లేశం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. మల్లేశం మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, సింగిల్ విండో డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు దిగొజ్ నరసింహా చారి, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నాగం లక్ష్మారెడ్డి, మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకన్న, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండెగాని కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతరబోయిన భాస్కర్, కోరే మల్లేష్, ఎండి జహంగీర్, రంగ శ్రీను, కోరే కనకయ్య, లోడి శ్రీశైలం, బోడ శ్రీను, బూడిద రామకృష్ణ, తవిటి రాజు, గట్టు శేఖర్, వేముల నరసింహారావు, గడ్డం స్వామి, కట్టెకుల శిమ్మయ్య, మల్లం మణిదీప్, గడ్డం హరీష్, గట్టు రాజు, కోరే మహేష్, రాచమల్ల ప్రసాద్, దిగోజు భరత్, బత్తిని సాయి కిరణ్, చందు, ఎండి షానూర్, లింగం, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు....

## నవీన్ యాదవ్ గెలుపు కోసం విస్తృత ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు....





**తుర్కపల్లి నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సూచన మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని రహమత్ నగర్ లో గల ప్రతి వాడ, నివాసానికి వెళ్లి నవీన్ యాదవ్ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ 38 కళా ప్రచారంలో భాగంగా రహమత్ నగర్, యూసుఫ్ గూడా డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అధిక మెజార్టీ వస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు నవీన్ యాదవ్ గెలుపుకు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, దాతర్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేష్, ఎస్ టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ దీప్ సింగ్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్యానబోయిన బొందయ్య, జేరిపోతుల నరేందర్, గొప్ప కొండల్ రెడ్డి, నల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు....

## పత్తి తీసే దశలో అకాల వర్షాలు కురవడం దురదృష్టకరం..!!

మునుగోడు నియోజకవర్గం లో పత్తికి అత్యధికంగా నష్టం జరిగింది

అకాల వర్షాల వల్ల పత్తి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలంటూ, పత్తి రైతులను ఆదుకోవాలంటూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారికి ఫోన్ చేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు



చండూరు నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్): ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల మునుగోడు నియోజకవర్గంలో అత్యధికంగా పత్తి డ్యామేజ్ అయిందని పత్తి తీత దశలో అకాల వర్షాలు కురవడం రైతులకు తీవ్ర నష్టాన్ని చేకూర్చిందని, వర్షానికి తడవగా మిగిలిన పత్తి కొనుగోళ్లను వేగవంతం చేయాలని, నియోజకవర్గ వ్యాప్తంగా సిసిఐ కొనుగోలు కేంద్రాలను కూడా పెంచేలా చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారిని ఫోన్ లో కోరారు..తేమశాతం సాకుతో సీసీఐ అధికారులు కొంత ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. సిసిఐ రిజెక్ట్ చేసిన పత్తిని దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి అదే పతిని సిసిఐకి అమ్ముతూ క్యాష్ చేసుకుంటున్నారని రైతులు తీసుకెళ్తే కొనని పత్తిని దళారులు తీసుకెళ్తే సీసీఐ అధికారులు కొనుగోలు చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని ఈ విషయంలో దళారులను నియంత్రించడంతోపాటు సీసీఐ అధికారులు నేరుగా రైతుల పత్తిని కొనుగోలు చేసుకునే విధంగా చూడాలన్నారు..మునుగోడు నియోజకవర్గంలో అత్యధికంగా పత్తిని పండిస్తున్నారని ఈ అకాల వర్షాల వల్ల 50 శాతానికి పైగా పత్తి దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.. వర్షాల వల్ల పత్తి పంట దిగుబడి తగ్గిందని సాకు చూపిస్తూ సీసీఐ 12 క్వింటాల్ల నుండి 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తున్నారంటూ స్థానిక నాయకులు గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు..ఈ విషయంపై కూడా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారితో మాట్లాడి వీలైనంత తొందరగా సిసిఐ అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.లైసెన్సు లేకుండా దళారులు రైతుల వద్ద పత్తి కొనుగోలు చేస్తున్నారంటూ మునుగోడు మండలంలో దళారులు ఎంతమంది పత్తి కొనుగోలు చేస్తున్నారో వారి జాబితాను సిద్ధం చేయాలనీ స్థానిక పోలీసులను ఆదేశించారు...

## నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు....



**తుంగతుర్తి నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండ డివిజన్ 358, 359 డివిజన్లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సూచనల మేరకు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. నవంబర్ 11న జరగనున్న ఎన్నికలో చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శాగంటి రాములు, వీరు నాయక్, కుంభం సతీష్ గౌడ్, జేరిపోతుల సంపత్, మొగులూరి సతీష్ గౌడ్, మల్లెపాక సంపత్, బొడ్డు భరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## వివాహ వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**ఆలేరు నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మేనకోడలు వివాహం శుక్రవారం నాడు జరిగింది. ఈ వివాహ వేడుకలలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి నాగయ్య, అంబాల రాజయ్య గౌడ్ లు పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు...

## పలు వివాహాలలో పాల్గొని, వధూవరులను ఆశీర్వదించిన బీర్ల





**ఆలేరు నవంబర్ 7.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురి వివాహ వేడుకలు శుక్రవారం నాడు వేరువేరు ప్రాంతాలలో జరిగాయి. ఈ వివాహ వేడుకలకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.....

## తేనె వినియోగం మోతాదుకు మించితే మహా ప్రమాదం



**ఆలేరు నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** ఇటీవల ఆరోగ్యానికి మంచిదని ప్రతి ఒక్కరూ తేనెను వినియోగిస్తున్నారు. అయితే తేనే మోతాదుకు మించి వినియోగిస్తే మొదటికే మోసమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందులోని అధిక ఫ్రక్టోజ్ వల్ల పార్టీ లివర్ సమస్య వస్తుందని అన్నారు. శరీరంలోని విష పదార్థాల తొలగింపులో కాలేయానిది ప్రధాన పాత్ర అని చెప్పారు. అధిక తేనెతో దానిలో కొవ్వు పేరుకుపోయి పనితీరు నష్ట పరుస్తుందని తెలిపారు. ఫలితంగా ఆరోగ్య సమస్యలు అధికం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. మోతాదుకు మించి తేనె వినియోగించడం వలన అధిక క్యాలరీలు, కార్బోహైడ్రేట్స్ వలన అధిక బరువు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు....

## సిపిఎం ఆధ్వర్యంలో అక్టోబర్ విప్లవ దినోత్సవం



**నిజామాబాద్ నవంబర్ 7. (అఖండభూమి న్యూస్):** 1917 లో రష్యాలో జరిగిన అక్టోబర్ విప్లవ విజయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు నిజామాబాద్ జిల్లాలోని సిపిఎం కార్యాలయంలో జిల్లా కార్యదర్శి రమేష్ బాబు ఆధ్వర్యంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం కోసం పార్టీ శ్రేణులు పునరంకితం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# గ్యాస్ ఏజెన్సీని రద్దు చేయండి...సిపిఐ

మండలంలోని వరుస ప్రమాదాలు..

కర్నూలు ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన సిపిఐ నాయకులు.

మండల కేంద్రంలో ఒక్కో సిలిండర్ కు 32 రూపాయలు అక్రమ వసూలు.

గ్రామాలలో 52 రూపాయలు అక్రమ వసూలు.

తనిఖీలు శూన్యం... వినియోగదారులకు అవగాహన కల్పించకపోవడంతోనే ప్రమాదాలు.

ఏజెన్సీని రద్దు చేయకపోతే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం..

పట్టించుకోని మండల అధికారులు...



**నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి మండలం నందు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వినియోగదారుల నుండి అక్రమంగా వసూలు చేయడమే కాకుండా ప్రమాదాలు చోటుచేసుకుంటున్న అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీని రద్దు చేయాలని సిపిఐ మండల నాయకులు ఆర్డీవోకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. సిలిండర్లను వినియోగదారుల నుండి డబ్బులు 25 కిలోమీటర్లు దాటిన తర్వాతనే వసూలు చేయాలని నిబంధనలు ఉన్న అక్రమ వసూలుకు పాల్పడుతున్న ఉదాంతం వెల్దుర్తి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వెలుగు లోకొచ్చింది. తక్షణమే గ్యాస్ ఏజెన్సీని రద్దు చేయాలని ఆరోపించారు. అదేవిధంగా అదేవిధంగా అప్లై చేసిన ప్రతి వ్యక్తికి ఇళ్ల స్థలం కేటాయించాలి రాజకీయ జోక్యం లేకుండా ప్రతి వ్యక్తికి ఇళ్ల స్థలం ఇవ్వాలి గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలం పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ. సిపిఐ మండల నాయకులు డి రాజు. శివ. అనీలు తదితరులు పాల్గొన్నారు

# బాధ్యతలు స్వీకరించి సీఐ యుగంధర్



**వెల్దుర్తి నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్) :** వెల్దుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా యుగంధర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది. పాత్రికేయ మిత్రులు యుగంధర్ సిఐని పరిచయం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా పోలీస్ సిబ్బంది ఆహ్వానించారు. ఇందులో భాగంగా గతంలో విధులు నిర్వహించినటువంటి సిఐ మధుసూదన్ రావు కర్నూల్ ఎస్బిఐ కి వెళ్లారు. పామిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించినటువంటి యుగంధర్ వెల్దుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన అధికారులకు ఘన సన్మానం









**వెల్దుర్తి నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో కర్తవ్యనిష్ఠతో పనిచేసి ప్రజల ప్రశంసలు పొందిన సీఐ మధుసూదన్ రావు, ఎస్సై అశోక్‌లకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా వెల్దుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన యుగంధర్, ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం. నరేష్‌లను కూడా అధికారులు, స్థానిక, జర్నలిస్టులు అభినందించారు. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ ు "మధుసూదన్ రావు, అశోక్‌లు కర్తవ్య పరులు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వేగంగా పరిష్కరించేవారు. వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌కు వారు ఆదర్శంగా నిలిచారు," అని పేర్కొన్నారు. అలాగే నూతన అధికారులు యుగంధర్, నరేష్‌లు కూడా "వెల్దుర్తి మండలంలో శాంతి భద్రతలు కాపాడటమే మా ప్రధాన కర్తవ్యం. ప్రజల సహకారంతో సమర్థవంతమైన పోలీసింగ్ అందిస్తాము," అని తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ యూసఫ్ పోలీసు అధికారులపై కవిత్వం చదువుతూ అందరిని ఆకట్టుకోవడం జరిగింది. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు, జర్నలిస్టులు పాల్గొని అధికారులు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమం సత్సభావ వాతావరణంలో ముగిసింది. కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై విద్య శ్రీ, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# దీనిని ఎడారి రాజు అని అంటారు.. ఎక్కడ దొరికినా వదిలిపెట్టకండి..

## ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..











వేసవి కాలం వచ్చిందంటే చాలు దాహార్తిని తీర్చుకోవడానికి ఎక్కువగా పుచ్చకాయని తినడానికి ఇష్టపడతారు. ఈ పండు శరీరాన్ని చల్లబరుస్తుంది. శరీరంలోని నీటి లోపాన్ని నివారిస్తుంది. అయితే ఇప్పుడు పసుపు పుచ్చకాయ కూడా మార్కెట్లోకి వచ్చింది. దీనిని ప్రజలు చాలా ఇష్టపడుతున్నారు. ఈ పసుపు పుచ్చకాయ భారతదేశంలో ఎక్కడి నుంచి వచ్చింది? ఇది శరీరానికి ఎలాంటి ప్రయోజనాలను అందిస్తుందో తెలుసుకుందాం. వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యూసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.ట వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యూసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.

1 / 9

గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

2 / 9

భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు. భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు.

3 / 9

సమృద్ధిగా యాంటీఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. సమృద్ధిగా యాంటీఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది.

4 / 9

శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

5 / 9

జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు.

6 / 9

బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది. బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది.

7 / 9

రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.

8 / 9

గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రుల్లైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రుల్లైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# ముఖానికి బాదం నూనె రాసుకుంటున్నారా..? అయితే, ఈ విషయాలు తెలుసుకోండి



బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... బాదం పప్పు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో అందరికి తెలుసు. అలాగే, బాదం నూనెలో కూడా అందం, ఆరోగ్యానికి మేలు చేసే గుణాలెన్నో ఉన్నాయంటున్నారు నిపుణులు. బాదంలో విటమిన్లు, పోషకాలు చర్మ సమస్యల్ని దూరం చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని చెబుతున్నారు. బాదం నూనెతో జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం బాదం నూనె ముఖానికి రాస్తే స్కిన్ డ్యామేజ్ అయ్యే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బాదం నూనెలోని కొన్ని అంశాలు చర్మంలో దురద, మంటను కలిగిస్తాయని చెబుతున్నారు. ఆయిలీ స్కిన్ ఉన్నవారు బాదం నూనె ముఖానికి రాస్తే మొటిమలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. కొంతమందికి బాదం అలెర్జీని కలిగిస్తుంది. నూనె రాస్తే చర్మం ఎర్రబడుతుంది, దురద, వాపు వస్తుంది. బాదం నూనె ముఖానికి రాయటం వల్ల ముఖం జిడ్డుగా అనిపిస్తుంది. దీనివల్ల ముఖం అందంగా కనిపించదు. ఆయిలీగా ఉంటుంది. అలాగే బాదం నూనె ముఖానికి రాసి ఎండలోకి వెళితే చర్మం రంగు మారుతుంది. చర్మం రంగు సరిగ్గా ఉండదు. అలోవెరా ఇలా రాస్తే, ముఖం మెరుస్తూ కనపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# పరగడుపున మునగాకు నీటిని తాగితే

## ఊహించని ప్రయోజనాలు మీ సొంతం



మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగ చెట్టులో ఎవరూ ఊహించని ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆయుర్వేదంలో మునగాను అనేక చికిత్సలకు ఔషధంగా ఉపయోగిస్తుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే.. మునగను పోషకాహార శక్తి కేంద్రంగా చెబుతారు.మునగాకు, కాయల వాడకంతో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువును నియంత్రిస్తుంది. పోషకాలతో నిండిన మునగాకు నీళ్ళు రోజు తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.. మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, విరేచనాలు, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో మునగాకు నీళ్ళు సహాయపడుతాయి. మునగాకు నీళ్ళలో ఐసోథియోసైనేట్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. పాలీఫెనాల్, టానిన్లు, సాపోనిన్లు వంటివి మునగాకులో ఉంటాయి. రక్తపోటును తగ్గించడంలో సహాయపడే సమ్మేళనాలు మునగాకులో ఉంటాయి.

# గ్యాస్ ఏజెన్సీ పైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం.. ఆర్డిఓ సందీప్ కుమార్







**వెల్దుర్తి నవంబర్ 07 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి మండలంలో ఇండేన్ గ్యాస్ పై తగు విచారణ జరిపి నివేదికలను జిల్లా కలెక్టర్కు అందజేస్తానని కర్నూల్ ఆర్ డి ఓ సందీప్ కుమార్ విలేకరులకు తెలిపారు. శుక్రవారం వెల్దుర్తి తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. అనంతరం డీలర్ల షాపులను ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగింది. అనంతరం ఇండేన్ గ్యాస్ గోడాన్ తనిఖీలు చేయడం జరిగింది. గ్యాస్ ప్రమాదిక స్థావరాలను పరిశీలించారు. గోడాన్ స్థితిగతులపై ఆరా తీసి జిల్లా కలెక్టర్కు నివేదికలు ఇస్తామని తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా గ్యాస్ ఏజెన్సీ పై ప్రాథమికంగా సామాజికంగా ఫిర్యాదులు చేసినట్లు పేర్కొన్నారు. గ్యాస్ ఏజెన్సీ పై జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పిస్తామని పేర్కొన్నారు. ప్రాథమికంగా స్థానిక విలేకరులు రాసిన కథనాల మేరకు నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ, వీఆర్వో వుమన్న తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559